# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 28 నవంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 67 | వెల: రూ.6 | పేజీలు: 12+24

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## దివ్యాంగులకూ.. ఎస్సీ/ఎస్టీ లాంటి

# కఠిన చట్టం అవసరమే!

### సుప్రీం ధర్మాసనం



**దివ్యాంగులకు కూడా రక్షణ కవచం ఉండాలని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. వారినికించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టుపేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.**

**- న్యూఢిల్లీ, నవంబర్ 27 (నినాదం):**

కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది. ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణతతో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు. రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు విచారించింది. బాధితుల తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సుర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది. ఈ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.

# ప్రపంచానికే ఆదర్శం మన యువత



**వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది: ప్రధాని మోదీ**

- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు

2

భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-I'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు.

**- న్యూఢిల్లీ, నవంబర్ 27 (నినాదం):**

## విదేశీ పెట్టుబడులకు

# గమ్యస్థానంగా తెలంగాణ

### జర్మన్ ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు



**విదేశీ పెట్టుబడులకు తెలంగాణా అత్యంత అనుకూల గమ్యస్థానమని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఐటీ, ఏరోస్పేస్, మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఫార్మా రంగాలకు ఒక మంచి ఎకో సిస్టమ్ ను రాష్ట్రంలో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో తనను కలిసిన జర్మన్ ఫ్రీడరిక్- ఎబర్ట్- స్టిఫ్టంగ్ ఫౌండేషన్ ప్రతినిధులు డా.సబీన్ ఫాండ్రిక్, మిర్కో గుంథర్, క్రిస్టోఫ్ మోహ్రా తదితరులకు రాష్ట్రం అమలు చేస్తున్న సులభతర పారిశ్రామిక విధానాలను, సంక్షేమ పథకాలను వివరించారు.**

**- హైదరాబాద్, నవంబర్ 27 (నినాదం)**

అత్యంత ప్రతిభావంతులైన యువత రాష్ట్రంలో ఉన్నందున నైపుణ్యాలకు కొదవలేదని తెలిపారు. జర్మనీ-తెలంగాణా భాగస్వామ్యంలో వాణిజ్యం, పరిశ్రమల ఏర్పాటుకు తాము అన్ని విధాలా సహకరిస్తామని శ్రీధర్ బాబు చెప్పారు.

"ఇండస్ట్రీ భాగస్వామ్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పాం. పరిశ్రమలు తమకు అవసరమైన నైపుణ్యాల్లో యువతకు శిక్షణ ఇచ్చి నేరుగా నియమించుకునే అవకాశం ఇది కల్పిస్తుంది. దిగ్గజ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర స్కిల్స్ యూనివర్సిటీకి ఛైర్మన్‌గా ఉన్నారు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో పరిశోధన, వినూత్న ఆవిష్కరణల కోసం ప్రత్యేక ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే సాఫ్ట్ వేర్ రంగంలో పనిచేస్తున్న నిపుణులకు రీ స్కిల్, అప్ స్కిల్లింగ్‌లో ప్రత్యేక శిక్షణ అందజేస్తున్నాం.

రాష్ట్రంలోని పారిశ్రామిక శిక్షణ కేంద్రాలన్నిటినీ అడ్వాన్సుడ్ ట్రెయినింగ్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నాం. షాప్ ఫ్లోర్ నైపుణ్యం ఇక్కడే అందించి పరిశ్రమలకు మానవ వనరుల కొరత లేకుండా చూస్తున్నాం.

లైఫ్ సైన్సెస్ రంగంలో నూతన ఆవిష్కరణలు, ఇంక్యుబేషన్ కోసం జీనోమ్ వ్యాలీలో ఇటీవలే '1 బయో' ను ఏర్పాటు చేసాం. మెడికల్ ఫార్ములేషన్స్, వ్యాక్సిన్ పరిశోధనలకు ఇది వేదికగా ఉపకరిస్తుంది. ఫార్మా ఉత్పత్తుల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉండగా కొత్తగా ఏరో స్పేస్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు దానిని అధిగమించాయి. రూ.1300 కోట్లతో ఫ్రెంచ్ కంపెనీ సాఫ్రాన్ విమాన ఇంజన్ల మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాలింగ్ కేంద్రాన్ని నెలకొల్పింది. రఫేల్ యుద్ధ విమానల మరమ్మతులు, ఓవర్ హాలింగ్ ఇక్కడే జరుగుతాయి. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సూచన మేరకు ఎంఎస్ ఎంఇల కోసం నూతన విధానాన్ని రూపొందించాం. ఈ రంగంలో ఆటోమేషన్ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఎంఎస్ ఎంఇ ల ద్వారానే ..మిగతా 2లో



2

## ఫోన్ ట్యాపింగ్ కేసులో

# వేగం పెంచిన సిట్

### కేసీఆర్ ఓఎస్‌డీని రాజశేఖర్ రెడ్డిని విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం

- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో రెండు గంటల పాటు కొనసాగిన విచారణ
- కొత్త సీపీ సజ్జనార్ ఆదేశాలతో దర్యాప్తును ముమ్మరం చేసిన పోలీసులు
- కీలక నిందితుడి రిమాండ్ రిపోర్టు ఆధారంగా మరికొందరిని ప్రశ్నించే అవకాశం




## గ్రూప్-2 ర్యాంకర్లకు

# హైకోర్టులో ఊరట

### సింగిల్ బెంచ్ ఉత్తర్వులు సస్పెండ్

**హైదరాబాద్, నవంబర్ 27 (నినాదం):** తెలంగాణలో 2015 గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్-2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ బెంచ్ తీర్పును టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా.. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2015-16 ..మిగతా 2లో



## లడ్డూ కల్తీకేసులో

# టీటీడీ జీఎం అరెస్ట్

- సుప్రీం కోర్టు ఆదేశాలతో సీబీఐ నేతృత్వంలో కొనసాగుతున్న దర్యాప్తు
- ఈ కేసులో పదో అరెస్ట్‌గా నమోదైన ఘటన
- నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్న అధికారులు

**తిరుమల, నవంబర్ 27 (నినాదం):** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), తిరుమల ..మిగతా 2లో




# ఏకగ్రీవాలపై ఈసీ ఫోకస్

- సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు జరిగే
- ఏకగ్రీవాలపై కీలక సూచనలు
- వేలంపై ప్రత్యేక పర్యవేక్షణ విభాగం

**హైదరాబాద్, నవంబర్ 27 (నినాదం):** తెలంగాణలో గత కొంత కాలంగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆత్రుతగా ఎదురుచూశారు. ఎట్టకేలకు లోకల్ బాడీ ఎలక్షన్స్ కోసం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ రిలీజ్ చేసింది. మొత్తం 3 విడతల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల సందడి నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. అయితే ఎన్నికలకు సంబంధించిన తొలి దశ నోటిఫికేషన్ రిలీజ్ అయిన నేపథ్యంలో ఇప్పటికే పలు గ్రామాల్లో ఏకగ్రీవంగా అభ్యర్థులను ఎన్నుకున్న ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు జరిగే ఏకగ్రీవాలపై ఎన్నికల కమిషన్ కీలక సూచనలు చేసింది. పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై ఎన్నికల అధికారులకు ఎన్నికల కమిషన్ కీలక సూచనలు ..మిగతా 2లో

# అద్భుత రాజధానిగా అమరావతి

### భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను మరువలేం

- అమరావతిలో స్వామి ఆలయానికి చంద్రబాబు శంకుస్థాపన
- రెండుదశల్లో రూ.260 కోట్లతో నిర్మిస్తామని ప్రకటన



**అమరావతి, నవంబర్ 27 (నినాదం):** దేవతల రాజధాని అమరావతి అయితే... ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మనం నిర్మించుకుంటున్న రాజధాని అంతలా ఉంటుందని అన్నారు. అన్ని అడ్డంకులు అధిగమించి ముందుకు సాగుతున్నామని అన్నారు. రాజధానిలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు గురువారం భూమి పూజ చేశారు. అనంతరం ఓం నమో వేంకటేశాయ అంటూ సీఎం చంద్రబాబు ఉపన్యాసాన్ని ప్రారంభించారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఈ యుగంలో ఏపీలో అవతరించారన్నారు. 2019లో ఆలయాన్ని నిర్మించాలని సంకల్పం చేశామని గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి పేరు పెట్టినప్పుడే వేంకటేశ్వర స్వామి తన ద్వారా సంకల్పించారని తెలిపారు. ఇక్కడి రైతాంగం 29 వేల మంది 33,000 ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని.. వారిని అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. వారికి ఆ సంకల్పాన్ని వేంకటేశ్వర స్వామి కల్పించారన్నారు. కృష్ణానది తీరాన పవిత్రమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మితమైందని తెలిపారు. 1983లో తిరుమలలో అన్నదానాన్ని ఎన్టీఆర్ ప్రారంభిస్తే.. 2003లో ప్రాణదానం కార్యక్రమాన్ని స్విమ్స్‌లో ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి ..మిగతా 2లో

## సిగాచీ ఫార్మా పేలుడు ఘటన..

# దర్యాప్తుపై హైకోర్టు ఆగ్రహం

2



- 54 మంది చనిపోయిన ఘటన చిన్నదేమీ కాదు:
- ఇంత పెద్ద ఘటనకు డీఎస్పీతో దర్యాప్తా అని ప్రశ్నించిన సీజే
- ఇప్పటివరకు నిందితులను గుర్తించకపోవడంపై తీవ్ర అసంతృప్తి
- తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసిన ధర్మాసనం

# ఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్

### డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై దాడులు



**హైదరాబాద్, నవంబర్ 27 (నినాదం):** మాదకద్రవ్య రహిత తెలంగాణే లక్ష్యంగా పనిచేస్తున్న ఈగల్ పోలీసులు భారీ ఆపరేషన్లు పూర్తి చేశారు. ఢిల్లీ, గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న డ్రగ్స్ నెట్‌వర్క్‌లపై ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఢిల్లీలో అక్కడి క్రైమ్ బ్రాంచ్ సమన్వయంతో ఈగల్ ఫోర్స్ మెగా ఆపరేషన్‌ను చేపట్టింది. ఈ సంయుక్త బృందంలో ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ నుంచి 100 మంది అధికారులు, ఈగల్ ఫోర్స్ నుంచి 124 మంది అధికారులు ..మిగతా 2లో




## ప్రపంచానికే ఆదర్శం మన యువత

మొదటి పేజీ తరువాయి...

భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

## గ్రూప్-2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట

మొదటి పేజీ తరువాయి...

గ్రూప్-2ను రద్దు చేస్తూ ఇటీవల హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. నాటి ఎంపిక జాబితాను కొట్టివేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం, తుడిపివేతలున్న పార్ట్-బి పత్రాలను పునర్ మూల్యాంకనం చేయడం చెల్లదని పేర్కొంది. హైకోర్టు తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా వ్యవహరించే అధికారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు లేదని తేల్చి చెప్పింది. జవాబు పత్రాల్లో ట్యాంపరింగ్ జరిగిందని స్పష్టంగా కనిపిస్తున్నపుడు వాటిని పక్కన పెట్టకపోవడం కమిషన్ వైఫల్యమేనని తేల్చి చెప్పింది. 2019 అక్టోబరు 24న ఇచ్చిన ఫలితాలు ఏకపక్షమని, చట్టవిరుద్ధమని వాటిని రద్దు చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులు, హైకోర్టు తీర్పునకు అనుగుణంగా తిరిగి మూల్యాంకనం నిర్వహించి అర్హుల జాబితాను విడుదల చేసి నియామకాలు చేపట్టాలని, ఈ ప్రక్రియను 8 వారాల్లో పూర్తి చేయాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది.

## ఢిల్లీలో తెలంగాణ ఈగల్ టీమ్ భారీ ఆపరేషన్

మొదటి పేజీ తరువాయి...

పాల్గొన్నారు. మెహ్రౌలి, సంత్ నగర్, ప్రతాప్ ఎన్‌క్లేవ్, పృథ్వీ పార్క్, చంద్ర నగర్ తదితర 20కి పైగా ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. గడువు ముగిసిన వీసాలతో నివసిస్తున్న 50 మందికి పైగా నైజీరియన్లను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారంతా ఒక పెద్ద నైజీరియన్ డ్రగ్ కార్టెల్‌లో కీలక సభ్యులుగా ఉన్నట్లు గుర్తించారు. పలు ప్రాంతాల్లో భారీగా మాదకద్రవ్యాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. గ్రేటర్ నొయిడా, గ్వాలియర్, విశాఖపట్నంలోనూ ఈగల్ ఫోర్స్ స్థానిక పోలీసుల సహకారంతో కీలక ఆపరేషన్లు చేపట్టింది. ఆయా ప్రాంతాల్లో డ్రగ్ కింగ్‌పిన్‌లను, సెక్స్ వర్కర్లుగా వ్యవహరిస్తూ డ్రగ్స్ విక్రయించే మహిళలు, మ్యూల్ ఖాతాదారులను గుర్తించింది.

## ఏకగ్రీవాలపై ఈసీ ఫోకస్

మొదటి పేజీ తరువాయి...

జారీ చేసింది. వేలం ద్వారా, బలవంతంగా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు జరిగే ఏకగ్రీవాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల్లో సర్పంచ్, వార్డు మెంబర్ల స్థానాల వేలంపై ప్రత్యేక పర్యవేక్షణ విభాగం ఏర్పాటు చేయాలని ఆదేశించింది. వేలం, ప్రలోభ పెట్టడం, బెదిరింపులు, బలవంతం, ఇతర సంబంధిత చర్యల నివేదికలను ఎన్నికల అధికారులు రియల్ టైమ్‌లో వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని తెలిపింది. వాట్సాప్, మౌఖిక ఫిర్యాదు, వార్తాపత్రిక క్లిప్పింగ్‌లు మొదలైన వాటి ద్వారా స్వీకరించడాన్ని ధృవీకరించడానికి జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణ కేంద్రాన్ని సమన్వయం చేస్తోంది. నామినేషన్ ఉపసంహరించుకునే అభ్యర్థుల నుండి (అనుబంధం-I) వారి ఉపసంహరణ స్వచ్ఛందంగా జరిగిందని నిర్ధారిస్తూ రిటర్నింగ్ అధికారి ఒక ప్రకటనను పొందాలి. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018లోని సెక్షన్ 211 ప్రకారం వేలం, ప్రలోభం, బలవంతం లేవని నిర్ధారిస్తూ సింగిల్/పోటీ లేని అభ్యర్థి నుండి RO డిక్లరేషన్ (అనుబంధం-II) పొందాలని సూచించింది.

# విదేశీ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి...

లభిస్తాయి. రాష్ట్రం ఈ రంగానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చి సహకరిస్తోంది.

రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు నాలుగు లక్షల మంది గిగ్ వర్కర్ల భద్రత, సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాం.


పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పనలో తాము మిగిలిన రాష్ట్రాలతో పడటం లేదని, తమ పోటీ దేశాలతోనే అని సిఎం రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో చెప్పారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఇక్కడి అద్భుతమైన ఎకో సిస్టం, చక్కని వాతావరణం వల్ల పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి.

డేటా సెంటర్ల ఏర్పాటు వల్ల విద్యుత్తు అవసరాలు పెరుగుతాయి. సోలార్, పంప్డ్ స్టోరేజి విద్యుదుత్పాదన ద్వారా భవిష్యత్తులో కరెంటు కొరత రాకుండా 10 వేల మెగావాట్లు ఉత్పాత్తి చేసే లక్ష్యంతో పనిచేస్తున్నాం.



అమెరికాలోని ప్రతి ప్రముఖ కంపెనీకి ఇక్కడ కార్యాలయాలున్నాయి. చవకైన మానవ వనరులు, నైపుణ్యాల లభ్యత వల్ల ఈ రంగంలోకి విస్తృతంగా పెట్టుబడులు వస్తున్నాయి"

రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను శ్రీధర్ బాబు జర్మన్ ప్రతినిధి బృందానికి వివరించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల వారి సాధికారతకు మార్గం సుగమం అయింది. 65 లక్షల మంది స్వయం సహాయక బృందాల మహిళలకు పావల వడ్డీ రాయితీ సదుపాయం కల్పించాం. దీనితో బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి 22 వేల కోట్ల రుణం తీసుకునే అవకాశం వారికి ఏర్పడింది. వాటితో మహిళలు ఎంట్రపెన్యూర్లుగా, వ్యాపారాల్లో ఎదుగుతున్నారు. యునైటెడ్ నేషన్స్ సస్టెయినబుల్ డెవలప్ మెంట్స్ గోల్స్‌ను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగుతున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు. సమావేశంలో ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## లడ్డూ కల్తీకేసులో టీటీడీ జీఎం అరెస్ట్

మొదటి పేజీ తరువాయి...

తిరుపతి దేవస్థానం (టీటీడీ) కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) కె. సుబ్రహ్మణ్యంను గురువారం అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు కాంట్రాక్టర్లు, వ్యాపారులు అరెస్ట్ కాగా, టీటీడీకి చెందిన ఓ ఉన్నతాధికారిని అదుపులోకి తీసుకోవడం ఇదే తొలిసారి. ఈ అరెస్టుతో కేసులో మొత్తం నిందితుల సంఖ్య 10కి చేరింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన సిట్, కల్తీ నెయ్యి సరఫరాలో జీఎం సుబ్రహ్మణ్యం పాత్ర ఉందని గుర్తించింది. కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడటంతో పాటు, నాణ్యత లేని నెయ్యి సరఫరాకు ఆయన సహకరించారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. గతంలో నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను విచారించగా వెల్లడైన వివరాల ఆధారంగా సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అరెస్టు చేసిన అనంతరం సుబ్రహ్మణ్యంను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను నెల్లూరులోని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు సిట్ అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయన్ను రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఆదేశాలతో మొదలైన దర్యాప్తు, సుప్రీం కోర్టు పర్యవేక్షణలో కొనసాగుతోంది.

## సిగాచీ ఫార్మా పేలుడు ఘటన.. దర్యాప్తుపై హైకోర్టు ఆగ్రహం

**హైదరాబాద్, నవంబర్ 27 (నినాదం):** సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. "ఇప్పటికే 237 మంది సాక్షులను విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు?" అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా, కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత లోపించరాదని,



వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో వేగం పెంచిన సిట్

**హైదరాబాద్, నవంబర్ 27 (నినాదం):** తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు మళ్లీ వేగం పుంజుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడిగా (ఓఎస్‌డీ) పనిచేసిన రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ విచారణలో అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన రాజశేఖర్ రెడ్డిని సిట్ విచారణకు పిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేయగా, కీలక నిందితుడిగా ఉన్న మాజీ అధికారి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. 'బీఆర్ఎస్ సుప్రీం' ఆదేశాల మేరకే తాము పనిచేశామని రాధాకిషన్ రావు తన రిమాండ్ రిపోర్టులో పేర్కొనడం సంచలనం రేపింది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన రాజశేఖర్ రెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని వివరాలు రాబట్టాలని సిట్ భావిస్తోంది. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ కేసులో మరికొందరు కీలక వ్యక్తులను కూడా సిట్ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ దర్యాప్తు ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## బంగాళాఖాతంలో 'దిత్వాహ్' తుపాను..

### పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

**హైదరాబాద్, నవంబర్ 27 (నినాదం):** నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమన్ దేశం నామకరణం చేసినట్టు అధికారులు తెలిపారు. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో తుపాను కదులుతోందని పేర్కొన్నారు. దిత్వాహ్ తుపాను ట్రింకోమలీ(శ్రీలంక)కి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## మతం కంటే మానవత్వమే గొప్పది

**మంత్రి నారా లోకేశ్**

**మంగళగిరిలో నూర్ మసీద్‌ను ప్రారంభించిన మంత్రి**

**మంగళగిరి, నవంబర్ 27 (నినాదం):** మతం ఏదైనా మానవత్వాన్ని ఎన్నడూ మరవకూడదని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యువత భవిష్యత్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరిలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న పావురాల కాలనీలో నూతనంగా నిర్మించిన 'నూర్ మసీద్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్జిద్‌ను ప్రారంభించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు.

అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "మంగళగిరి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం నాకు దక్కింది. నాకున్న శక్తి మేరకు సేవ చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. మనతో ఉన్నవారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సమాజంలో ఇంకా పేదరికం ఉంది, దానిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు.



తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, "2019లో దేవుడు నాకు ఒక కఠినమైన పరీక్ష పెట్టాడు. చాలామంది నన్ను ఎగతాళి చేశారు. కానీ, అదే దేవుడు నాకు శక్తిని, పట్టుదలని ఇచ్చాడు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తే విజయం తప్పక వరిస్తుంది. కష్టాలు అందరికీ వస్తాయి, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి" అని యువతకు స్ఫూర్తినిచ్చారు. కాలం మారిందని, యువత చదువుపై దృష్టి సారించి భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ నేత పోతినేని శ్రీనివాసరావు, మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, కమిటీ సభ్యులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## డీజీపీ ఆఫీసు వద్ద అయ్యప్ప స్వాముల నిరసన

**అయ్యప్ప మాల ధరించాడని హైదరాబాదులో ఓ ఎస్ఐకి మెమో**

**డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించిన అయ్యప్ప స్వాములు, బీజేవైఎం**

**కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నం.. పోలీసులతో తోపులాట**

**మెమోను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆందోళనకారుల డిమాండ్**

**హైదరాబాద్, నవంబర్ 27 (నినాదం):** హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయం వద్ద గురువారం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. విధి నిర్వహణలో ఉన్న కాంచన్‌బాగ్ ఎస్ఐ కృష్ణకాంత్ అయ్యప్ప మాల ధరించినందుకు ఆయనకు ఉన్నతాధికారులు మెమో జారీ చేయడాన్ని నిరసిస్తూ అయ్యప్ప స్వాములు, బీజేవైఎం కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఎస్ఐకి ఇచ్చిన మెమోను బేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీజీపీ ఆఫీస్ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ పిలుపు మేరకు భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, బీజేవైఎం కార్యకర్తలు డీజీపీ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యాలయంలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించగా, ముందుగానే మోహరించిన పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పోలీసు యూనిఫాంపై ఇలాంటి ఆంక్షలు విధించడం హిందువుల మనోభావాలను



దెబ్బతీయడమేనని ఆందోళనకారులు ఆరోపించారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి మెమోను ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు పలువురు ఆందోళనకారులను అరెస్టు చేసి సమీప పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనతో నగరంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## రిజర్వేషన్ల పేరుతో బీసీలను కాంగ్రెస్ మోసం చేసింది: హరీశ్‌రావు

**సిద్దిపేట నవంబర్ 27 (నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల పేరుతో బీసీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మోసం చేశారని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి.. కేవలం 17 శాతమే ఇచ్చారన్నారు. కేసీఆర్.. పండుగ కోసం చీరలిస్తే రేవంత్‌రెడ్డి మాత్రం ఓట్ల కోసమే చీరలు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రికి ఎంతసేపూ ఓట్ల రాజకీయమే తప్ప.. రాష్ట్ర ప్రయోజనాల మీద శ్రద్ధ లేదన్నారు. సిద్దిపేటలోని భారత రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో గురువారం దీక్షా దివస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. నవంబరు 29.. చరిత్రను మలుపుతిప్పిన రోజన్నారు. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. రాష్ట్ర సాధనకు ఉద్యమగడ్డ అయిన సిద్దిపేటలో 1,531 రోజుల పాటు దీక్షలు కొనసాగటం చరిత్ర అన్నారు. నవంబరు 29 నుంచి డిసెంబరు 9 వరకు నిర్వహించనున్న కార్యక్రమాలపై చర్చించారు.

## అద్భుత రాజధానిగా అమరావతి

మొదటి పేజీ తరువాయి...

వెల్లడించారు. 'మా ఇంటి దైవం వేంకటేశ్వర స్వామి... మా ఇంటి నుంచి చూస్తే ఆయన నామాలు కనిపిస్తాయి' అని చెప్పుకొచ్చారు. ఎప్పుడూ కూడా వేంకటేశ్వర స్వామికి అప్రతిష్ట పాలు తెచ్చే పనిని చెయ్యనని.... ఎవరినీ చేయనివ్వనని స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి వద్దకు ఎప్పుడు వెళ్ళినా క్యూ లైన్‌లోనే వెళతానని తెలిపారు. ముఖ్యమంత్రిగా కాదు... భక్తుడిగా వెళతానని సీఎం అన్నారు. కొందరు తప్పులు చేస్తారని.. తప్పు చేసిన వారికి ఇంకో జన్మలో శిక్ష ఉంటుందను కుంటారని.. అయితే తప్పు చేస్తే మాత్రం వేంకటేశ్వర స్వామి ఈ జన్మలోనే శిక్షిస్తారన్నారు. గడచిన ప్రభుత్వం విధ్వంసం తప్ప మంచి చేసిన పరిస్థితులు లేవని విమర్శించారు. ఐదేళ్లు ఇక్కడ రైతులకు నరకాన్ని చూపించారన్నారు. వేంకటేశ్వర స్వామిని రైతులు నమ్ముకున్నారని.. న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేసిన ఈ ప్రాంత రైతులను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ దేవాలయాన్ని రూ.260 కోట్లతో పూర్తి చేస్తామన్నారు. తిరుపతి ప్రాంగణం తరహాలోనే ఇక్కడ గుడిని నిర్మిస్తామని.. రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. దేవాలయాల నిర్మాణానికి దాతలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యం, ఆనందం, సంపద ప్రతి ఒక్కరికి అందించాలని




వేంకటేశ్వర స్వామి ప్రార్థిస్తున్నానని అన్నారు. దేవతల రాజధాని అమరావతి నమూనాగా ఈ అమరావతి ఉండాలని వేంకటేశ్వర స్వామిని కోరుతున్నట్లు తెలిపారు. రెండు దశల్లో రూ.260 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు జరుగనున్నాయి. ఆలయ ప్రాకారం, మహా రాజగోపురం, మండపాలు, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణం జరుగనుంది. మాడ వీధులు, అన్నదాన కాంప్లెక్స్ తదితర నిర్మాణాలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపన జరిగింది. మొదటి దశలో రూ.140 కోట్లు వ్యయంతో వివిధ పనులు నిర్వహించనున్నారు. రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ మహాప్రాకారం నిర్మాణం జరుగనుంది. ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్‌ల నిర్మించనుండగా.. వీటి నిర్మాణాలకు రూ.48 కోట్లు ఖర్చు చేయనున్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మంత్రి నారాయణ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు మెంబర్లు, రైతులు పాల్గొన్నారు. ఇందులో రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారాన్ని నిర్మిస్తారు. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం శ్రీవారి ఆలయాన్ని రూ.185 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయగా 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా.. దానిని రూ.36 కోట్లకు కుదించింది. తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి.. ఆలయాన్ని 2014-19 నాటి ప్రణాళికను మించి సకల హంగులతో అభివృద్ధి చేసేందుకు అడుగు ముందుకేసింది.

# మొదటి రోజు 82 నామినేషన్లు..

**జిల్లాలో మొదటి విడతలో 159 పంచాయతీలు, 1436వార్డులకు ఎన్నికలు**

**నామినేషన్ల సరళిని పరిశీలించిన అధికారులు**

**రేపటితో లాస్ట్.. 30న అభ్యర్థుల ఫైనల్**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్27(నినాదం):** మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా తొలి ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. తొలి విడతలో జరగనున్న 159 పంచాయతీలకు గాను మొదటి రోజు 82 నామినేషన్లు దాఖలు కాగా, 1436 వార్డుల కు గాను 87 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికా రులు తెలిపారు. మొదటి విడత ఎన్నికలలో భాగంగా రేపటితో నామినేషన్ల స్వీకరణ ముగియనున్నది. 30నబరిలో నిలిచే అభ్యర్థులు ఫైనల్ చేయను న్నారు. డిసెంబర్ 11న తేదీన పోలింగ్ జరగనున్నది.

**మొదటి విడతలో 159 పంచాయతీలు, 1436 వార్డులు..**

మొదటి విడతలో 8 మండలాల్లో ఎన్నికలు నిర్వహించ నున్నారు. అశ్వాపురంలోని 24 పంచాయతీలు, 214 వార్డులు, భద్రాచలంలోని ఒకే ఒక్క పంచాయతీ, 20 వార్డులు, బూర్గంపాడులో 18 పంచాయతీలు, 182 వార్డులు, చర్లలో 26 పంచాయతీలు 232 వార్డులు దుమ్ముగూడెంలో 37 పంచాయతీలు 324 వార్డులు 16 పంచాయతీలు 130 వార్డులు మణుగూరులో 14 పంచా యతీలు వార్డులు పినపాకలో 23 పంచాయితీలు 202 వార్డులు కలిపి మొత్తం మొదటి విడతలు 159 పంచాయతీలకు, 1436 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు.

**నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా సాగాలి.**

**ఎన్నికల సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి**

గ్రామపంచాయతీ ఎన్నికలు–2025 ఏర్పాట్లను పర్యవే క్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఎన్నికల సాధారణ పరిశీల కుడు, గిరిజన సంక్షేమ శాఖ అదన పు డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి గురువారం బూర్గంపహాడ్, భద్రాచలం మండల పరిధిలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. మోరంపల్లి బంజర్, లక్ష్మీపురం, పినపా క పట్టి నగర్, బూర్గంపాడు, భద్రాచలం గ్రామపంచాయ తీల నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సదుపా యాలు, హెల్ప్‌డెస్కుల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలు, భద్రతా ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరి శీలించారు. ఎన్నికల సాధారణ పరిశీలకుడు సర్వేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ..నామినేషన్ ప్రక్రియ పూర్తిగా పా ర దర్శకంగా, ఎటువంటి అంతరాయం లేకుండా సజావు గా సాగాలని అధికారులను, సిబ్బందిని సూచిం చారు. అభ్య ర్థులకు అవసరమైన సమాచారం సకాలంలో అందేలా హెల్ప్‌డెస్క్‌లను సమర్థవంతంగా నిర్వహించా లని, అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అభ్య ర్థులకు సహాయం అందించాలన్నారు. అలాగే, ఎటు వంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరగాలని కట్టుదిట్టమైన సూచనలు చేశారు.నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లు పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు, భద్రాచలం ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన వ్యయ పరిశీలకురాలు లావణ్య..**

మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలను పాటిస్తూ కొనసాగుతున్నాయా లేదో తెలుసుకునేందుకు గురువారం ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య అశ్వాపురం మండ లంలోని నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. రాంచంద్రపురం, మొండికుంట, నెల్లి పాక, మల్లెమడుగు, అశ్వాపురం, తురుగారిగూడెం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించి అక్కడి ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకురాలు అభ్యర్థులు సమర్పి స్తున్న నామినేషన్ పత్రాలు, జతపరచిన అఫిడవిట్లు, ఖర్చుల వివరాలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు పరిస్థితులను పరిశీలించారు. వ్యయ పరిశీలకురాలు లావణ్య మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. అభ్యర్థులు వ్యయ వివరాలు సమర్పించనట్లు అయితే గెలుపు రద్దు అవుతుందని విషయాన్ని కూడా అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థులకు వ్యయాలకు సంబంధించి ప్రత్యేక బ్యాంకు ఖాత ఉండాలని ఆమె సూచించారు.సర్పంచ్,వార్డు మెంబర్లు నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియ చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**LIC HFL** LIC HOUSING FINANCE LTD With you, for your dream home

**ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఫ్లాట్ నెం.201, 2వ అంతస్తు, క్రిష్ సఫైర్ బిల్డింగ్, ఇమేజ్ హాస్పిటల్ దగ్గర, హైటెక్ సిటీ మెయిన్ రోడ్, మాదాపూర్, హైదరాబాద్-500081.

**స్వాధీనతా ప్రకటన**
**(రూల్ 8(1) క్రింద స్థిరాస్తి)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, హైదరాబాద్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా వారి పేరుకు ఎదురుగా తెలియజేయబడిన మొత్తమును తదుపరి వడ్డీ/ వ్యయములు వగైరాలతో తిరిగి చెల్లించవలసిందిగా దిగువ రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

**1) రుణగ్రహీత/ల పేరు : 1) శ్రీ చెటిక్రింది కృష్ణమూర్తి (ప్రాథమిక దరఖాస్తుదారు)**
**ఖాతా నెం.710200013833, డిమాండ్ నోటీసు తేది :** 19.09.2025, **లాంఛనప్రాయ స్వాధీనతా తేది :** 26.11.2025. **రావలసిన బకాయి మొత్తం :** తేది: 25.06.2025 నాటికి **రూ.43,09,919.53 (రూపాయలు నలభై మూడు లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల పంతొమ్మిది మరియు పైసలు యాభై మూడు మాత్రమే)** వర్తించు అనుషంగీక ఛార్జీలు, ఖర్చులతో కలిపి అదనము.
**స్థిరాస్తి వివరణ :** రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.10219/2022, తేది : 11.08.2022 ప్రకారం శ్రీ చెట్టిక్రింది కృష్ణమూర్తికి చెందిన రంగారెడ్డి జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద బాలాపూర్ రెవెన్యూ మండలం, నాదర్‌గుల్ గ్రామం వద్ద సర్వే నెం.లు : 35 నుండి 39, 41, 42, 361 నుండి 363లోని ఆర్‌సిసి రూఫ్‌తో 1030 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగి (అనగా గ్రౌండ్ ఫ్లోర్ 515 చ.అ.లు & మొదటి అంతస్తు 515 చ.అ.లు) 100 చ.గ.లు అనగా 83.61 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం, ప్లాట్ నెం.233 ఉత్తర భాగముపై గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు కలిగిన నివాసిత ఇంటి యావత్తు. **సరిహద్దులు : ఉత్తరం :** ప్లాట్ నెం.208, **దక్షిణం :** ప్లాట్ నెం.233, **తూర్పు :** ప్లాట్ నెం.234, **పడమర :** 30'–0" వెడల్పు రోడ్డు.

**2) రుణగ్రహీత/ల పేరు : 1) శ్రీ వడ్డే రామకృష్ణ (ప్రాథమిక దరఖాస్తుదారు)**
**ఖాతా నెం.7001290000492, డిమాండ్ నోటీసు తేది :** 24.01.2025, **లాంఛనప్రాయ స్వాధీనతా తేది :** 25.11.2025. **రావలసిన బకాయి మొత్తం :** తేది: 22.01.2025 నాటికి **రూ.43,95,355.28 (రూపాయలు నలభై మూడు లక్షల తొంభై ఐదు వేల మూడు వందల యాభై ఐదు మరియు పైసలు ఇరవై ఎనిమిది మాత్రమే)** వర్తించు అనుషంగీక ఛార్జీలు, ఖర్చులతో కలిపి అదనము.
**స్థిరాస్తి వివరణ :** రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.10504/2023, తేది : 09.08.2023 ప్రకారం శ్రీ వడ్డే రామకృష్ణకు చెందిన రిజిస్ట్రేషన్ జిల్లా, మహబూబ్‌నగర్, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, వనపర్తి మండలం, వనపర్తి టౌన్, వనపర్తి మున్సిపాలిటీ వద్ద 995.86 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 203.34 చ.గ.లు లేదా 170.01 చ.మీ.లు లేదా 25×83.6 + 62.8 = 1830.06 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ విస్తీర్ణం, బ్లాక్ నెం.27లో సర్వే నెం.లు : 936/B1/1, 937/A2, 936/B2/1, 937/A/1/2, 936/2/2/1, 937/A/1/1/2, 936/2/2/2, 937/A/1/1/1 లోని ప్లాట్ నెం.21పై నివాసిత ఇంటి యావత్తు. **సరిహద్దులు : ఉత్తరం :** ప్లాట్ నెం.20 & 23, **దక్షిణం :** ప్లాట్ నెం.22, **తూర్పు :** 30'–00" వెడల్పు రోడ్డు, **పడమర :** [illegible]

[illegible] తెలిపిన ఆస్తులను పైన తెలిపిన తేదీలలో స్వాధీనము చేసుకోవడమైనదని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా పైన తెలిపిన ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు లెక్కించిన తదుపరి వడ్డీ మరియు వ్యయాలు క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

తేది: 27.11.2025 | సం/- అధీకృత అధికారి,
ప్రదేశము: హైదరాబాద్ | ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఆంగ్లంపై పట్టు సాధించాలి



**కొత్తగూడెం ప్రతినిధి, నవంబర్27(నినాదం) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో మండల స్థాయి ఎడ్యుకేస్టు, ఒలింపియాడు పోటీలను ఆంగ్లంలో నిర్వహిం చామని కొత్తగూడెం జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్కే దస్తగిరి, జిల్లా ప్రధాన కార్యదర్శి ,జిల్లా ఆంగ్ల రిసోర్స్ పర్సన్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ పోటీ ప్రపంచంలో విజేతగా నిలబడాలంటే తప్పనిసరిగా విద్యార్థులు ఆంగ్ల భాషపై పట్టు సాధించడంతోపాటు ఆంగ్లంలో భావవ్యక్తీకరణ నైపుణ్యాలను తప్పక పెంచుకోవాలన్నారు. ప్రభుత్వ బడులలో ఆంగ్ల మధ్యమాన్ని మరింత బలోపేతం చేయుటకు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచటానికి రాష్ట్రవ్యాప్తంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామన్నారు. ఈ ఒలింపియాడ్, ఎడ్యుకేషన్ ప్రతిభ పాటవ పోటీలలో విద్యార్థులు పాల్గొనడం వలన ఆంగ్లంలో వారి సృజనాత్మకత శక్తి పెరిగి భవిష్యత్తులో పోటీ పరీక్షలలో రాణించడానికి చక్కటి తర్ఫీదును ఇస్తున్నామన్నారు. తెలంగాణ నుండి మన విద్యార్థులు గ్లోబల్ విద్యార్థులుగా మారటానికి ఆంగ్ల నైపుణ్యాలు ఎంతో అవసరం అన్నారు. ఈ ప్రతిభ పాటవ పరీక్షలు విద్యార్థులు రాయడం వల్ల వారి ప్రతిభకు సాన పడుతుంది అన్నారు. ఈ మండల స్థాయిలో ఎంపిక కాబడిన విద్యార్థులు జిల్లా స్థాయిలకు పంపించడం జరుగుతుంది అన్నారు. ఈ పోటీ పరీక్షలు రాయడం వలన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఆంగ్లంలో అత్యధిక మార్కులు రావడానికి దోహదం చేస్తుంది అన్నారు. విద్యార్థులలో ఆంగ్ల నైపుణ్యాలు భావ వ్యక్తీకరణ సృజనాత్మకతలు పెంపొందించడానికి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ నిత్యం కృషి చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ జహంగీర్ , అకాడమిక్ సెల్ కన్వీనర్ రవికుమార్, రిసోర్స్ పర్సన్ కర్లపూడి సైదులు, ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యపై దృష్టి సారించండి

**జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని**

**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం) :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యపై దృష్టి సారించా లని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని అన్నారు.జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలల ప్రధానో పాధ్యాయులతో శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ భవ నంలో సమీక్ష సమావేశాన్ని నిర్వ హించారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపా ధ్యాయులు తమ తమ పాఠశాల లకు ఏఏ ఇంటర్వెన్షన్ ద్వారా నిధులు అందిన విషయాలను, అలాగే అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాల పురోగతిని విద్యశాఖ అధికారికి వివరించారు.అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాల–బాలికలకు నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని సూచించారు. పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాల్లో విద్యా ర్థులు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని, ఇందుకు వినూత్న కార్యక్రమాల రూపకల్పన అవసర మని పేర్కొన్నారు.విద్యార్థులను విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్లి శాస్త్ర–సాంకేతిక, పరిశోధనా రంగాలపై ఆసక్తి పెంచేలా ఇంటరాక్షన్ కార్యక్ర మాలు చేపట్టాలని సూచించారు. అలాగే వొకేషనల్ విద్యను బలోపే తం చేస్తూ బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ, బాలురకు ఇతర వొకేషనల్ కోర్సులు అందించి పీఎం శ్రీ పాఠశా లలు ఉత్తమ ప్రతిభను చూపే కేంద్రాలుగా ఎదగాలని పిలుపుని చ్చారు.ఈ సమావేశంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ, క్వాలిటీ కోఆర్డినేటర్ పెసర ప్రభాకర్ రెడ్డి, జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ రూబీ, ఎంపీవోలు వీరస్వామి, వెంకటేశ్వ ర్లు, నివేదిత, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



**Chola** Enter a better life

**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032,టి.ఎన్.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద చట్టం క్రింద మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు మరియు సహ-రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.(లు): X0HLHBD00002593531 1. శ్రీ/ శ్రీమతి విశ్వకర్మ మనోజ్ కుమార్, 2. శ్రీ/ శ్రీమతి మీరా దేవి విశ్వకర్మ, చిరునామా : ఇం.నెం.13-6-462/ఎ/40, భగ్వాన్‌దాస్ బాగ్, తాళ్ళగడ్డ, ఆసిఫ్‌నగర్, హైదరాబాద్, ఆసిఫ్‌నగర్, తెలంగాణ- 500067. మరియు ఎఫ్.నెం.జి-2, గ్రౌండ్ ఫ్లోర్, పి. నెం.18 & 19, శ్రీరాం నిలయం, హైదర్షాకోట్, గండిపేట్, హైదరాబాద్ పెట్రోల్ బంక్ దగ్గర, హైదరాబాద్- 500074. | రూ. 23,00,000/- | 24.11.2025 తేది : 24.11.2025 నాటికి రూ. 23,64,794/- (రూపాయలు ఇరవై మూడు లక్షల అరవై నాలుగు వేల ఏడు వందల తొంభై నాలుగు మాత్రమే) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, హైదర్షాకోట్ గ్రామం & జి.పి. వద్ద గల శ్రీరాం నిలయంగా పిలువబడే భవనము కాంప్లెక్స్‌లో సర్వే నెం.36లో ప్లాట్ నెం.లు: 18 & 19పై 30.00 చ.గ.లు లేదా 25.8 చ.మీ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యవాటాతో పాటు (మొత్తం 600 చ.గ.ల భూమిలో) బిల్టప్ ఏరియా 1100 చ.అ.ల విస్తీర్ణం (బాల్కనీలు, కామన్ ఏరియా & కారు పార్కింగ్‌తో కలిపి) కాలమ్స్ బీమ్స్ మరియు రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్‌పై నెం.జి2 (గ్రామపంచాయతీ డోర్ నెం.9-1/18/జి-2) గల నివాస ఫ్లాట్ యావత్తు. **ఫ్లాట్ సరిహద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం.జి-1, **దక్షిణం :** ఖాళీ ప్రదేశం, **తూర్పు :** ఖాళీ ప్రదేశం, **పడమర :** కారిడార్, **మొత్తం భూమి సరిహద్దులు : ఉత్తరం :** 20' వెడల్పు రోడ్, **దక్షిణం :** ప్లాట్ నెం.25, **తూర్పు :** 20' వెడల్పు రోడ్, **పడమర :** 20' వెడల్పు రోడ్. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు** వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు.
సెక్యూర్డ్ ఆస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, [illegible]

ప్రదేశం : రంగారెడ్డి, తెలంగాణ,
తేది : 24.11.2025

సం/-
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

## పాత ప్లాస్టిక్ కరిగించే కంపెనీలో అగ్నిప్రమాదం

**అగ్నిమాపక యంత్రాల సహాయంతో మంటలు అదుపు చేసిన యంత్రాంగం**

**అగ్ని ప్రమాదంలో ఆస్తి నష్టం తప్ప ప్రాణం నష్టం జరగలేదు**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 27 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని పాత ప్లాస్టిక్ కరిగించే కంపెనీలో అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అగ్నిమాపక యంత్రాలతో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు. అగ్ని ప్రమాదం సంభవించిన కంపెనీకి ఎటువంటి పేరు లేదు. అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో కార్మికులవారు లేకపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరిగే లేదని ఆస్తి నష్టం మాత్రం సంభవించిందని అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియ రాలేదని అధికారులు వివరించారు.

## రోగిపట్ల దురుసుగా ప్రవర్తించిన సిబ్బంది

**వికారాబాద్, నవంబర్ 27(నినాదం):** వైద్యం కోసం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రీ కి ఓ రోగి గురువారం వచ్చింది. ఈ రోగి పట్ల ఆసుపత్రీ సిబ్బంది కర్కాషంగా వ్యవహరించడం కలకలం లేపింది. ఆసుపత్రికి వచ్చేది రోగులే. వారికి ఏ రోగం ఉందని గుర్తించాల్సిన భాద్యులు ఆసుపత్రీ సిబ్బంది. రోగిపట్ల వ్యవహరించిన తీరుపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. రోగిపట్ల కర్కాషంగా వ్యవహరించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటే సిబ్బందిలో మార్పు వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.



## సేంద్రియ ప్రకృతి వ్యవసాయంపై అవగాహన



**చేవెళ్ల నవంబర్ 27 (నినాదం) :** రైతులకు సేంద్రియ ప్రకృతి వ్యవసాయంపై వెల్స్పున ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేవెళ్ల మండల పరిధిలోని నారాయణగూడ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సేంద్రియ వ్యవసాయ హేమాద్రి తులసి పాల్గొన్నారు. ఇన్ని పద్యంలో వారు మాట్లాడుతూ రైతులకు సేంద్రీయ వ్యవసాయ సూత్రాలు, ప్రయోజ నాలు, పద్ధతులు అలాగే వ్యవసాయ వ్యాపార అవకాశాలు గురించిన సమా చారాన్ని సమగ్రంగా తెలియజేశారు. నేల ఆరోగ్యం మెరుగుదల,తెగులు–నిర్వహ ణలో సేంద్రీయ పద్ధతులు, సేంద్రీయ ధృవీకరణ విధానం, మార్కెటింగ్ అవకా శాలు వంటి అంశాలపై రైతులు విలువైన అవగాహన పొందారు. రసాయన ఇన్‌పుట్ల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి–స్నేహపూ ర్వక పద్ధతులను అవలంబించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం, స్థిరమైన వ్యవసాయం సాధించడం వంటి లక్ష్యాలను నిపుణులు వివరించారు.ఈ కార్యక్రమంలో వెలస్పున్ ఫౌండేషన్ ప్రతినిధులు కూడా పాల్గొని, గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని రైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను స్వీకరించడం వల్ల పర్యావరణ పరిరక్షణ, ఇన్‌పుట్ ఖర్చుల తగ్గింపు, ఉత్పత్తుల నాణ్యత పెంపు వంటి అనేక ప్రయోజ నాలు సాధ్యమవుతాయని తెలిపారు. పెద్ద సంఖ్యలో రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని, నిపుణులతో చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు విల్సన్ ఫౌండేషన్ అధికారులు గ్రామం లోని రైతులు పాల్గొన్నారు.

## వెంకటాపురం డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగవంతం



**అల్వాల్, నవంబర్ 27 (నినాదం) :** వెంకటాపురం డివిజన్‌లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఆర్టీసీ కాలనీలో రూ. 18 లక్షల వ్యయంతో, కానాజీ గూడ దగ్గర శివ నగర్ కాలనీ లో రూ. 32 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీమతి సబిత అనిల్ కిషోర్ గౌడ్, కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి . కానాజిగూడ దగ్గర శివ నగర్ కాలనీ నగర్‌లో పర్యటించి, నాలా పై కప్పు వెయ్యాలని లోతట్టు ప్రదేశాలలో వర్షపు నీరు నాలా గుండా ప్రవహించే అవసరమైన చర్యలు తీసుకోవాలని , సి సి రోడ్ వేయాలని జిహెచ్ఎంసి అధికారులకు ఏఈ అరుణ్, వర్క్ ఇన్స్పెక్టర్లకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్,మోసిన్, డోలి రమేష్, శోభన్ బాబు, సురేష్, సురేందర్ రెడ్డి, శరణగిరి తాజుద్దీన్ ముత్యాలు ప్రభాకర్ మహేందర్, రాజు, రమేష్, రాము,పవన్ , రేవంత్ రెడ్డి,జనార్ధన్, వీరేశ్ ,నరసింహ వన్ , జావీద్ ,లోకేష్, బోరాహ కమ్యూనిటీ సభ్యులు అమర్ షేక్, అలీ బసువాల, యూసఫ్ , శివ నగర్ కాలనీవాసులు లాలూ ,శివ,నరసింహ, తదితరులుస్థానిక ప్రజల అభ్యర్థనల మేరకు అభివృద్ధి పనులను మరింత వేగంగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే స్థానికులకు హామీ ఇచ్చారు.

## ఐక్యతయాత్రలో పెద్దపల్లి బిజెవైఎం నేత అఖిల్



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం):** భారత మొదటి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యతయాత్రలో పెద్దపల్లికి చెందిన బిజెవైఎం నేత రామగిరి అఖిల్ కు అవకాశం దక్కింది.దేశం నలుమూలల నుంచి ఎంపిక చేసిన యువ ప్రతినిధులతో నవంబర్ 23నుంచి 30వరకు యూనిటీ ఆఫ్ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ సందర్భంగా రామగిరి అఖిల్ మాట్లాడుతూ,స్వాతంత్రానంతరం 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానం నుండి ముస్లీం రజాకర్ల మెడలువంచి తెలంగాణ ప్రజలకు విమోచన కల్పించారని గుర్తుచేశారు. ఈ ఐక్యతయాత్ర గుజరాతులోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద 30న ముగుస్తుందని,ముగింపు వేడుకల్లో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొంటారని తెలిపారు.కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఐక్యతయాత్రకు తన ఎంపికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి,బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 3విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

**జడ్పీ సీఈఓ నరేందర్**



**పెద్దపల్లి ప్రతినిధి,నవంబర్ 27 (నినాదం) :** పెద్దపల్లి జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జడ్పీ సీ.ఈ.ఓ నరేందర్ తెలిపారు. గురువారం జడ్పీ సీ.ఈ.ఓ నరేందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ నరేందర్ మాట్లాడుతూ,పెద్దపల్లి జిల్లా పరిధిలో 263 గ్రామ పంచాయతీ సర్పంచ్, 263 ఉప సర్పంచ్,2432 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడతల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాలు, 896 వార్డులకు,రెండవ విడత డిసెం బర్ 14న 73 గ్రామాలు, 684 వార్డులకు,మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు,852 వార్డులకు ఎన్నికల జరుగుతా యని అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని,ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగుతుందని,మధ్యాహ్నం 2 గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని,కౌంటింగ్ ముగిసిన తర్వాత అదే రోజు వార్డు మెంబర్ల ద్వారా ఉప సర్పంచ్ ఎన్నికలు జరుగుతుందని తెలిపారు. మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న,రెండో విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడో విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నా రు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు ,తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామినేషన్ల ప్రకటన ఉంటుందని,తర్వాత జాబితా పై అప్పీల్స్ స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండో విడత పంచాయతీలకు డిసెంబర్ 6,మూడో విడత పంచాయతీలో డిసెంబర్ 9 మధ్యాహ్నం 3 గంటల వరకు సమయం ఉంటుందని,అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు.5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పోటీ చేసే అభ్యర్థులు 2 లక్షల 50 వేల రూపాయలు,వార్డు మెంబర్ 50వేల రూపాయలు,5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు లక్ష 50 వేల రూపాయలు,వార్డు మెంబర్ 30 వేల రూపాయలు గరిష్టంగా ప్రచార నిమిత్తం ఖర్చు చేసే వీలు ఉందని ఆయన తెలిపారు.జనరల్ కేటగిరి సర్పంచ్ అభ్యర్థి రెండు వేల రూపాయలు వార్డు మెంబర్ అభ్యర్థి 500 రూపాయలు,బీ.సీ,ఎస్సీ,ఎస్టీ రిజర్వ్ స్థానాలలో సర్పంచ్ అభ్యర్థి వెయ్యి రూపాయలు,వార్డ్ మెంబర్ అభ్యర్థి 250 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు,వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 3 ఎస్టి (మహిళలు1,జనరల్ 2) ,54 ఎస్సీ (మహిళలు 24,జనరల్ 30), 69 బీసి (మహిళలు30,జనరల్ 39,134 ఓపెన్ క్యాటగిరి (మహిళలు65,జనరల్ 69 రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 4 లక్షల 4 వేల 181 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుం టారని,274 పోలింగ్ లొకేషన్ లలో 2432 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 85 రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు,ఇతర పోలిం గ్ అధికారులు కలిపి 3804 సిబ్బందిని నియమించామని అన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1099 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని,పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎం.సి.సి కోడ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు.ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలం టే ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నిక లు ప్రశాంతంగా నిర్వహించేందుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతిని ధులు,అభ్యర్థులు, జర్నలిస్టులు,పాత్రికేయులు,వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అందించాలని జడ్పీ సీ.ఈ.ఓ కోరారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిత్వ వికాసానికి హాబీలు దోహదపడుతాయి...

ఖమ్మం ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ 2025 ప్రారంభం..స్టాంపుల సేకరణపై చిన్ననాటి అనుభవాలు పంచుకున్న కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 27 :(నినాదం):** ప్రతి వ్యక్తిలో వ్యక్తిత్వం, ఆత్మవి శ్వాసం, జిజ్ఞాస, క్రమశిక్షణ పెరగ దానికి ఒక సంతోషాన్ని కలిగించే హాబీ తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం డి.పి. ఆర్.సి భవనంలో జిల్లా తపాలా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లాస్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ 2025 ను కలెక్టర్ ప్రారంభించారు. ఎగ్జిబిష న్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాంపుల ప్రదర్శనను విద్యార్థులతో కలిసి కలెక్టర్ ఆసక్తిగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పటి నుండి పోస్టల్ స్టాంపుల సేకరణపై తనకు ఉన్న ఆసక్తిని గుర్తుచేసుకున్నారు. స్నేహితులతో స్టాంపులు మార్చు కొని పెద్ద కలెక్షన్ ఏర్పాటు చేసుకు న్నానని, ఆ హాబీ తనలో జిజ్ఞాస పెరగడానికి దోహదపడిందని తెలి పారు. కరీంనగర్ జిల్లాలో చిన్ననాటి రోజుల్లో గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లే వారి కుటుంబ సభ్యుల ద్వారా అరుదైన విదేశీ స్టాంపులను సేకరిం చేవాడినని కలెక్టర్ చెప్పారు. స్టాంపుల సేకరణ ఒక దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి, విజ్ఞానానికి అద్దం పట్టే విలువైన హాబీ అని వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లల ఔట్‌డోర్ కార్యక లాపాలు, స్నేహితులతో కలిసి గడిపే సమయం తగ్గిపోతుండటం ఆందోళన కలిగిస్తోందని పేర్కొ న్నారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో పిల్లలు గడిపే సమయాన్ని తగ్గించి, ఫిలాటెలీ వంటి అభిరుచులను పెంపొం దిం చుకోవాలని సూచించారు. కొంచెం శ్రమ పెట్టి సేకరించిన స్టాంపులు లేదా ఏ ఇతర హాబీ అయినా మన సుకు అపారమైన సంతృప్తిని ఇస్తా యని కలెక్టర్ పేర్కొన్నారు. పోస్టల్ స్టాంపు సేకరణ అలవాటు భవి ష్యత్తు తరాలకు అందాలని అన్నా రు. అనంతరం జిల్లా పోస్టల్ భీమా పాలసీ పరిహారం చెక్కులను లబ్ధి దారులకు కలెక్టర్ అనుదీప్ దురి శెట్టి అందజేశారు. ఈ కార్యక్రమం లో తపాలా శాఖ పర్యవేక్ష కులు వీరభద్రస్వామి, పోస్టాఫీస్ సిబ్బం ది, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొదటి విడత పంచాయతీ నామినేషన్లకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం):** జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణను పారదర్శ కంగా, నిబంధ నలకు అనుగుణంగా నిర్వహించేం దుకు అన్ని శాఖలుసమన్వ యంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అను దీప్ దురిశెట్టి అధికారులను ఆదే శించారు. గురువారం ప్రారంభమైన నామినేషన్ ప్రక్రి యలో భాగంగా రఘునాథపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చింతగుర్తి, గణేశ్వరం, రఘునా థపాలెం గ్రామాల నామినేషన్ కేంద్రాలను కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. దాఖలైన నామినే షన్లను పరిశీలించిన ఆయన, ఎన్ని కల విధుల్లో ఏ ఒక్కరు నిర్లక్ష్యం ప్రదర్శించకూ డదని సూచించారు. నామినేషన్ పరిశీలన, ఉపస%శీ%హ రణ, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు వరకు ప్రతిచర్యను జాగ్రత్తగా నిర్వహించాలని సంబం ధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలోని 7 మండలాల్లో మొదటి విడతలో 192 సర్పంచ్, 1740 వార్డు సభ్యుల స్థానాలకు ఈనెల 27 నుండి 29 వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగు తుందని తెలిపారు. ఈ విడత ఎన్నికల నిర్వహణకు 3 వేల మంది సిబ్బం ది పనిచేస్తున్నారని వివరించారు. ఎన్నికలు ప్రశాం తంగా సాగేందుకు మొత్తం 8 వేల మంది అధికారులు, సిబ్బంది, పోలీసు బల గాలను మోహరిం చినట్లు కలెక్టర్ తెలి పారు. నామినే షన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ర్యాలీలు, ప్రచారాలు నిషేధించ బడినట్లు తెలిపారు. ఎన్నికల ప్రచార కార్యక్ర మాలకు ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేశారు. అక్రమంగా నగదు, మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తీసు కుంటా మని హెచ్చరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితాలను పోటీ అభ్యర్థు లకు అందజేస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట రఘునాథపాలెం మండల తహ సీల్దారు శ్వేత, ఇతర అధికారు లు పాల్గొన్నారు.

# పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి

## డియస్‌పి చంద్రభాను



**గుండాల, నవంబర్ 27 (నినాదం):** సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేస్తామని డిఎస్పీ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, నియమనిబంధనల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేస్తాము. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున గుండాల మండల ప్రజలు, పౌరులు, రాజకీయ పార్టీలు అభ్యర్థులు అప్రమ త్తంగా ఉండాలని డిఎస్పి అన్నారు శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దని కోరారు. అను మానాస్పద కార్యకలాపాలపై పోలీసు నిఘా ఉం టుంది అని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పండుగలాగా జరగాలని అందరూ చట్టాన్ని గౌరవిస్తూ శాంతియుతగా ఎన్నికల ప్రక్రి యలో పాల్గొనాలని అన్నారు. నియమావళి నిభంధ"నలు ప్రకారం ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి నిఘా పెడుతున్నాం, ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి. ప్రతి పౌరుడు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. నిషేధిత వస్తువులు అక్రమ మద్యం, నాటు సారా, డబ్బు, ధృవపత్రాలు లేని విలువైన ఆభరణాలు, వస్తువులు అక్రమ రవా ణా జరగకుండా ముమ్మరంగా తనిఖీలు నిర్వహి స్తాం. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో ప్రత్యేకమైన భద్రతా చర్యలు తీసుకుంటు న్నాము. గత ఎన్నికలలో కేసుల్లో ఉన్న నెరస్థులను ముందస్తుగా బైండోవర్ చేయడం, సమస్యలు సృష్టించే ట్రబుల్ మాంగర్స్ లను ముందస్తు బైండోవర్ చేస్తాం. సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా ఉంచాం, తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే విధంగా, అవమానపరిచే విధంగా రూమర్స్ సృష్టించడం లాంటివి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే సంభందిత వ్యక్తులు, వాట్సప్ అడ్మిన్ లపై చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు.

# వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



**ఖమ్మం నవంబర్ 27(నినాదం):** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు డాక్టర్ శ్రీకర్-డాక్టర్ శ్రావణిలకు తన ఆశీస్సులు అందజేశారు. ఖమ్మం ఏస్ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాలులో రాత్రి జరిగిన శ్రీకర్-శ్రావణిల వివాహ విందుకు ఎంపీ రవిచంద్ర తన కుమారుడు నిఖిల్ చంద్ర, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముఖులు శీలంశెట్టి వీరభద్రం, గుండ్లపల్లి శేషగిరిరావు తదితర ప్రముఖులతో కలిసి హాజరై అక్షింతలు వేసి, పుష్పగుచ్ఛమిచ్చి ఆశీర్వదించారు. వారి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.



# వృత్తి విద్యతోనే ఉపాధి

## జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం) :** ఇంటర్ విద్యా వ్యవస్థలో వృత్తి విద్య కోర్సుల ద్వారా విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్ లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను త్వరగా పొంది జీవితంలో స్థిరపడు తున్నారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తీరుమల పుడి రవికుమార్ అన్నారు. గురువారం నిజామా బాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వృత్తి విద్యా కోర్సుల అభ్యసిస్తున్న విద్యార్థినులు, మాక్లూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతున్న కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులు తమ వృత్తి నైపుణ్యా లను పెంపొందించుకోడానికి ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ రెండు నెలలు సద్వినియోగం చేసుకోవా లని జిల్లా ఇంటర్ విద్యా అధికారి సూచించారు. బాలికల కళాశాల మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్, మెడికల్ లాబ్ టెక్నీషియన్ విద్యార్థినులు ప్రభుత్వ ఆస్పత్రిలో పొందుతున్న శిక్షణ, వారు చేస్తున్న సేవ లను ఇంటర్ విద్యా అధికారి స్వయంగా పరిశీలిం చారు. విద్యార్థినులు అధ్యాపకులు, ఆస్పత్రి సిబ్బంది ఇస్తున్న శిక్షణను శ్రద్ధగా వింటూ శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. బాలుర కళాశాల కం ప్యూటర్ కోర్స్ విద్యార్థులు పొందుతున్న శిక్షణ ను పర్యవేక్షించారు. నిర్లక్ష్యం గా వ్యవహరించకుండా విద్యార్థులు తమ వృత్తి నైపుణ్య శిక్షణ సమర్థవం తంగా పూర్తి చేయాలని ఆదేశించారు. బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బుద్దిరాజ్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఖాలీక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### ఎన్నికల్లో పోలీసులు పకడ్బందీగా

# విధులు నిర్వహించాలి

## పోలీస్ కమిషనర్ సాయి చైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం) :** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరు గుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలని పోలీస్ కమిష నర్ సాయి చైతన్య సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు పోలీస్ కమిష నర్ పలు సూచనలు చేశారు. ఎన్నికలు నిష్పక్షపా తంగా నిర్వహణ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ బాధ్యత అని అన్నారు. జిల్లాలో ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని, ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా డబ్బు , మద్యం లేదా ఇతర పదార్థాలు రాకుండా చెక్‌పోస్టుల వద్ద ఇతర శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విజిబుల్ పోలిసింగ్, నాకాబందీ , ఆకస్మిక తనిఖీలు నిరంతరం జరగాలని తెలిపారు. ఎస్.హెచ్.ఓలు , వీ.పీ.వోలు ప్రతి గ్రామాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలిం చడంతో పాటు గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని అన్నారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, ఇతరుల భావోద్వేగాలను దెబ్బతీసే విధమైన చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ప్రతీ సిబ్బంది ముందస్తు సమాచారం సేకరించాలని, అట్టి సమాచారం ఎప్పటికప్పుడు తమపై అధికారులకు తెలియజేయాలని అన్నారు. లాడ్జిలో, గెస్ట్ హౌసులు , కమ్యూనిటీ హాల్ లో , ఫంక్షన్ హాల్ లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానితుల కదలికలను పర్యవేక్షించాలన్నారు. ఎన్నికలకు సంబంధిం చిన అంశాల్లో, రాజకీయ కార్యకలాపాల్లో పోలీస్ సిబ్బంది ఎలాంటి ప్రమేయం ఉండకూ డదని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన చోటుచేసుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో వివాదాస్పద కేసుల్లో, అలాగే ఇతర కేసుల్లో నమోదైన రౌడీషీటర్లను బైండోవర్ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. నేటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ ప్రక్రియ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నామినేషన్ సమయంలో అనవసర గుమికూడేలా అనుమతించకూడదని, వాహనాలు , అనుచరుల సంఖ్య నియమాల పరిధిలో ఉండేలా చూసుకోవాలని , కేంద్రం లోపల మరియు బయట సీసీటీవీ పర్యవేక్షణ తప్పనిసరి చేయాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల మధ్య ఘర్షణలు, వాగ్వాదాలు రాకుండా పోలీసులు ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సెట్ కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమీషనర్ తో పాటు అదనపు డిసిపి బస్వా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ వీరయ్య, ఐటీ కోర్ సిబ్బంది, సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు: సీపీ సాయిచైతన్య



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం) :** ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశానుసారం నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాదారులు మద్యం త్రాగి వాహనాలు నడపడం వలన 34 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు. ఇందులో భాగంగా నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలలో పలు పోలీస్ స్టేషన్ల వారీగా పట్టుబడిన వారికి సంబంధింత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి వారికి గురువారం జిల్లా మార్నింగ్ కోర్టులో హాజరు పర్చగా వారికి జడ్జి నూర్జహాన్ బేగం 34 మందికి 3,35,000 జరిమానా విధించినట్లు సీపీ వెల్లడించారు.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం) :** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని నిజామా బాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని రూమ్ నెం.30లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయా లను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమంతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించ డానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీ.పీ.ఓ శ్రీనివాస్‌రావు, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ వార్షికోత్సవ వేడుకలు





నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం) : నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ వారి దివ్యాంగుల పాఠశాలలో ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ 56వ వార్షికోత్సవాన్ని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ ఏరిస్ కంపెనీ 1969 సంవత్సరంలో ముంబైలో స్థాపించబడి ప్రస్తుతం 12రాష్ట్రాల్లో పనిచేస్తుందని అదేవిధంగా నిజామాబాద్ లో కూడా పని చేస్తున్నామని అన్నారు. ఏరిస్ కంపెనీ వార్షికోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా వృద్ధులకు, అనాథలకు, దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. వయోజన మానసిక వికలాంగులకు, వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయటంలో తమ సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అంధుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ పి.రాజేశ్వరి, ఎస్బిఐ బ్యాంక్ రిప్రజెంటేటివ్ చంద్రశేఖర్, సాయిలు ఏరిస్ కంపెనీ ఆఫీసర్, సురేష్ ఏరిస్ కంపెనీ డీలర్, వెంకటరెడ్డి ఆర్గానిక్ సేద్యం చేస్తున్నరైతు మానసిక వికలాంగులు, అంధ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేట్ విత్తన కంపెనీల వ్యాపారం సులభతరం

## రైతు పరిహారం కష్టతరం చేసే విత్తన బిల్లు

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం, నవంబర్ 27(నినాదం):** కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా విత్తన బిల్లు కార్పొరేట్ కంపెనీల వ్యాపారం సులభతరం చేసి రైతుల పరిహారం కష్టతరం చేసే అవకాశం ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.
గురువారం ఖమ్మం సుందరయ్య భవన్ లో సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన విత్తన బిల్లు 2025 విత్తన కంపెనీలు చేసే మైనర్ తప్పులను నేర రహితం చేయడం , నమోదు చేయని విత్తనాలు విక్రయం ,రికార్డులు నమోదు చేయకపోవడం లాంటి నేరాలపై పెనాల్టీలు విధించడం కు మాత్రమే పరిమితమైందని నకిలీ విత్తనాలు వచ్చిన నాణ్యత లోపంతో దిగుబడులు తగ్గిన నష్టపోయిన రైతులకు పరిహారం ఈజీ గా పొందే అంశాన్ని సక్రమంగా పొంద పర్చలేదని కోర్టుల ద్వారానే పరిహారం పొందాలనే అంశం ఆర్థికం తోపాటు కాలయాపనతో కూడిన అంశం అని రాంబాబు అన్నారు. విదేశాల్లో రిజిస్ట్రీ అయిన విత్తనాలు భారతదేశంలో రైతులకు విక్రయించుకునే అవకాశం కల్పించడం అంటే భారతదేశ విత్తన నియంత్రణ విదేశీ కంపెనీలు చేతుల్లోకి వెళు తుందని అన్నారు ఇప్పటివరకు రాష్ట్రాల పరిధిలో అనుమతులు పొందిన వ్యక్తన కంపెనీలు దేశంలో మరెక్కడైనా అనుమతి పొందిన రాష్ట్రాల అనుమతి లేదనే అంశం రాష్ట్రాల నియంత్రణ పూర్తిగా తొలగిస్తుందని నకిలీ విత్తనాలు నాణ్యతలేని విత్తనాలు విక్రయాలను రాష్ట్ర ప్రభుత్వం నిరోధించే అవకాశం లేదని అన్నారు విదేశీ కంపెనీలు భారతదేశంలో విక్రయిస్తాయని మనదేశంలో వాతావరణ పరిస్థితులు కనుగుణంగా విత్తనాలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు ఉందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన విత్తన బిల్లును పూర్తిగా తిరస్కరించాలని విత్తన నియంత్రణ రాష్ట్ర ప్రభుత్వాలకి ఉండాలని డిమాండ్ చేశారు పరిహారం పొందటానికి ఇప్పటికే రైతులు విత్తన ప్యాకెట్ సంచి, గుంపెడు విత్తనాలు, శాస్త్రవేత్తల ధ్రువీకరణ పత్రాలతో కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని కార్పొరేట్ విత్తన కంపెనీలపై చిన్న సన్నగా రైతులు పరిహారం కోసం పోరాటం లో విజయం సాధించడం కష్టం అవుతుంది అని అన్నారు. విత్తన కంపెనీలు, సరఫరాదారులు నుంచి సులభంగా నకిలీ, నాణ్యత లేని విత్తనాలు మూలంగా నష్టపోయిన రైతులు పరిహారం పొందే విధంగా,, విత్తన కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణ లో ఉండే విధంగా నూతన విత్తన చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు, రబీ సీజన్ సన్న ధాన్యం బోనస్ ఖమ్మం జిల్లా లో పెండింగ్ లో ఉన్న ఆరవై మూడు కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని కోరారు, ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా, సహాయ కార్యదర్శులు గొడవర్తి నాగేశ్వరరావు, బిక్కసాని గంగాధర్, వజ్జా రామారావు, బోడేపూడి వీరభద్రం, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, శీలం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగుల దినోత్సవంను

# ఘనంగా నిర్వహించాలి



**పాలేరు నవంబర్.27.( నినాదం)** దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించాలని టీడీ.జేఏసీ చైర్మన్ పీ.వీ.చలమయ్య సూచించారు. మండల కేంద్రంలో గురువారం సంఘం సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చే నెల 3 న జరిగే ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పలు కార్యాక్రమాలు చేపట్టాలని సూచించారు. స్థానిక సంస్థల, ఎన్నికలలో దివ్యాంగుల కు 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో దివ్యాంగులకు ఇచ్చిన హామీని అమలు చేయకపోవటం బాధాకరమని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు దివ్యాంగులు పోటీ చేసిన చోట ఇతరులు పోటీ చేయకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు నాగేశ్వరరావు, వీరన్న, పుల్లయ్య, రమాదేవి. అనిత, వర్ష, నాగలక్ష్మి, 4 వేణు, మురళీధర్, సురేష్. బ్రహ్మయ్య, కోటేశ్వరరావు వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీను, రామారావు, రమణచారి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్27:(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భం గా కలెక్టరేట్ మొదటి అంతస్తులోని ఎఫ్ 3 లో ఉన్న డిపిఆర్ఓ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ. ఎం.సీ)ను అదనపు కలెక్టర్ పి. శ్రీని వాస రెడ్డి గురువా రం ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధిం చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మాని టరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎన్నికల సజావు నిర్వహ ణకు జిల్లా యంత్రాంగం తరపున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు, ఎన్నికలు సక్రమంగా నిర్వహించడంలో పాత్రికేయులు తమ వంతు పాత్ర పోషించాలని, ఎతికల్ ఓటింగ్, ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరిం చాలని, ఎన్నికలకు సంబం ధించి సరైన సమాచారం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మీడి యా సెంటర్ ద్వారా పాత్రికేయుల కు అవసరమైన సరైన సమాచారం సకాలంలో అందించడం జరుగు తుందని, ఎన్నికల సంద ర్భంగా ఎటువంటి ఊహాగానాలకు చెందిన వార్తలను వెరిఫై చేసుకోకుండా రాయవద్దని అదనపు కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో వీడియోలు వినియోగించాలంటే ముందుగా మీడియా సెంటర్‌లోని ఎంసి ఎంసీ కమిటీని సంప్రదించి అనుమతి తీసుకోవాలని అన్నారు. సమావేశంలో డిపి ఆర్ఓ ఎం.ఏ. గౌస్, డిపిఓ ఆశాలత, అదనపు పిఆర్వో ఎండి. అయూబ్ ఖాన్, ఎంసిఎంసి కమిటీ సభ్యులు, కార్యా లయ టైపిస్ట్ ప్రవళిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది చింతల శ్రీనివాస్ రావు, చావా నా రాయణ, తాజుద్దీన్, మంగ, సంబం ధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మనందరికీ మంచి సందేశానిచ్చిన నైనిక

## - పర్యావరణ పరిరక్షణకు

## నైనిక కృషిని అభినందించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం, నవంబర్27 (నినాదం):** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంత ఉందనే విషయాన్ని తెలియజేస్తూ జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్‌లో ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా ఇచ్చిన ప్రదర్శనకుగాను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సైన్స్ ఫేర్ ముగింపు సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ తన ప్రసంగంలో నైనిక రజువా గురించి ప్రస్తావించారు. పర్యావరణంపై గొప్పగా మాట్లాడుతారు కాని మన జిల్లాలో ఎంతో అటవీ సంపద ఉన్నప్పటికీ ఏ ఒక్కరికి కూడా అటవీ ప్రాంతంలో పెరిగే పది ఔషధ మొక్కల పేర్లు కూడా తెలియవని అన్నారు. మనకు ఏదైనా అనారోగ్యం చేస్తే మందులు తెచ్చి వేసుకుంటామని, దానికి సైడ్ ఎఫెక్ట్స్‌కి మరో మెడిసిన్ వేసుకుని మొబైల్ చూస్తూ పర్యావరణం బాగోలేదని అనుకుంటాం తప్ప ఆయా చెట్ల గింజలను ఎలా సేకరించాలి, వాటిని మొక్కలుగా ఎలా తయారు చేయాలి, మొక్కలను నాటి పర్యావరణాన్ని ఎలా కాపాడాలి అనే అంశాలను ఎవరూ పట్టించుకోవడంలేద న్నారు. మనకు సాధ్యమైనంత వరకు ఔషధ మొక్కలతోపాటు అన్ని రకాల మొక్కల గింజలను సేకరించి, మొక్కలను నాటి పెంచడం ద్వారా ఇలాంటి బాధలు పడాల్సిన అవసరం ఉండదని అన్నారు. మొక్కల పెంపకం వల్ల మనలో ఉన్న పని ఒత్తిడి తగ్గుతుందని, ఆరోపణలు, ఆవేశాలు అన్నీ తగ్గుతాయన్నారు. ఇతర దేశాల్లో ఔషధ మొక్కల పెంపకం ద్వారా డబ్బులు సంపాదిస్తున్నారని, మనకు ఎన్నో వనరులు అందుబాటులో ఉన్నందున ఆ దిశగా ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని సూచించారు.

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com,
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు (లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి షేక్ షబానా కేరాఫ్ షేక్ నజీర్ బాషా (రుణగ్రహీత), 2. శ్రీ షేక్ నజీర్ బాషా తండ్రి ఎస్. ఖాదర్ వలి (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: తూర్పు, కంభంపాడు, చేజర్ల, నెల్లూరు జిల్లా- 524341. రుణ ఖాతా నెంబ. AP/NLR/NLOR/A000001346. | 18-08-2025 రూ. 7,22,827/- | 26-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, పొదలకూడూరు సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం, చేజెర్ల మండలం, తూర్పు కంబంపాడు పంచాయతీ, కోటి తీర్థం మజారా, తూర్పు కంబంపాడు గ్రామం, సర్వే నెం. 439/2ఎలో 19 అంకణాలు లేదా 152 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో ఉన్న స్థలం ఆర్‌సిసి ఇంటి స్థలం అసెస్మెంట్ నెం. 229 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిమెంట్ రోడ్, దక్షిణం: షేక్ ఇమామ్ ఖాసిం ఇల్లు, పడమర: షేక్ మస్తాన్ ఇల్లు, ఉత్తరం: షేక్ ఖాసిం ఇల్లు. ఈ సరిహద్దులలో 19 అంకణాలు లేదా 152 చ॥గ॥ల స్థలం విస్తీర్ణము, 8 అంకణాలు లేదా 576 చ॥అ॥ల ఆర్‌సిసి ఇల్లు ప్రస్తుత సర్వీస్ నంబర్: 3521142000445, మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా దానికి అనుబంధం. | | |
| 2 | 1. శ్రీమతి దువ్వూరు జ్యోతి భర్త డి. మహేష్ (రుణగ్రహీత), 2. శ్రీ దువ్వూరు మహేష్ తండ్రి డి. సుధాకరయ్య (సహ-రుణగ్రహీత), ఇరువురి నివాసం: బలిజపాలెం, ముత్తుకూరు, నెల్లూరు జిల్లా-524344. రుణ ఖాతా నెంబ. AP/NLR/NLOR/A000000749. | 16-08-2025 రూ. 5,00,553/- | 26-11-2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ముత్తుకూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, ముత్తుకూరు మండలం, ముత్తుకూరు పంచాయతీ పరిధి, ముత్తుకూరు రెవెన్యూలోని బలిజపాలెం గ్రామం, వార్డు నెం: 5, సర్వే నెం. 172లో 116 చ॥గ॥ల విస్తీర్ణంలో 14 1/2 అంకణాలు స్థలంలో ఉన్న ఆర్‌సిసి స్లాబ్ గృహము డోర్ నెం: 7-133 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కొంత వరకు దువ్వూరు ముత్యాలయ్య కొంత వరకు ఉమ్మడి మార్గం, దక్షిణం: తుమ్మగుంట ప్రభాకర్ రావు స్థలం, పడమర: తుమ్మగుంట ప్రభాకర్ రావు స్థలం, ఉత్తరం: కొమ్మలపూడి సుబ్రహ్మణ్యం స్థలం. ఈ సరిహద్దులలో 116 చ॥గ॥లలోని 14 1/2 అంకణాలు స్థలం ఆర్‌సిసి స్లాబ్‌తో నిర్మించబడిన గృహము 4 అంకణాలు లేదా 288 చ॥అ॥లతో పాటు అన్ని ఫిట్టింగ్‌లు మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా ఫిక్చర్లు. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 28-11-2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్



**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు సదరు నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజులు పూర్తైన తరువాత దిగువ తెలిపిన రుణగ్రహీత/లు/హామీదారు/లు లకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. సదరు రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు నిబంధనలోని నిబంధన 8తో చదవబడే సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూలీ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు **భౌతికముగా స్వాధీనం** చేసుకోవడమైనదని రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా, దరఖాస్తు నెం. | నాటికి రావలసిన బకాయి మొత్తం | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | భౌతికంగా స్వాధీనతా తేది |
|---|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి బండారు పుష్పవతి ...రుణగ్రహీత, శ్రీ బండారు చెన్న కేశవనాయుడు ...సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: డి.నెం. 1-63, మారుట్ల గ్రామం, కూడేరు మండలం, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్-515711. రుణ నెం. AP-ANP-ANPR-A000000082. | 27-11-2025 నాటికి రూ. 10,08,543/- (రూపాయలు పది లక్షల ఎనిమిది వేల ఐదు వందల నలభై మూడు మాత్రమే) | 13-01-2025, మరియు మొత్తం రూ. 9,65,224/- | 22-11-2025 |
| | ఆస్తి వివరణ: అనంతపురం జిల్లా, మారుట్ల గ్రామం, కుదేరు మండలం, మారుట్ల గ్రామ పంచాయతీ పరిధి, ఉరవకొండ ఎస్‌ఆర్‌డి, ఆర్‌డి అనంతపురం వద్ద ఉన్న ఆస్తి సర్వే నెం. 250-2ఎ, అసెస్మెంట్ నెం. 113, డోర్ నెం. 1-63 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దళవాయి రమేష్ నాయుడు ఇల్లు, దక్షిణం: రాస్తా, పడమర: బెస్త జయప్ప ఇల్లు మరియు ఖాళీ స్థలం, ఉత్తరం: రాస్తా, స్థలం యొక్క కొలతలు: తూర్పు - పడమర: 25.2 అడుగులు లేదా 7.56 మీటర్లు, ఉత్తరం - దక్షిణం: 88 అడుగులు లేదా 26.40 మీటర్లు, ఇంటి కొలతలు: తూర్పు - పడమర: 25.2 అడుగులు లేదా 7.56 మీటర్లు, ఉత్తరం - దక్షిణం: 33 అడుగులు లేదా 9.90 మీటర్లు. విస్తీర్ణం: ఆర్‌సిసి భవనముతో కూడిన 246.4 చ॥గ॥ల స్థలం. | | | |
| 2 | శ్రీమతి నిమ్మగంటి నందిని తండ్రి ఎస్. ఈశ్వరయ్య ...రుణగ్రహీత, శ్రీ నిమ్మగంటి ఈశ్వరయ్య తండ్రి ఎస్. పార్వతయ్య ..సహ-రుణగ్రహీత, ఇరువురి నివాసం: ఇంటి నెం. డి.నెం. 1-49, మారుట్ల, కూడేరు, అనంతపురం, పిన్ కోడ్ 515711. రుణ నెం. AP-ANP-ANPR-A000000076. | 27-11-2025 నాటికి రూ. 10,97,557/- (రూపాయలు పది లక్షల తొంభై ఏడు వేల ఐదు వందల యాభై ఏడు మాత్రమే) | 14-11-2024, మరియు మొత్తం రూ. 8,41,374/- | 22-11-2025 |
| | ఆస్తి వివరణ: అనంతపురం జిల్లా, కూడేరు మండలం, మారుట్ల గ్రామ పంచాయతీ ఫీల్డ్స్ పరిధి, అనంతపురం, ఎస్‌ఆర్‌డి ఉరవకొండ మరియు ఆర్‌డి అనంతపురం వద్ద ఉన్న ఆస్తి. బాబు స్వభావం: ప్రభుత్వ మెట్ట, సర్వే నెం. 250-2ఎ, అసెస్మెంట్ నెం. 59, డోర్ నెం. 1-49 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఎస్.కె. శంకరయ్య ఇల్లు, పడమర: కె. తిమ్మప్ప ఇల్లు, ఉత్తరం: కె. శంకరయ్య ఖాళీ స్థలం, దక్షిణం: రోడ్డు. కొలతలు: తూర్పు-పడమర: 50 అడుగులు లేదా 15 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 44 అడుగులు లేదా 13.2 మీటర్లు. విస్తీర్ణము: 244.44 చ॥గ॥ల స్థలంలో 742.9 చ॥అ॥ల ఆర్.సి.సి. భవనము. | | | |
| 3 | 1. శ్రీ తూలం ఈశ్వరయ్య తండ్రి ఎస్. శ్రీనివాసులు ....రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం.: డి. నెం. 4/914ఎ, ఆత్మకూర్, అనంతపురం జిల్లా, పిన్ కోడ్: 515751. 2. శ్రీమతి టి. కుసుమ తండ్రి టి. ఆదినారాయణ ..సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. డి.నెం. 1/112-21, మావినమర్దన హల్లి, అనంతపురం, పిన్ కోడ్ 515751. రుణ నెం. AP-ANP-ANPR-A000000123. | 27-11-2025 నాటికి రూ. 12,58,114/- (రూపాయలు పన్నెండు లక్షల యాభై ఎనిమిది వేల నూట పద్నాలుగు మాత్రమే) | 15-11-2024 మరియు మొత్తం రూ. 10,00,826/- | 22-11-2025 |
| | ఆస్తి వివరణ: అనంతపురం జిల్లా, ఆత్మకూరు మండలం, ఆత్మకూరు గ్రామం మరియు పంచాయతీ ఏరియా ఫీల్డ్స్ పరిధి, ఎస్‌ఆర్‌డి అనంతపురం రూరల్, మరియు ఆర్‌డి అనంతపురం వద్ద ఉన్న ఆస్తి. బాబు స్వభావం: ప్రభుత్వ మెట్ట, సర్వే నెం. 627/2 పైకి, ఎ. 0.03.19, హెచ్.ఎస్.: 0.013. ప్రతిపాదిత తనఖాదారుడు సమర్పించిన ఇంటి పన్ను రసీదు ప్రకారం డోర్ నెం: 11-57, అసెస్మెంట్ నెం. 1788 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: శంకరయ్య టైల్ రూఫ్ ఇల్లు, పడమర: పరమేశప్ప ఇల్లు, ఉత్తరం: దారి, దక్షిణం: ఊర్ల రమణ భూమి, కొలతలు: తూర్పు-పడమర: 31.5 అడుగులులేదా 9.60 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 44 అడుగులు లేదా 13.41 మీటర్లు. విస్తీర్ణము: 3.19 సెంట్లు లేదా 154 చ॥గ॥ల ఆర్.సి.సి. భవనము. | | | |

ఈ ఆస్తితో వ్యవహరించరాదని ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా పైన తెలిపిన డిమాండ్ మొత్తానికి మరియు దానిమీద తదుపరి వడ్డీకి **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** హక్కుకు లోబడి ఉంటుందని ముఖ్యంగా రుణగ్రహీత/లు/హామీదారు/లు లను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశం: కర్నూలు, తేది: 28-11-2025 — సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


నలుదిశలా తిరుమల

# ఆధ్యాత్మిక వైభవాన్ని చాటాలి

**ప్రధాన ఆలయాల్లో తిరుమల తరహా విధానాలు**
**శ్రీవారి సేవకులుగా వైద్య నిపుణులు**
**టీటీడీపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష**




**అమరావతి, నవంబర్27(నినాదం):** ప్రపంచ నలుదిశలా తిరుమల శ్రీవారి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా కార్యక్రమాలు చేపట్టాలని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్యాత్మికత, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో దేవాదాయశాఖ, టీటీడీపై అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తిరుమల ఆలయంలో పాటిస్తున్న అత్యుత్తమ విధానాలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రసాదాల తయారీ, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాల్లో తిరుమల ప్రమాణాలను అనుసరించాలని సూచించారు. ప్రసాదాల తయారీకి సేంద్రియ ఉత్పత్తులను మాత్రమే వినియోగించాలని, భక్తుల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను వాడుకోవాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యం కావాలని, టీటీడీ పోర్టల్‌ను ఆర్టీజీఎస్‌తో అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తిరుపతిలోని స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులను అనుసంధానం చేసి, వాటిని ఒక మోడల్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పుట్టపర్తి శ్రీ సత్యసాయి ఆస్పత్రుల తరహాలో అత్యుత్తమ నిర్వహణ ప్రమాణాలతో వీటిని తీర్చిదిద్దాలని సూచించారు. దేశంలోని ప్రముఖ వైద్య నిపుణులను 'శ్రీవారి సేవకులు'గా ఆహ్వానించి, వారి సేవలను ఈ ఆసుపత్రుల ద్వారా భక్తులకు, ప్రజలకు అందించేలా అవకాశం కల్పించాలన్నారు. [illegible]

[illegible] ... రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వెంకయ్య చౌదరి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీలంక తీరంలో కేంద్రీకృతమైన తుపాన్

**తుఫాన్‌కు దిత్వాహ్‌గా నామకరణం**
**మత్స్యకారులను అప్రమత్తం చేసిన అధికారులు**
**ఎపిలో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక**



**విశాఖపట్నం,నవంబర్ 27(నినాదం):** నైరుతి బంగాళాఖాతం, దానికి ఆనుకుని ఉన్న శ్రీలంక తీరంలో తీవ్ర వాయుగుండం.. తుపానుగా మారిందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ తుపానుకు 'దిత్వాహ్'గా యెమన్ దేశం నామకరణం చేసినట్టు అధికారులు తెలిపారు. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరికి ఆనుకుని ఉన్న దక్షిణ కోస్తా తీరం వైపు గడిచిన 6 గంటల్లో గంటకు 15 కి.మీ వేగంతో తుపాను కదులుతోందని పేర్కొన్నారు. దిత్వాహ్ తుపాను శ్రీలంక ట్రింకోమలీకి 200 కి.మీ, పుదుచ్చేరికి 610 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 700 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఆదివారం తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతం ఆనుకుని తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తా తీరాలకు చేరే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. దీంతో రాష్ట్రంలోని అన్ని ఓడరేవుల్లో రెండో నంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనెల 30న ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశముందని రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఆయా జిల్లాల్లో 20 సెం.మీకు పైగా వర్షపాతం నమోదయ్యే అవకాశముందని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శ్రీలంకను అనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తుఫాన్ ఏర్పడింది. ఈ మేరకు విశాఖపట్నంలోని తుఫాన్ హెచ్చరికల కేంద్రం ఉన్నతాధికారి జగన్నాథ కుమార్ వెల్లడించారు. ఈ తుఫాన్ కారణంగా రానున్న వారం రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు.. మరికొన్ని ప్రదేశాల్లో భారీ వర్షాల నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమయంలో తీరం వెంబడి గరిష్టంగా 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందన్నారు. కాబట్టి సముద్రంలో వేటకు వెళ్ళ వద్దని మత్స్యకారులను హెచ్చరించారు. తీరం వెంబడి ఉన్న పోర్టులో రెండో నెంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశామని జగన్నాథ కుమార్ వివరించారు. ఇక దిత్వా తుఫాన్ కారణంగా.. శనివారం నుంచి సోమవారం వరకు అంటే.. నవంబర్ 29 నుంచి డిసెంబర్ 1వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయిన అంచనా వేస్తున్నారు. 29వ తేదీన అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఇక 30వ తేదీన నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం, వైఎస్‌ఆర్ కడప జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. తెలంగాణలో పూర్తిగా భిన్న పరిస్థితులు ఉన్నాయి. మొన్నటి వరకు తెలంగాణలో చలి తీవ్రత అధికంగా ఉంది. కానీ గత నాలుగు రోజులుగా ఈ తీవ్రత తగ్గింది.

# రైతులపై మొసలి కన్నీరు ఆపండి

**మీ ఐదేళ్ల పాలనలో ఎలా ఉండేదో తెలుసు**
**రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాం**
**24గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తున్నాం**
**వైసిపి నేతల విమర్శలను తిప్పికొట్టిన మంత్రి నాదెండ్ల**



**విజయవాడ,నవంబర్ 27(నినాదం):** ఐదేళ్ల పాటు రైతులను కనీసంగా కూడా పట్టించుకోని వైకాపా ఇప్పుడు రైతుల గురించి మొసలి కన్నీరు కార్చడం వింతగా ఉందని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ధాన్యం సేకరణ మొదలు, వారికి వివిధ రకాల సాయం అందించడంలో గత ఐదేళ్లలో ఎలా ఉండేదో రైతులే చెబుతారని అన్నారు. రైతులకు రూపాయి నష్టం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ మంత్రి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. 24 గంటల్లో వారి ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని.. అయినా వైసీపీ నేతలు అన్యాయంగా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.1674 కోట్లు బకాయిలు పెట్టి పారిపోయిన వైసీపీ నేతలా రైతుల పక్షాన మాట్లాడేది అంటూ ÷ర్ అయ్యారు. ఇప్పటి వరకు 8 లక్షల 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని వెల్లడించారు. కృష్ణా జిల్లాలో లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం రికార్డ్ అని తెలిపారు. గోదావరి జిల్లాల నుంచి లక్ష టన్నుల పైనే ధాన్యం సేకరించామని చెప్పారు. అధికారులు రేయింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారని.. వారి మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ నేతలు నోటికొచ్చినట్లు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కృష్ణా జిల్లాలో 2022-23 ఖరీఫ్‌లో కేవలం 13వేల 560 మెట్రిక్ టన్నులు ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని.. 2023-24లో 16 వేల 978 మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారని తెలిపారు. తాము మాత్రం లక్షా 7 వేల 960 మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని చెప్పుకొచ్చారు. ఖరీఫ్, రబీలో కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల్లో ట్రాన్స్ పోర్టు వాహనాల బకాయిలు నేడు రూ.9 కోట్లు చెల్లించామని మంత్రి చెప్పారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను ఏర్పాటు చేశామన్నారు. సీఎం సూచనలతో లక్ష సంచులు అదనంగా సిద్ధంగా ఉంచామని తెలిపారు.మూడు నెలల్లో జరగాల్సిన పక్రియ.. వాతవరణంలో వచ్చిన మార్పులతో ముందే ధాన్యం సేకరించామని చెప్పుకొచ్చారు. రైతుల ఆందోళనను గుర్తించి.. ప్రభుత్వం చాలా వేగంగా స్పందించిందన్నారు. రైతులు కూడా అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నామంటే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కొంతమంది మాఫియాగా ఏర్పడి రైతులను ఇబ్బందులు పెట్టడానికి వారి స్వలాభం కోసం డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తాము పూర్తి పారదర్శకత కోసం వాహనాలకు జీపీయస్ ఏర్పాటు చేస్తే.. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేస్తున్నారన్నారు.

## మాక్ అసెంబ్లీతో కనువిప్పు కావాలి

**టిడిపి నేత యనమల రామకృష్ణుడు**

**అమరావతి,నవంబర్27(నినాదం):** విద్యార్థుల మాక్ అసెంబ్లీ జగన్‌కు కనువిప్పు కావాలని మాజీ స్పీకర్, టిడిపి నేత యనమల రామకృష్ణుడు అన్నారు. సభలో ప్రతిపక్షం ఎలా వ్యవహరించిందో చూసైనా వైకాపా అధినేత జగన్ నేర్చుకోవాలని యనమల రామకృష్ణుడు హితవు పలికారు. చిన్న పిల్లలైనా ఎలాంటి తాత్కాలిక, శాశ్వత బహిష్కరణలకు తావివ్వకుండా, ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని గుర్తుచేశారు. కనీసం ఇప్పటికైనా జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలన్నారు. సభ వెలుపల మాట్లాడటం కంటే, ప్రజాప్రతినిధిగా సభలో హాజరై చర్చించడం ముఖ్యమని ఇప్పటికైనా తెలుసుకోవాలని సూచించారు. లేదంటే త్వరలోనే అర్హత కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి సభ నడిపిన విషయం తెలిసిందే.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com, CIN U65922TN2015PLC10093

**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ అస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ కారుమంచి హుస్సేన్ బాషా తండ్రి కె. దస్తగిరి ....రుణగ్రహీత, 2. శ్రీమతి కారుమంచి భాను బి కేరాఫ్ కె. హుస్సేన్ బాషా ....సహ-రుణగ్రహీత, నివాసం: గొంతు వారిపల్లి, కాశినాయన మండలం, కడప జిల్లా - 516217. రుణ ఖాతా నెంబ. AP/CDP/CUDP/A000000067. | 07-07-2025 రూ. 10,10,961/- | 27.11.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): వైఎస్‌ఆర్ కడప జిల్లా, బద్వేల్ సబ్ జిల్లా, శ్రీ అవదూత కాశినాయణ మండలం, గొంటువారిపల్లి గ్రామం మరియు పంచాయతీ, వార్డు నెం. 1 వద్ద సర్వే నెం. 29/2 లో ఎ. 0.02 సెంట్లు విస్తీర్ణము మరియు 09 చ॥ లింకులు కలిగిన సెక్యూరిటీగా ఇవ్వబడిన ఆస్తి ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం డి.నెం. 1/63 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిమెంట్ రోడ్డు, దక్షిణం: ఆర్. బాల నరసింహులు స్థలం, తూర్పు: ఉమ్మడి గోడ మరియు ఆర్. పీరయ్య ఇల్లు, పడమర: వి.హుస్సేనయ్య స్థలం, మొత్తం విస్తీర్ణం 101.33 చ॥గ॥లు. | | |
| 2 | 1. శ్రీ యెరికల రాజా కుమార్ తండ్రి వై. హనుమంతు ....రుణగ్రహీత, 2. శ్రీమతి యెరికల సుజనా భర్త యెరికల రాజా కుమార్ ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 3/55, ఎస్.టి. కాలనీ, కాసపురం, అనంతపురం జిల్లా-515803. రుణ ఖాతా నెంబ. AP/ANP/ANPR/A000000471. | 13-08-2025 రూ. 5,63,198/- | 26.11.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): ఎస్‌డిఓ అనంతపురం జిల్లా మరియు గుంతకల్ ఎస్‌ఆర్‌ఓ, గుంతకల్ (మండలం), కాసాపురం గ్రామములోని డి.నెం. 3/55, సర్వే నెం. 197-ఎ24, ఎస్.టి. కాలనీలో ఉన్న 72.22 చ॥గ॥ల విస్తీర్ణములో ఆర్‌సిసి 650 చ॥అ॥లు గల ఇంటి నెం. 3/55 యావదాస్తి. సరిహద్దులు: [illegible] | | |
| 3 | [illegible] AP/CTR/CHTR/A000000120. | 13-08-2025 రూ. 7,23,687/- | 24.11.2025 |
| | [illegible] | | |
| 4 | [illegible] AP/ANP/GTKL/A000000015. | 23-08-2025 రూ. 8,08,221/- | 26.11.2025 |
| | [illegible] | | |
| 5 | [illegible] AP/MAD/GRMK/A000000079. | 14-08-2025 రూ. 8,10,141/- | 27.11.2025 |
| | [illegible] | | |
| 6 | [illegible] AP/NLR/TPTI/A000000482. | 18-08-2025 రూ. 7,27,819/- | 27.11.2025 |
| | [illegible] | | |
| 7 | [illegible] AP/CTR/CHTR/A000000106. | 13-08-2025 రూ. 7,44,556/- | 27.11.2025 |
| | [illegible] | | |
| 8 | [illegible] AP/NLR/TPTI/A000000173. | 10-07-2025 రూ. 5,51,462/- | 24.11.2025 |
| | [illegible] | | |
| 9 | [illegible] AP/CDP/CUDP/A000000215. | 13-08-2025 రూ. 10,10,961/- | 25.11.2025 |
| | [illegible] | | |
| 10 | [illegible] AP/CTR/CHTR/A000000324. | 13-08-2025 రూ. 7,71,579/- | 26.11.2025 |
| | [illegible] | | |
| 11 | [illegible] AP/CTR/CHTR/A000000172. | 13-08-2025 రూ. 9,91,729/- | 26.11.2025 |
| | [illegible] నిర్మించిన ఆర్‌సిసి భవనం 800 చ॥అ॥లు. సెటిల్‌మెంట్ డీడ్ 05/07/2022, డాక్యుమెంట్ నెం: 2508/2022. | | |
| 12 | 1. శ్రీ షేక్ మొహమ్మద్ అజ్మల్ బాబా తండ్రి ఎస్. అల్లాబకాష్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి షేక్ మహబూబ్ జాన్ భర్త ఎస్. అల్లాబకాష్ ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ షేక్ మొహమ్మద్ అఫ్జల్ బాబా భర్త అల్లాబకాష్ ....సహ-రుణగ్రహీత, నివాసం: డి.నెం. 26-4-1218, శాంతి నగర్, హిందూపూర్, అనంతపురం జిల్లా-523305. రుణ ఖాతా నెంబ. AP/HND/HNPR/A000000031. | 19-06-2025 రూ. 8,02,153/- | 25.11.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): అనంతపురం జిల్లా, హిందూపూర్ ఎస్‌ఆర్‌ఓ & ఎస్‌డిఓ, హిందూపూర్ మున్సిపల్ ఏరియా, హిందూపూర్ మం॥, కొంటూర్ గ్రా॥లో ఉన్న సర్వే నెం. 411-2ఎలో 142.22 చ॥గ॥ల విస్తీర్ణముతో ఇంటి నెం. 26-4-1091 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బండ బాషా ఇల్లు, దక్షిణం: మున్సిపల్ సిమెంట్ రోడ్డు, తూర్పు: ముజీబ్ ఇల్లు, పడమర: నాసిర్ ఇల్లు. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 28-11-2025 — (అధీకృత అధికారి) - హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


ఐపిఎస్ అధికారి సంజయ్ సస్పెన్షన్

# మరో ఆరు నెలలు పొడిగింపు

**అమరావతి,నవంబర్27(నినాదం):**సీనియర్ ఐపీఎస్ అధికారి సంజయ్ సస్పెన్షన్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులు గురువారం జారీ చేసింది. దీంతో వచ్చే ఏడాది మే నెలాఖరు వరకు సంజయ్‌పై సస్పెన్షన్ విధించినట్లు అయింది. సంజయ్ సస్పెన్షన్‌కు సంబంధించి గతంలో ఇచ్చిన ఉత్తర్వులు నవంబర్ నెలాఖరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది.సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ ఎన్ సంజయ్ పని చేశారు. ఆ సమయంలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై ప్రభుత్వానికి విజిలెన్స్ నివేదిక అందింది. దాంతో ఈ వ్యవహారంపై ఏసీబీ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఆ కొద్ది రోజులకే సంజయ్‌పై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఈ కేసులో అరెస్టయిన సంజయ్.. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్న సంగతి తెలిసిందే.

# ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అక్రమ దందాలు

## ఏకకాలంలో ఇడి అధికారుల దాడులు

**అమరావతి,నవంబర్27(నినాదం):**మెడికల్ కాలేజీల్లో అవినీతి, అక్రమాలు భారీ ఎత్తున చోటు చేసుకుంటున్నట్లు కేంద్ర దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలపై ఈడీ అధికారులు గురువారం ఏకకాలంలో దాడులు నిర్వహించారు. గతంలో కొన్ని ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) పీజీ సీట్లు కేటాయింపులో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దాంతో ఇటీవల మెడికల్ కౌన్సిల్ సభ్యులతోపాటు మెడికల్ కాలేజీల ప్రతినిధులను సీబీఐ అధికారులు సుదీర్ఘంగా విచారించారు. అనంతరం తాజాగా ఈడీ అధికారులు ప్రత్యక్షంగా రంగంలోకి దిగి ఈ దాడులు నిర్వహించారు. మరో వైపు దేశవ్యాప్తంగా మెడికల్ కాలేజీల్లో సోదాలను ఈడీ అధికారులు చేపట్టారు. ఏపీ, తెలంగాణతో సహా 10 రాష్ట్రాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ తనిఖీల చేసే సమయంలో తాత్కాలిక ఏర్పాట్లతో మెడికల్ కాలేజీలు మాయ చేస్తున్నట్లు సీబీఐ తన సోదాల్లో గుర్తించింది. అలాగే ఎన్ఎంసీ ప్రమాణాలు పాటించకుండానే అనుమతులు పొందినట్లు ఈ సోదాల్లో కనుగొంది. దీంతో మెడికల్ కాలేజీలపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు.

# టీటీడీ జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం అరెస్ట్

**అమరావతి,నవంబర్27(నినాదం):** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) కె. సుబ్రహ్మణ్యంను గురువారం అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు కాంట్రాక్టర్లు, వ్యాపారులు అరెస్ట్ కాగా, టీటీడీకి చెందిన ఓ ఉన్నతాధికారిని అదుపులోకి తీసుకోవడం ఇదే తొలిసారి. ఈ అరెస్టుతో కేసులో మొత్తం నిందితుల సంఖ్య 10కి చేరింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన సిట్, కల్తీ నెయ్యి సరఫరాలో జీఎం సుబ్రహ్మణ్యం పాత్ర ఉందని గుర్తించింది. కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడటంతో పాటు, నాణ్యత లేని నెయ్యి సరఫరాకు ఆయన సహకరించారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. గతంలో నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను విచారించగా వెల్లడైన వివరాల ఆధారంగా సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అరెస్టు చేసిన అనంతరం సుబ్రహ్మణ్యంను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.

# దక్షిణ భారతావనిపై 'ఉచితాల వలయం' పెనుప్రభావం!

### ఆర్థిక భవిష్యత్తుకు ప్రమాదం?

(ప్రజలను సోమరిపోతులుగా మారుస్తున్న రాజకీయ హామీలపై తీవ్ర ఆందోళన కోట్లాది రూపాయల అప్పుల భారం... తగ్గుతున్న ఉత్పాదకతపై నిపుణుల హెచ్చరిక..ఉచితాలను నియంత్రించడంలో ఈసీ, కేంద్రం మధ్య సందిగ్ధత)

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి కీలక దక్షిణ భారత రాష్ట్రాలలో రాజకీయ పార్టీలు అమలు చేస్తున్న ఉచిత పథకాల సంస్కృతి ఇప్పుడు ఒక పెను సవాలుగా మారింది. ఈ భారీ సంక్షేమ హామీలు ప్రజలకు తక్షణ ఊరటనిస్తూ, పౌరుల జీవన ప్రమాణాలను కొంతవరకు మెరుగుపరుస్తున్నాయనే సామాజిక ప్రయోజనం ఒకవైపు కనిపిస్తుండగా, మరోవైపు రాష్ట్ర ఖజానాపై శాశ్వత రుణభారాన్ని మోపి, శ్రామిక వర్గాన్ని పని చేయడానికి విముఖత చూపే 'సోమరిపోతులుగా' తయారు చేస్తున్నాయనే తీవ్ర ఆర్థిక ఆందోళన వ్యక్తమవుతోంది. తమ హక్కుగా ప్రజలు వీటిని స్వాగతిస్తున్నప్పటికీ, ఆర్థిక క్రమశిక్షణను పాటించకుండా అధికారంలోకి రావడమే లక్ష్యంగా నాయకులు ఇస్తున్న అసంబద్ధమైన హామీలు, రాష్ట్రాల దీర్ఘకాలిక భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతున్నాయనే గందరగోళ పరిస్థితి నెలకొంది.

ఎడిటోరియల్

#### దక్షిణాన బలపడుతున్న 'రివర్స్ ట్యాక్స్' సంస్కృతి

ఎన్నికలు సమీపించినప్పుడల్లా రాజకీయ పార్టీలు 'ఉచిత హామీల'ను అస్త్రాలుగా ప్రయోగిస్తున్నాయి. తెలంగాణలో రైతుబంధు, ఉచిత విద్యుత్, కల్యాణలక్ష్మి వంటి నగదు బదిలీ పథకాలపై దృష్టి పెడితే, ఆంధ్రప్రదేశ్‌లో అమ్మఒడి, పెంచిన పింఛన్లు వంటి పథకాలు ప్రజల జీవనంలో కీలకంగా మారాయి. అదేవిధంగా కర్ణాటకలో గృహలక్ష్మి, శక్తి (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) వంటి పథకాలు అమలులోకి వచ్చాయి. ఈ పథకాలన్నీ కోట్లాది మంది ప్రజల ఓట్లను ప్రభావితం చేస్తున్నాయి. అయితే, ఆర్థిక నిపుణులు ఈ ధోరణిని 'రివర్స్ ట్యాక్స్'గా అభివర్ణిస్తున్నారు. అంటే, పన్ను చెల్లించే వారిపై మరింత భారం వేసి, తద్వారా వచ్చే ఆదాయాన్ని ఉత్పాదకత లేని రంగాలలోకి మళ్లించడం. ఈ ఉచితాల అమలు కోసం పాలక పక్షాలు తమ పార్టీ మేనిఫెస్టోలను అమలు చేయడంపై దృష్టి పెడుతున్నాయే తప్ప, వాటికి అవసరమైన నిధుల సమీకరణపై కానీ, రాష్ట్ర ఆర్థిక స్థిరత్వంపై కానీ సరైన ప్రణాళికలు రచించడం లేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

#### రాష్ట్ర ఖజానాపై పెరుగుతున్న రుణభారం

ఉచిత పథకాలు రాజకీయంగా లాభదాయకంగా ఉన్నప్పటికీ, ఆర్థికంగా ఇవి రాష్ట్ర ఖజానాకు శాపంగా మారుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు ఈ పథకాల అమలు కోసం చేస్తున్న ఖర్చుల వల్ల వాటి అప్పుల భారం ప్రతి సంవత్సరం గణనీయంగా పెరుగుతోంది. ఈ భారీ వ్యయాన్ని తట్టుకోవడానికి ప్రభుత్వాలు నిరంతరం అప్పులు చేయాల్సి వస్తోంది. ఈ అప్పుల భారం రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి లో అధిక శాతాన్ని ఆక్రమించుకోవడం వల్ల, రాష్ట్రాలు తమ ఆదాయంలో అధిక భాగాన్ని కేవలం అప్పులపై వడ్డీ చెల్లించడానికి మాత్రమే వినియోగిస్తున్నాయి. దీని ఫలితంగా, రోడ్లు, సాగునీరు, విద్యుత్ ప్రాజెక్టుల వంటి దీర్ఘకాలిక ఉత్పాదకతను పెంచే మౌలిక సదుపాయాల కల్పన కు నిధుల కొరత ఏర్పడుతోంది. ఈ ఆర్థిక బాధ్యతారాహిత్యం వల్లనే అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు జీతాలు, పెన్షన్లు సకాలంలో చెల్లించలేని గందరగోళ పరిస్థితి నెలకొంది. ఈ ధోరణి కొనసాగితే, భవిష్యత్ తరాలు కేవలం ఈ అప్పులను తీర్చడానికే పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు.

#### ఉపాధిపై ఉచితాల ప్రభావం..శ్రమ సంస్కృతికి పెను ప్రమాదం

ఉచితాల సంస్కృతి కేవలం ఆర్థిక వ్యవస్థకే కాకుండా, ప్రజల శ్రమ సంస్కృతికి కూడా పెను ప్రమాదంగా మారుతోంది. ఈ నేపథ్యంలోనే మద్రాస్ హైకోర్టు చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఉచిత పథకాల వల్ల తమిళ ప్రజలు బద్ధకస్తులుగా మారిపోయారని, ఈ కారణంగా స్థానిక పనులైన హోటళ్లు, సెలూన్‌లు, వ్యవసాయ పనుల కోసం కూడా ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను రప్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని హైకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. 'కొన్నాళ్లైతే అన్నం కూడా వండి తినిపిస్తారేమో' అంటూ నాయకుల హామీలను ధర్మాసనం ఎద్దేవా చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కూడా ఇలాంటి పరిస్థితే నెలకొంది. ఈ పథకాలతో తాత్కాలికంగా డబ్బు చేతికి రావడంతో, శారీరక శ్రమతో కూడిన పనులు చేయడానికి స్థానిక కార్మికులు ఆసక్తి చూపడం లేదు. దీనివల్ల స్థానిక ఉపాధి, ఉత్పాదకత దెబ్బతిని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వలస కార్మికులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

#### నిబంధనల కొరత, రాజకీయ ఆత్మవంచన

ఉచిత హామీలు ఇచ్చేటప్పుడు రాజకీయ పార్టీలు పాటించాల్సిన కఠిన నిబంధనలను ఎన్నికల సంఘం (ఈసీ) లేదా కేంద్ర ప్రభుత్వం రూపొందించడంలో విఫలమవడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణం. ఉచిత హామీల వల్ల ఓటర్లు ప్రభావితమవుతున్నందున, వీటిని అవినీతి వ్యవహారంగా పరిగణించాలని, నియంత్రణకు కఠిన నిబంధనలు రూపొందించాల్సిన అవసరం ఉందని మద్రాస్ హైకోర్టు వంటి న్యాయస్థానాలు కేంద్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించాయి. అయితే, ఈ ఉచితాలను నియంత్రించే బాధ్యత కేంద్రానిదా, లేక స్వతంత్ర సంస్థ అయిన ఈసీదా అనే అంశంపై స్పష్టత లేకపోవడం రాజకీయ పార్టీలకు వరంగా మారింది. అంతేకాకుండా, అధికారంలో లేని పార్టీలు ఉచితాలపై విమర్శలు చేస్తున్నప్పటికీ, తాము అధికారంలోకి రాగానే అంతకు మించిన ఉచిత పథకాలను అమలు చేస్తామని హామీ ఇవ్వడం రాజకీయ ఆత్మవంచనకు నిదర్శనంగా నిలుస్తోంది. మొత్తం మీద, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో అమలవుతున్న ఈ ఉచితాల సంస్కృతి ఆర్థికంగా, సామాజికంగా దీర్ఘకాలిక సమస్యలను సృష్టిస్తున్నందున, ఇటు ప్రజలు, అటు పాలకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన సమయం ఆసన్నమైంది.



వెంక గారి భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

# అంగారక గ్రహ స్వరూప స్వభావాల గుట్టు విప్పుతూ...

### 28 నవంబర్ "రెడ్ ప్లానెట్ దినోత్సవం" సందర్భంగా..

మినియన్ ఏండ్లుగా రాత్రిపూట ఆకాశంలో మెరుస్తున్న సౌర కుటుంబంలోని నాల్గవ గ్రహం అయిన అంగారకుడిని ఎర్రని రంగును మానవ నేత్రంతో చూస్తున్నాం, అబ్బురపడుతున్నాం. దీనికి ఉన్న రంగు కారణంగా అంగారక గ్రహాన్ని రెడ్ ప్లానెట్ అని పిలుస్తున్నాం. భూమి వాతావరణం కారణంగా నీలి రంగులో కనిపిస్తే, అంగారక గ్రహం ఉపరితలంపై ఫెర్రిక్ ఆక్సైడ్ ఉండడంతో ఎర్రటి రంగు కనిపిస్తున్నది. రోమన్ యుద్ధ దేవుడి పేరు మీద ఉన్న మార్స్, సౌర కుటుంబంలో ఉన్న 4వ అతి పెద్ద గ్రహంగా, భూమిని పోలి ఉంటుంది. అనేక దేశాలు అంతరిక్ష నౌకలను అంగారకుడి వద్దకు పంపించి అన్వేషణలు కొనసాగిస్తూ, 2030 నాటికి మానవులను సహితం పంపేందుకు ప్రయత్నాలు జోరుగా జరుగుతున్నాయి. భూమికి 34 మిలియన్ల మైళ్ల దూరంలో ఉన్న అంగారకుడి ఉపరితలంపై -191 నుంచి -80 డిగ్రీల ఫారన్‌హీట్ ఉష్ణోగ్రత నమోదు అవుతూ, ఆ వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది.

#### అంగారకుడి అన్వేషణలకు పునాది వేసిన మారినర్ 4 మిషన్:

3-4 బిలియన్ ఏండ్ల క్రితం ఏర్పడిన అంగారక (మార్స్) గ్రహం పట్ల పూర్తి శాస్త్రీయా అవగాహన కలిపించడానికి ప్రతి ఏట 28 నవంబర్ రోజు "ఎర్రటి గ్రహ దినోత్సవం (రెడ్ ప్లానెట్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. 28 నవంబర్ 1964 రోజు అంగారక గ్రహం వైపు నాసా ప్రయోగించిన అంతరిక్ష నౌక "మారినర్ 4 మిషన్"కు గుర్తుగా ప్రతి ఏట 28 నవంబర్ రోజు రెడ్ ప్లానెట్ డే జరుపుకుంటున్నాం. ఈ నౌక 14 జూలై 1965న అంగారక గ్రహానికి 985 కిమీ సమీపానికి చేరుకుంది. ఈ ప్రయోగం ద్వారా అంగారక గ్రహం సమీపం నుంచి 22 క్లోజప్ ఫోటోలు తీయడం, ముఖ్యమైన వివరాలను పంపించడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు అనేక అన్వేషణాత్మక మిషన్లు అంగారక గ్రహానికి పంపడం, విషయ సేకరణ చేయడం కొనసాగుతున్నది. ప్రస్తుతం అంగారక గ్రహం చుట్టు ఐదు అంతరిక్ష నౌకలు భ్రమిస్తున్నాయి, రెండు నౌకలు ఉపరితలంపై ఉన్నాయి. ఈ నౌకల నుంచి అమూల్యమైన సమాచారం అందుతోంది. భూమి పరిమాణంలో సగం మాత్రమే ఉన్న అంగారక గ్రహంపై అత్యంత ఎత్తైన పర్వతం ఉన్నట్లు తేలింది.

భారతదేశ ఇస్రో కూడా మంగళ్యాన్-1 అంతరిక్ష మిషన్‌ను ప్రయోగించడం జరిగింది. రెడ్ ప్లానెట్ డే వేదికగా పలు అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించిన ఫిలిమ్‌లు చూడడం, రాత్రి వేళల్లో రెడ్ ప్లానెట్‌ను చూసి ఆనందించడం, వీడియోలు వీక్షించడం, విద్యార్థులు సౌర కుటుంబ నమూనాలను తయారు చేయడం, అంతరిక్ష నౌక మారినర్ 4 మిషన్ పట్ల అవగాహన పొందడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. నవ గ్రహాల్లో ఒకటైన భూమిపై నివసిస్తున్న నరుడు ఇతర గ్రహాలపై చేరుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు, కొంత వరకు సఫలీకృతం అవుతున్నాడు. అంగారకుడి ఆత్మను శోధించి,



మానవ ఆవాసానికి అనువైన మరో గ్రాహంగా అంగారకుడిపై కాలు మోపుదాం, అద్భుత అంతరిక్ష ఆవిష్కరణలకు పునాదులు వేద్దాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# పీడిత జన బాంధవుడు జ్యోతిరావు ఫూలే

### నవంబర్ 28 ఫూలే వర్ధంతి

**భారత జాతిపిత మోహన్ దాస్ గాంధీ కన్నా ముందే "మహాత్మునిగా"" భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ చే, """గురువుగా" భావింప బడి, ప్రకటింప బడి, జన నీరాజనాలు అందుకున్న జ్యోతిరావు ఫూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం, నిరంతరం అననుకూల పరిస్థితులలో పోరాటాలు చేసి సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి, పలు సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మహనీయుడు ఫూలే. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా, సంస్కరణవాదిగా, సాంఘిక సేవా తత్పరునిగా, బాలికా విద్య ప్రోత్సాహకునిగా, మహిళా హక్కుల పరిరక్షకునిగా, కార్మిక పక్షపాతిగా, దీన జన బాంధవునిగా, లింగ వివక్షకు వ్యతిరేకిగా అణగదొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు ఫూలే.**



1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర ( బ్రిటిష్ ఇండియా)లో జన్మించిన ఫూలే. తండ్రి గోవిందరావు పీష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి ఫూలే అని పేరు వచ్చింది. చిన్నతనంలో చదువు మానేసి, తిరిగి పుణేలో 1941లో క్రైస్తవ ముస్లిం మిత్రుల సహకారంతో , స్కాటిష్ మిషన్ లో చేరి విద్యాభ్యాసం కొనసాగించారు. పుస్తకపఠనం పై మక్కువ ఎక్కువ చూపారు. చదువుకునే సమయాన 1948లో బ్రాహ్మణ స్నేహితుని వివాహానికి హాజరైన సందర్భంగా బిసి "మాలి" కులానికి చెందిన ఫూలే కుల వివక్ష కు లోనై తీవ్ర మానసిక వ్యథ చెందారు. సదాశివ బిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణ మిత్ర పరిచయం, సాన్నిహిత్యం, "థా మస్" రచన మానవ హక్కుల ప్రభావం, ఆయనపై ఎంతగానో ప్రభావం చూపింది. కులం, వర్గం, ప్రాంతం, లింగాది, వివక్షతలకు అవిద్యే కారణమని భావించి, తన భార్య సావిత్రిని బడికి పంపా రాయన. 1848 ఆగస్టులో బాలికల పాఠశాలను 51ь52 లో మరో రెండు పాఠశాలలను ఆదర్శ దంపతులు స్థాపించారు. 1853లో దేశంలోనే మొదటిదిగా ఫూలే వితంతువుల అనాథ శిశువుల కోసం సేవా సదనం స్థాపించారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు. 1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. 1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు. బాల హత్య ప్రతిబంధక్ గృహలో జన్మించిన బ్రాహ్మణ వితంతు కుమారున్ని 1872 లో దత్తత స్వీకరించారు. తాను అనుభవించిన కుల వివక్ష ఇతరులకు అనుభవానికి రాకూడదని ఆకాంక్షించారు. సహ ధర్మ చారిణి సావిత్రి తో కలిసి 40 ఏళ్ల పాటు నిర్వహించిన సామాజిక ఉద్యమాలు, ఫూలే దంపతులకు పేద జనోద్ధారకులుగా సమాజంలో గుర్తింపు తెచ్చాయి. ఎక్కడ అన్యాయం, వివక్ష చోటు చేసుకుంటే, అక్కడ ఉద్యమం నడిపారు. అణగారిన వర్గాలకే కాదు, బాధితులైన అగ్రకుల వితంతు పునర్వివాహాలకు విశేష కృషి సలిపారు. బ్రాహ్మణ వితంతువులకు శిరో ముండనాలు చేయమని క్షురకులచే సమ్మెలు చేయించారు. 1871 లో సత్యశోధన పక్షాన దీనబంధు పత్రిక నడిపాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించాడు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని ఫూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. బొంబాయి నిర్మాణానికి తెలంగాణ నుండి వలస వెళ్ళి ఎదిగిన మున్నూరుకాపులే అధికం. బొంబాయిలో సత్యశోధక్ సమాజ్ శాఖ పుట్టింది సయాజీ నాగు మున్నూరుకాపు ఇంటిలోనే. ఫూలే సామాజిక సంస్కరణోద్యమానికి తుదిశ్వాస వరకు చేదోడువాదోడై నిలిచిన జాయా కారాడీ లింగు తెలంగాణం కన్న మున్నూరు కాపు బిడ్డ. కారాడి లింగు తండ్రి జాయా ఎల్లప్పలింగు ముంబైలో భవన నిర్మాణ కాంట్రాక్టరు. ఫూలే కొంతకాలం భవన నిర్మాణ కాంట్రాక్టరుగా పనిచేశారు. అప్పుడే ఆయనకు ముంబై తెలుగు ప్రజల పితామహునిగా ప్రసిద్ధులైన కాంట్రాక్టరు రామయ్య వెంకయ్య అయ్యవారితో పరిచయమైంది. వెంకయ్య ఫూలేను ముంబైకి ఆహ్వానించి, తోటి కాంట్రాక్టర్లతో కలిసి సత్యశోధక సమాజాన్ని విస్తరింపజేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్దిక సహాయాలను అందించారు. సత్యశోధక సమాజానికి తెలుగువారి విరాళాలే ప్రధాన ఆర్థిక వనరుగా ఉండేవి. వెంకయ్య ఇల్లే అనాథ బాలల ఆశ్రమంగా ఉండేది. వారిని గొప్ప విద్యా వంతులుగా, సత్యశోధకులుగా చేసిన ఘనత వెంకయ్యదే. ఫూలే ప్రసిద్ధ గ్రంథం

"గులాంగిరి" పుస్తక ప్రచురణ 1873లో వెంకయ్యనే ప్రచురించారు. 1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. 83 లో కల్టివేటర్ విప్ కార్డ్ ( సేద్య గాడిపై చర్నాకోల) ముప్పై మూడు వ్యాసాల పుస్తకాన్ని సార్వజనిక సత్య ధర్మ పేరున ప్రచురించారు. బ్రాహ్మణేతరులచే జరిపించిన కులాంతర వివాహాలు చెల్లవని బ్రాహ్మణులు తీర్మానాలు చేస్తే, సత్యశోధన మండలి ద్వారా కోర్టుకు వెళ్లారు. 1990లో కోర్టు ఫూలే వాదనను సమర్థించింది. తద్వారా ఫూలే అమితానందం చెందారు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల "సార్వజనిక్ సత్యధర్మ" పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించాడు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ ఫూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. ఫూలేకు కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి. అనారోగ్యానికి గురై పడకకే పరిమితం అయిన సమయాన, తాను మృతి చెందాక, ఎవరు ఏ బాధ్యతలు స్వీకరించాలో వివరించి సామాజిక ఉద్యమాలు, విస్తరింపచేసి, ప్రగతి మార్గంలో ప్రజలను తీసుకెళ్లాలని నొక్కి చెప్పి, తన ఆదర్శాలను కొనసాగించాలని హితవు పలికి 63వ ఏట 1890 నవంబర్ 28న గురువారం రాత్రి ప్రార్థనా గీతాల మధ్య దీర్ఘ నిద్రకు మహాత్మ ఫూలే ఉపక్రమించారు. భారతావనిలో గొప్ప సాంఘిక సంస్కర్తగా ఆచంద్ర తారార్కం మహాత్మ ఫూలే మిగిలి పోనున్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494



# నేలకొరిగిన మల్లన్న..



**భూమి కోసము భుక్తి కోసము పేద ప్రజల విముక్తి కోసము పోరుబాట పట్టిన రాణాపూర్ పోరు బిడ్డ ఏగోలపు మల్లన్న.. విప్లవాన్ని తుది శ్వాస వరకూ వీడలేదు.. అప్పటి అగ్రనేత, రాణాపూర్ బిడ్డ అయిన బయ్యపు దేవేందర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని అడవి బాట పట్టిన మల్లన్న ఏడాది క్రితం తెలంగాణ సరిహద్దు ములుగు జిల్లాలో జరిగిన చెల్పలఎన్ కౌంటర్ లో నేలకొరిగిన విషయం తెలిసిందే.. ఏగోలపు మల్లన్న అలియాస్ మధు అలియాస్ కమలకర్ బయ్యపు దేవేందర్ రెడ్డి అలియాస్ దేవన్న ఆశయ బాటలో నడిచినారు.**

### దేవేందర్ రెడ్డి స్ఫూర్తితో విప్లవం వైపు..

### ఏడాది క్రితం ఎన్ కౌంటర్లో మృతి.. నేడు ఏగోలపు ప్రథమ వర్ధంతి

40 ఏళ్ల క్రితం వరకు పెద్దపల్లి జిల్లాలో పీపుల్స్ వార్ ప్రాబల్యం అధికంగా ఉండేది. రాజహింసకు వ్యతిరేకంగా, దొర,భూస్వాముల ఆగడాలను ఎదుర్కొనేందుకు సాగుతున్న పోరాటంలో జగిత్యాల జైత్రయాత్ర కీలక మలుపుగా మారింది. అప్పటి పెద్దపల్లి తాలుక లో అగ్రనేతగా రాణపూర్ గ్రామానికి చెందిన బయ్యాపు దేవేందర్ రెడ్డి అప్పటి పీపుల్స్ వార్ పార్టీలో కీలక నాయకుడిగా కొనసాగుతున్నారు. సమ సమాజ స్థాపన కోసం, పీడి తాడిత ప్రజల విముక్తి కోసం దేవేందర్ రెడ్డి ఉద్యమాన్ని నడిపించారు. ఆయన పోరాటం ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పక్క జిల్లా లో సైతం ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. రాణపూర్ గ్రామానికి చెందిన మడిపల్లి కనుకయ్య, మడిపల్లి కనుకక్క,మడిపల్లి, నరసయ్య,ఆరుముల శంకర్, బోదసు సదానందం,మేకల భూమయ్యలతో పాటు ఏగోలపు మల్లన్న పోరు బాట పట్టారు. రాణ పూర్ అమరులను దేవేందర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకోని విప్లవ బాట పట్టిన ఏగోలపు మల్లన్న, నిత్యం నిర్బంధం పెరిగిన మరణించే వరకు పోరు బాట వదిలి పెట్టలేదు.

1982లో ఆయన ఎన్ కౌంటర్ సమయంలో బాల్య దశలోనే ఉన్నారు. పెద్దపల్లి ప్రాంతంలో అణచివేత, దోపిడీ, నిర్భంధం కళ్లారా చూసిన మల్లన్న తాను కూడా అడవి బాట పట్టారు. తెలంగాణ నుండి ఛతీస్ ఘడ్ ప్రాంతం పీపుల్స్ వార్, ప్రస్తుతం మావోయిస్టు పార్టీలో అంచలంచలుగా అగ్రనేతగా ఎదిగారు. గెరిల్లా యుద్ధ రంగంలో వారి పేరు పార్టీలో ఉన్నత నాయకుడిగా ఏదిగినారు.

#### విష ప్రయోగంతో మరణించినారు.


బిజెపి అధికారం చేపట్టి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, హొమ్ శాఖ మంత్రి అమిష ఆధ్వర్యంలో మావోయిస్టులను తుద ముట్టడించాలనే కుట్రలో భాగంగానే. కగార్ ఆపరేషన్ ఏర్పాటు తో మావోయిస్టుల ఏరివేత చేపట్టి ఆపరేషన్ కగార్ పేర, డ్రోన్లతో సర్వేలు నిర్వహించి, డ్రోన్ల ధ్వారా నిఘా పెట్టి, మావోయిస్టు కదలిక వైపు రసాయన స్ప్రే చేపట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమం లోనే భాగంగా డ్రోన్లతో, డి.ఆర్.జి ల సమాచారంతో? సెకరించి సెల్టర్ ఇచ్చిన వారితో అన్నంలో మత్తు, విషం కల్పి చంపి? ఎన్కౌంటర్ లో మరణించినట్లు ప్రకటించినట్టు ప్రచారం జరిగింది.? గత ఏడాది డిసెంబర్లో ములుగు జిల్లాలో జరిగిన సల్పలా ఎన్కౌంటర్లో మల్లన్న సహా 16 మంది మావోయిస్టు దళ సభ్యులు హతమయ్యారు. మల్లన్న విప్లవ పోరాటంలో అమరుడు కావడంతో రాణపూర్ గ్రామం మరోసారి కన్నీరు పెట్టింది. దేవేందర్ రెడ్డి స్ఫూర్తితో ఉద్యమ బాట పట్టిన ఏగో లపు మల్లన్న జ్ఞాపకాలను ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా, కుటుంబికులు, స్నేహితులు, బంధువులు, మిత్రులు మరోసారి గుర్తు చేసుకొనున్నారు...

బాలసాని రాజయ్య
సీనియర్ జర్నలిస్ట్, 9866102315
పెద్దపల్లి

## అతిగా యాంటీబయాటిక్స్

# వాడుతున్నారా!

**ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో కొందరు ఇష్టారాజ్యంగా యాంటీబయాటిక్స్ వాడుతుంటారు.. అలాంటి వారికి వైద్యులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.యాంటీబయాటిక్ మందులు వేసినా కూడా సూక్ష్మజీవులు చనిపోవడానికి బదులు ఇంకా పెరుగుతూనే ఉండే పరిస్థితిని యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) అంటారు. దీని గురించి ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రికి చెందిన ఇన్ఫెక్షన్ నియంత్రణ నిపుణురాలు, కన్సల్టెంట్ మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ ఆర్సీ బిలోరియా ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.**



*ప్రపంచ ఏఎంఆర్ అవగాహన వారోత్సవాన్ని (వావ్) ప్రపంచవ్యాప్తంగా ప్రతి యేటా నవంబర్ 18 నుంచి 24 వరకు జరుపుకుంటారు. ఈ సంవత్సరం థీమ్ "ఇప్పుడే స్పందించండి: మన వర్తమానాన్ని రక్షించి, భవిష్యత్తును కాపాడుకోండి".. ఈ థీమ్ ఏఎంఆర్‌ను ఎదుర్కొనేందుకు ధైర్యవంతమైన, సమన్వయపూర్వక, విభాగాల వ్యాప్తంగా చర్యల అవసరాన్ని చెబుతోంది. ఏఎంఆర్ అనేది ఇప్పటికే మన ఆరోగ్యం, ఆహార వ్యవస్థలు, పరిసరాలు, ఆర్థిక వ్యవస్థలపై ప్రభావం చూపుతున్న ఒక ప్రపంచవ్యాప్త ముప్పు..యాంటీబయాటిక్స్ అనేవి ప్రాణాధార మందులు. కానీ, అవి ఇన్ఫెక్షన్ కలగజేసే సూక్ష్మజీవుల మీద పనిచేస్తేనే ప్రాణాలను కాపాడతాయి.*



యాంటీబయాటిక్స్ మందులు సమర్థంగా ఇన్ఫెక్షన్లను నియంత్రించలేకపోతే ప్రాణాధార చికిత్సలైన క్యాన్సర్ చికిత్స, అవయవ మార్పిడి లాంటి వాటిపై ఏఎంఆర్ ప్రభావం చూపుతుంది.యాంటీబయాటిక్స్ మందులను చెప్పిన డోస్ కంటే తక్కువ కాలం వాడడం, లేదా తగిన డోసేజీలో వాడకపోవడం, ఒక వ్యాధికి సరిపడని మందు వాడడం లాంటివే వాటిని సరిగా వాడకపోవడం అవుతుంది. వైద్యులు చెప్పినట్లే వీటిని వాడాలి. మీ సమస్యకు వైద్యులు యాంటీబయాటిక్స్ రాయకపోతే, అవి కావాలని వారిపై ఒత్తిడి చేయకూడదు. వేరేవారికి రాసిన మందులు వాడడం వల్ల మీకు నయమైపోతుందని అనుకోకూడదు. మీ అవసరాలకు తగిన మందులను సరైన డోసులోనే తీసుకోవాలి. మన దేశంలో నేరుగా దుకాణాలకు వెళ్లి ఏదిపడితే ఆ యాంటీబయాటిక్ కొనుక్కునే అవకాశం ఉండడం కూడా వీటి దుర్వినియోగానికి కారణం అవుతోందని మైక్రోబయాలజిస్ట్ డాక్టర్ ఆర్సీ బిలోరియా తెలిపారు.కొత్త యాంటీబయాటిక్స్ తయారీ చాలా సమస్యాత్మకం, ఖర్చుతో కూడుకున్నది. మార్కెట్లోకి రావడానికి చాలా సమయం పడుతుంది. దీనివల్ల కొత్త యాంటీబయాటిక్స్ తగ్గుతున్నాయి. అందుకని ఉన్నవాటినే జాగ్రత్తగా కాపాడుకోవాలి.చాలావరకు టీకాలు బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను నిరోధిస్తాయి. కాబట్టి ఏఎంఆర్ సమస్య పరిష్కారానికి పిల్లలు, పెద్దలు, వృద్ధులందరూ టీకాలు తీసుకోవడం చాలా ముఖ్యం.. ఎవరికైనా ఇన్ఫెక్షన్ రాకపోతే యాంటీబయాటిక్స్ వాడాల్సిన అవసరమే ఉండదు.ఏఎంఆర్ నిరోధానికి ఈ కింది పద్ధతుల ద్వారా కృషిచేయవచ్చు.. ఎలాగంటే..మీ వైద్యులు సూచించకపోతే యాంటీబయాటిక్స్ కావాలని ఒత్తిడిచేయకండి.మందుల దుకాణం నుంచి యాంటీబయాటిక్స్ కొనాలంటే వైద్యుల ప్రిస్క్రిప్షన్‌తోనే వెళ్లండి. నేరుగా వెళ్లి కొనకండి.యాంటీబయాటిక్స్ వాడడానికి ఎప్పుడూ వైద్యుల సలహా పాటించండి. వాడాల్సినంత కాలం వాడాలి తప్ప మధ్యలో ఆపకూడదు.మిగిలిపోయిన యాంటీబయాటిక్స్ వాడద్దు, ఎవరికీ ఇవ్వద్దు.రోజూ చేతులు కడుక్కోవడం, ఆహారాన్ని శుభ్రంగా వండడం, అనారోగ్య బాధితులకు దగ్గరగా ఉండకపోవడం, దగ్గువచ్చినప్పుడు నోరు చేత్తో మూసుకోవడం, ఎప్పటికప్పుడు టీకాలు వేసుకోవడం ద్వారా ఇన్ఫెక్షన్లను నియంత్రించండి.వైద్యులు సరైన యాంటీబయాటిక్, సరైన డోసులో, సరైన కాలం పాటు, సరైన సమయంలో ఇవ్వాలి. వీలైనంత తక్కువకాలం పాటు యాంటీబయాటిక్స్ వాడడమే సరైన వ్యూహం. ఇన్ఫెక్షన్లకు సరైన చికిత్స చేయడం వల్ల యాంటీబయాటిక్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలు తగ్గుతాయి, యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ రాదని మైక్రోబయాలజిస్ట్ తెలిపారు.

### పసుపు నీళ్లలో చియా సీడ్స్ కలిపి తాగితే

## ఏమౌతుందో తెలుసా..?



పసుపులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇంఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. అలాగే చియా సీడ్స్‌లో ప్రోటీన్, ఫైబర్, ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ సమృద్ధిగా ఉంటాయి.పసుపు నీళ్లలో చియా సీడ్స్ వేసుకుని తాగడం వల్ల శరీరం క్లీన్ అవుతుంది. తద్వారా కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. లివర్ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ఈ రెండూ ఆరోగ్యానికి మంచివే. పసుపు నీళ్లలో చియా సీడ్స్ వేసుకుని తాగడం వల్ల చర్మం నుంచి విషపదార్థాలు తొలగిపోతాయి. తద్వారా యవ్వనంగా కనిపించొచ్చు. చియా సీడ్స్ జీర్ణక్రియను మెరుగుపరచడానికి హెల్ప్ చేస్తాయి. పసుపులోని గుణాలు పేగులను శుభ్రం చేస్తాయి. ఈ రెండూ కలిపి తాగితే కడుపు ఉబ్బరం, గ్యాస్, యాసిడ్ రిఫ్లెక్స్, మలబద్ధకం వంటి సమస్యలు తొలగిపోతాయి..పసుపు నీళ్లలో చియా సీడ్స్ వేసుకుని తాగడం వల్ల కడుపు నిండిన ఫీలింగ్ కలుగుతుంది. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. బరువు తగ్గాలనుకునే వారు ఈ నీళ్లు తాగడం మంచిది. పసుపు నీళ్లలో చియా సీడ్స్ వేసుకుని తాగితే ఎనర్జీ లెవెల్స్ పెరుగుతాయి. తద్వారా అలసట తగ్గుతుంది. రోజంతా ఉల్లాసంగా ఉండొచ్చు. చియా సీడ్స్ గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిలో ఉండే ఫ్యాటీ ఆమ్లాలు గుండె సమస్యలు రాకుండా చూసుకుంటాయి. చియా సీడ్స్‌లో ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ తగ్గించే గుణాలు ఉంటాయి.పసుపు నీళ్లల్లో ఈ గింజలు వేసుకుని తాగితే కొలెస్ట్రాల్ నియంత్రణ సాధ్యమవుతుంది. పసుపు, చియా సీడ్స్‌లోని గుణాలు కిడ్నీలను డీటాక్స్ చేయడంలో సహాయపడతాయి. తద్వారా కిడ్నీ సంబంధ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు.

### అంజీర్‌ను ఇలా తింటే

## జీర్ణ సమస్యలు పరార్..



అంజీర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఫైబర్, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. అంజీర్ తినడం వల్ల జీర్ణ సమస్యలు తగ్గుతాయి. బీపీ అదుపులో ఉంటుంది.ఉదయాన్నే నానబెట్టిన 2 అంజీర్ పండ్లు తినండి. నానబెట్టిన అంజీర్ తింటే ఫైబర్ బాగా అందుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. మలబద్ధకం రాదు. అంజీర్‌ను ముక్కలుగా కట్ చేసి ఓట్స్‌లో కలిపి తీసుకోవాలి. ఇందులో వాల్‌నట్స్ కూడా యాడ్ చేసుకోవచ్చు. వీటిలోని ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. పండ్ల సలాడ్స్‌లో కూడా అంజీర్‌ను యాడ్ చేసుకోవచ్చు. ఫ్రూట్ సలాడ్‌లో ఆలివ్ ఆయిల్, నిమ్మరసం, విత్తనాలు కలిపి తింటే రుచితో పాటు ఆరోగ్యం లభిస్తుంది. పెరుగుతో పాటు రెండు తాజా అంజీర్ పండ్లను కలిపి తింటే రుచిగా ఉంటుంది. అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. వేయించిన శనగలు, బాదంతో పాటు కొన్ని అంజీర్ ముక్కల్ని కూడా వేసి తినొచ్చు. వీటిని తినడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. అనేక ప్రయోజనాలు పొందవచ్చు.హోల్ గ్రెయిన్ టోస్ట్‌ని అంజీర్, పెరుగుతో కలిపి తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ కరుగుతుంది. గుండె ఆరోగ్యంగా మారుతుంది. అంజీర్‌ను సిరప్ రూపంలో కూడా తీసుకోవచ్చు.

### అరటి పండు, స్ట్రాబెర్రీ కలిపి

## ఇలా తిన్నారంటే.. డబుల్ స్టామినా

అరటి,స్ట్రాబెర్రీ ..ఈ రెండు మంచి డైట్ ఫుడ్..ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఈ రెండు పండ్లలో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, మాంగనీస్, ప్రోటీన్ , ఫైబర్ తో సహా శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా నిండి ఉంటాయి. అయితే స్ట్రాబెర్రీ-



బనానాలను విడి విడిగా కాకుండా కలిపి ఇప్పుడు చెప్పబోయే విధంగా తీసుకుంటే వండల్ ఫుల్ హెల్త్ బెనిఫిట్స్‌ను తమ సొంతం చేసుకోవచ్చు. ముఖ్యంగా మహిళలకు మంచి బెనిఫిట్స్ ఉన్నాయని అంటున్నారు. వీటిని కలిపి ఎలా తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం..

ముందుగా ఒక అరటి పండు, ఒక స్ట్రాబెర్రీ పండు తీసుకుని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇప్పుడు బ్లెండర్ తీసుకుని అందులో కట్ చేసి పెట్టుకున్న స్ట్రాబెర్రీ ముక్కలు, అరటి పండు ముక్కలు, ఒకటిన్నర గ్లాస్ ఫ్యాట్ లెస్ మిల్క్, మూడు గింజ తొలగించిన ఖర్జూరాలు, వన్ టేబుల్ స్పూన్ పెరుగు, రెండు టేబుల్ స్పూన్ల తేనె వేసుకుని మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఆ తర్వాత ఇందులో అర స్పూన్ అవిసె గింజల పొడి, వన్ టేబుల్ స్పూన్ బాదం పలుకులు, సన్నగా తరిగిన స్ట్రాబెర్రీ, బనానా ముక్కలను వేసి కలిపితే స్మూతీ అవుతుంది.ఈ హెల్తీ స్మూతీని వారంలో మూడు, నాలుగు సార్లు తీసుకుంటే, మెమరీ పవర్ పెరుగుతుంది. హార్ట్ స్ట్రోక్ వచ్చే రిస్క్ తగ్గుతుంది. ఒత్తిడి, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు తగ్గుముఖం పడతాయి. ఇమ్యూనిటీ సిస్టమ్ బూస్ట్ అవుతుంది. పొట్టలో అల్సర్ నుంచి విముక్తి లభిస్తుంది. నీరసం, అలసట వంటివి దరి దాపుల్లోకి రాకుండా ఉంటాయి.అలాగే జీర్ణ వ్యవస్థ పని తీరు సైతం మెరుగుపడుతుంది.. గర్భంతో ఉన్న మహిళలకు ఇది మంచిది.బిడ్డ ఎదుగుదలకు కావలసిన అన్నీ ఇందులో ఉన్నాయి.స్ట్రాబెర్రీ ల వల్ల రక్తం వృద్ధి చెందుతుంది.. స్మూతీ లా కాకున్నా అలానే తీసుకున్నా మంచి ఫలితాలు ఉన్నాయి.

### కారు, గృహ రుణాలు

## మళ్లీ చౌకగా మారనున్నాయా?

### ఆర్బీఐ గవర్నర్ చెప్పిందేమిటి?



బ్యాంకింగ్ రంగంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పటికప్పుడు కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. అయితే కొత్త రుణం తీసుకోవాలనుకుంటున్న వారికి లేదా గృహ, కారు లేదా వ్యక్తిగత రుణాలపై ఈఎంఐలు కొనసాగుతున్న వారికి శుభవార్త అందనున్నట్లు తెలుస్తోంది.ఈ సంవత్సరం చివరి నాటికి ఆర్బీఐ మరో రెపో రేటు తగ్గింపును జారీ చేయవచ్చని తెలుస్తోంది. దీనీ వలన ఈఎంఐ తగ్గింపులు జరిగే అవకాశం ఉంది. ప్రస్తుత ఆర్థిక సూచికలు రెపో రేటు తగ్గింపుకు అవకాశం ఉందని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సూచించారు. దీనిపై తుది నిర్ణయం ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) సమావేశంలో తీసుకుంటా మని ఆయన అన్నారు. డిసెంబర్ 3 నుండి 5 వరకు ఎంపిసి సమావేశం జరగడానికి ముందే ప్రకటన వెలువడింది.అక్టోబర్ సమావేశంలోనే రేట్ల కోతలు సాధ్యమని సూచించామని, రాబోయే సమావేశంలో ముఖ్యమైన ప్రకటనలు రావచ్చని మల్హోత్రా వివరించారు. ఆగస్టు, అక్టోబర్‌లలో రెపో రేటు 5.5 శాతం వద్ద స్థిరంగా ఉంచినప్పటికీ, ఫిబ్రవరి-జూన్ మధ్య ఎంపీసీ రేట్లను సుమారు 100 బేసిస్ పాయింట్లు తగ్గించడం గమనించవచ్చు.డిసెంబర్‌లో 25 బేసిస్ పాయింట్ల వరకు రేటు తగ్గింపు ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నా రు. ఈ తగ్గింపు వెనుక ప్రధాన కారణం వినియోగదారుల ధరల సూచిక ద్రవ్యో ల్బణం అక్టోబర్‌లో రికార్డు స్థాయిలో 0.25 శాతానికి పడిపోవడమే. సెప్టెంబర్‌లో ఇది 1.44 శాతంగా ఉంది. గణనీయమైన రెపో రేటు తగ్గింపు గురించి గవర్నర్ మాట్లా డుతూ.. కేంద్ర బ్యాంకు ప్రాథమిక లక్ష్యం ధర స్థిరత్వం, ద్వితీయ లక్ష్యం వృద్ధికి మద్దతు ఇవ్వడం అని పేర్కొన్నారు. అందువల్ల బ్యాంకు దూకుడుగా లేదా పూర్తిగా రక్షణాత్మక వైఖరిని అవలంబిం చదు.రూపాయి విలువ క్రమంగా పడిపోవడం గురించి సంజయ్ మల్హోత్రాను అడిగినప్పుడు అందుకు సమాధానం ఇచ్చారు. చారిత్రాత్మకంగా ప్రతి సంవత్సరం రూపాయి విలువ దాదాపు మూడు నుండి మూడున్నర శాతం తగ్గిందని ఆయన వివరించారు. మారకపు రేటులో ఆకస్మిక లేదా పదునైన మార్పులు ఆర్థిక అస్థిరతను సృష్టించకుండా, రూపాయి హెచ్చుతగ్గులను వీలైనంత సజావుగా, నియంత్రణలో ఉంచడమే ఆర్‌బిఐ లక్ష్యం అని ఆయన అన్నారు.




### మారుతి సుజుకి నుంచి

## మొదటి ఎలక్ట్రిక్ కారు

భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ గత కొన్ని సంవత్సరాలుగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. పెట్రోల్ లేదా డీజిల్ మాత్రమే కాకుండా ఎలక్ట్రిక్ వాహనాలను కొనడానికి ఇప్పుడు ప్రజలు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.మార్కెట్లో చాలా ఎలక్ట్రిక్ వాహనాలు రాగా, ఇప్పుడు భారతదేశపు అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి తన మొదటి ఎలక్ట్రిక్ వాహనాన్ని విడుదల చేయనుంది. దీనికి మారుతి సుజుకి eVitara అని పేరు పెట్టారు. eVitara డిసెంబర్ 2, 2025న ప్రారంభించనుంది.మారుతి సుజుకి అధికారి కంగా ఈ-విటారాను డిసెంబర్ 2, 2025న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే టాటా, మహీం ద్రా, వంటి కంపెనీలు ఇప్పటికే వివిధ రకాల ఎలక్ట్రిక్ వాహనాలను విక్రయిస్తుండగా, మారుతి ఇంకా విభాగంలోకి ప్రవేశించాయి. ఇప్పుడు మారుతి ప్రవేశించనుంది. 2030 నాటికి భారతదేశంలో 50% మార్కెట్ వాటాను సాధించా లని లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం మారుతి




దాదాపు రూ.70,000 కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఎనిమిది కొత్త హైబ్రిడ్ మోడళ్లను విడుదల చేస్తో ంది. మారుతి ముందు భాగంలో 3-పాయింట్ మ్యాట్రిక్స్ హెడ్‌ల్యాంప్‌లు, క్లోజ్డ్ గ్రిల్ ఉన్నాయి. ఇది దీనికి ఆధునిక ఎలక్ట్రిక్ లుక్‌ను ఇస్తుంది. ఈ డిజైన్ యువత, కుటుంబాలు, ఈవీ ఔత్సాహికులను ఆకర్షిస్తుంది. క్యాబిన్ ఇప్పటివరకు మారుతి కారు లో అత్యంత ప్రీమియం కారు. ఇది డ్యూయల్ డిజిటల్ స్క్రీన్ సెటప్ (ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ కోసం ఒకటి, ఇన్ఫోటైన్‌మెంట్ కోసం పెద్ద టచ్‌స్క్రీన్) కలిగి ఉంది. ఫ్లోటింగ్ సెంటర్ కన్సోల్ దీనికి హైటె క్ అనుభూతిని ఇస్తుంది.

## జైపూర్ కృత్రిమ కాలు సృష్టికర్త సేథీ

### ప్రమోద్ కరణ్ సేథీ జయంతి



తెలుగు చలన చిత్ర రంగంలో ఒక మరుపురాని అద్భుత చిత్రరాజం మయూరి. ఆ రోజుల్లో ఆ సినిమా ఒక సంచలనం. సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వంలో ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై రామోజీరావు నిర్మించగా, 1985లో విడుదల చేసిన చిత్రం. నర్తకియైన సుధా చంద్రన్ నిజ జీవితం ఆధారంగా సహజత్వం ఉట్టిపడేలా తీసిన చిత్రం. ప్రమాదం కారణంగా ఒక కాలు కోల్పోయిన స్థితిలో, నిరాశ నిస్పృహలకు లోను కాకుండా కృత్రిమ కాలు అమర్చుకుని, కష్ట పడి సాధన చేసి, కృత్రిమ కాలు తోనే నాట్య ప్రదర్శనలు ఇచ్చి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన నాట్య మయూరి జీవితమే ఆ సినిమా కథ నేపథ్యం. ఆ నర్తకే సుధా చంద్రన్. ఆమె జీవిత నేపద్యమే మయూరి సినిమా కథా వస్తువు. ఆ సినిమాలో మయూరి పాత్ర పోషించింది స్వయాన సుధా చంద్రన్ కావడమే విశేషం. సుధా చంద్రన్ జైపూర్ వెళ్ళి కృత్రిమ కాలును అమర్చు కోవడాన్ని మయూరి సినిమాలో చూస్తాం. ఆ కృత్రిమ పాదం, కాలు రూపకర్త ఎవరో చాలా మందికి తెలియదు. ఆయనే... కాళ్ళు కోల్పోయిన ఎందరికో, కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాలలో వెలుగులు నింపిన, దేశం గర్వించ దగిన ప్రముఖ శస్త్ర వైద్యుడు పి.కె.సేథీగా పేరెన్నిక గన్న ప్రమోద్ కరణ్ సేథీ.

ప్రమోద్ కరణ్ సేథీ (నవంబర్ 28, 1927 - జనవరి 7, 2007) భారతీయ శస్త్ర వైద్యుడు, జైపూర్ కృత్రిమ పాదం (జైపూర్ ఫుట్) సృష్టికర్త. 1927, నవంబర్ 28 న ఉత్తర ప్రదేశ్ లోని వారణాసిలో జన్మించాడు. కాళ్ళు కోల్పోయిన అనేక మందికి కృత్రిమ కాలు అమర్చి ఎందరికో నడక నేర్పిన సేథీ గిన్నిస్ బుక్ రికార్డులో కూడా నమోదు కా బడి, ప్రశంసాపత్రం అందుకున్నాడు. 1981లో సామా జిక సేవా రంగంలో ఆసియా లోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా అయన పొందాడు. భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తిం చి పద్మశ్రీ పురస్కారంతో సత్కరిం చింది. పుట్టుకతోనే కాలు లేకుండా జన్మించిన వికలాంగులకు, విధి వంచితులై, ఎన్నో రకాలుగా కాళ్ళు కోల్పోయిన వారికి, ఎందరో సైనికు లకు, దాడుల్లో గాయపడిన అమా యకులకు ఇలా ఎందరికో, అంగ వైకల్యం కలుగ కుండా, తిరిగి నడక నేర్పాడు, జీవితాలలో వెలుగు ప్రసాదించాడు సేథీ.

ఎముకల వైద్య నిపుణుడైన సేథీ 1969లో పరిచితుడైన, నిరక్ష్యరా స్యుడైన చేతివృత్తి నిపుణుడు రామచంద్ర శర్మతో కలిసి జైపూర్ పాదాన్ని తయారు చేశాడు. కొత్త ఆవిష్కరణకు తెర లేపాడు. అంతకు ముందు, జైపూర్ పాదం తయారు చేయడానికి ముందు కృత్రిమ కాలు అమర్చు కోవాలంటే ఖర్చు ఎక్కువగా అయ్యేది. దీన్ని దృష్టిలో పెట్టుకొని సేథీ... రబ్బరు, చెక్క, అల్యూమినియంతో కృత్రిమ పాదం తయారుచేసి తక్కువ ధరలో సామాన్యులకు అందు బాటులో ఉండేలా కృషి చేశాడు. 1975 వరకు కూడా ఈ కృత్రిమ పాదాన్ని అమర్చుకున్న వారు చాలా తక్కువే. అఫ్ఘనిస్తాన్ యుద్ధం తరువాత జైపూర్ ఫుట్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. ఈ యుద్ధంలో సోవియట్ యూనియన్ (ప్రస్తుత రష్యా) అమర్చిన మందు పాతరల వల్ల కాళ్ళు కోల్పోయిన అనేక మందికి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ జైపూర్ ఫుట్‌లను అమ ర్చింది. కార్గిల్ యుద్ధంలో కాళ్ళు కోల్పోయిన అనేక సైనికులు కూడా జైపూర్ పాదాలనే అమర్చు కున్నారు. ప్రముఖ నటి సుధా చంద్రన్ కూడా జైపూర్ ఫుట్‌నే అమర్చుకొని మయూరి చిత్రంలో నటించి పలువురి ప్రశంసలు అందుకొన్న విషయం తెలిసిందే.

ప్రమోద్ కరణ్ సేథీ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం పద్మశ్రీ పురష్కారంతో సత్కరించగా, అత్య ధికులకు కృత్రిమ అవయవం అమర్చినందులకు సేథీ పేరును గిన్నిస్ బుక్ లో రికార్డు చేశారు. ఆసియాలోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా సేథీని వరించింది.

డాక్టర్ బిసి రాయ్ అవార్డు ప్రముఖ వైద్య ఉపాధ్యాయుడిగా, 1979, పద్మశ్రీ - ప్రభుత్వం ఆఫ్ ఇండియా 1981, మాగ్సేసే అవార్డు - మనీలా, 1981, సైంటిఫిక్ అచీవ్‌మెంట్ కోసం గిన్నిస్ అవార్డు, 1982, గౌరవ %ణ.నాఎ%. (రాజస్థాన్ విశ్వ విద్యా లయం) 1982, అత్యుత్తమ వైద్య పరిశోధనలకు ఆర్.డి.బిర్లా అవార్డు,1984, నాడ్ జాన్సెన్ లెక్చర్ అండ్ మెడల్ వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ప్రోస్తేటిక్స్ అండ్ ఆర్థోయిటిక్స్, కోబ్, జపాన్ 1989, డాక్టర్ బిసి రాయ్ నేషనల్ అవార్డు ఆఫ్ ది ఇమినెంట్ మెడికల్ మ్యాన్ ఆఫ్ ది ఇయర్ న్యూ ఢిల్లీ 1989, డాక్టర్ బి. ముఖోపాధ్యాయ ఓరేషన్ ఆర్థో పెడిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ - బరోడా 1998, గౌరవ ఫెలోషిప్, ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ 1999, ప్రపంచ అండర్స్టాండింగ్ మరియు శాంతికి రోటరీ అంతర్జాతీయ అవార్డు శాన్ ఆంటోనియో, యుఎస్ఎ 2001, 20 వ శతాబ్దంలో అత్యుత్తమ పరిశోధనా శాస్త్రవేత్తకు అవార్డు - ఆర్థోపెడిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యు కేషన్ ఫౌండేషన్ - పాట్నా 2002, నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఇండియా - 2004, లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు ఆఫ్ ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసి యేషన్, డిసెంబర్ 2004 తదితర ఎన్నో అవార్డులను ఆయనను వరించాయి.


కాళ్ళు కోల్పోయిన ఎందరికో కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాలలో వెలుగులు నింపిన సేథీ 2007, జనవరి 7 న జైపూర్‌లో మరణించారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**

## కొనసాగిన లాభాలు..
## ఈ రోజు టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే..

బుధవారం భారీ లాభాలను చవిచూసిన దేశీయ సూచీలు గురువారం కూడా అదే ధోరణిలో ప్రయాణించాయి. మధ్యాహ్నం తర్వాత కాస్తంత తడబడినా చివరకు లాభాలతోనే రోజును ముగించాయి. విదేశీ పెట్టుబడిదారులు పాజిటివ్‌గా ఉండడం, క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గడం సూచీలకు కలిసి వచ్చింది. దీంతో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయి.

గత సెషన్ ముగింపు (85, 609)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 150 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఒక దశలో 86 వేల మార్క్‌ను కూడా దాటేసింది. అయితే మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు ఆవిరయ్యాయి. చివర్లో అమ్మకాలు పెరగడంతో సెన్సెక్స్ కిందకు దిగి వచ్చింది. చివరకు సెన్సెక్స్ 110 పాయింట్ల లాభంతో 85, 720 వద్ద రోజును ముగించింది. మరో




వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 10 పాయింట్ల లాభంతో 26, 215 వద్ద స్థిరపడింది

సెన్సెక్స్‌లో అశోక్ లేలాండ్, మదర్సన్, ఎల్‌టీఐ మైండ్ ట్రీ, బజాజ్ ఫైనాన్స్, కోఫోర్జ్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి . కేన్స్ టెక్నాలజీస్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్, ఎయిచర్ మోటార్స్, అంబర్ ఎంటర్‌ప్రైజెస్, ఇండియన్ బ్యాంక్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 51 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 209 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 89.31గా ఉంది.


## షేర్ సర్టిఫికెట్లు పోగొట్టుకున్నారా?

**డూప్లికేట్ కాపీలు పొందడం ఇక ఈజీ**
**నిబంధనలను సడలించనున్న సెబీ**

ముంబై: షేర్లు, బాండ్లు, మ్యూచువల్ ఫండ్ పథకాలు వంటి సెక్యూరిటీల సర్టిఫికెట్లను పోగొట్టుకున్నారా..? వాటి డూప్లికేట్ కాపీలను ఇకపై సులభంగా, తక్కువ ఖర్చుతో పొందేలా నిబంధనలను సడలించాలని సెబీ భావిస్తోంది. డూప్లికేట్ సెక్యూరిటీ సర్టిఫికెట్ల జారీకి ఒకే రకమైన ఫారాలను ప్రతిపాదించింది. అంతేకాదు, పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ ఫైల్ చేయడం, పత్రికల్లో ప్రకటన జారీ చేయాల్సిన అవసరం లేకుండా డూప్లికేట్ సర్టిఫికెట్ల జారీ చేయగలిగే పరిమితిని ప్రస్తుతమున్న రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని కూడా సెబీ ప్రతిపాదించింది. అంతేకాదు, నకిలీ కాపీల కోసం దరఖాస్తు చేసే సమయంలో అఫిడవిట్‌తోపాటు ఇండెమ్నిటీ బాండ్‌ను కూడా జతచేసే అవసరానికి స్వస్తి పలికి అఫిడవిట్ కమ్ ఇండెమ్నిటీ బాండ్‌ను సమర్పిస్తే చాలని సెబీ అంటోంది. వీటిపై డిసెంబరు 16లోగా అభిప్రాయాలు తెలుపాల్సిందిగా ప్రజలను కోరింది.

**ప్రస్తుత నిబంధనలు ఇలా..**

సెబీ తాజా సర్క్యులర్ ప్రకారం.. ప్రస్తుతం డూప్లికేట్ సెక్యూరిటీల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మూడు దశల ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుంది. ఇందుకు మదుపరి ఎఫ్ఐఆర్/ పోలీస్ స్టేషన్‌లో సమర్పించిన ఫిర్యాదు కాపీ/ కోర్టు ఇంజక్షన్ ఆర్డరు/పోగొట్టుకున్న సెక్యూరిటీల వివరాలతో కూడిన ఫిర్యాదు కాపీని సమర్పించాల్సి ఉంటుం ది. అలాగే, పోయిన సెక్యూరిటీ సర్టిఫికెట్ల విషయమై ఏదైనా వార్తా పత్రిక ద్వారా ప్రకటన కూడా జారీ చేయాలి. ఆ తర్వాత మదుపరి అఫిడ



విట్, ఇండెమ్నిటీ బాండ్‌ను విడివిడిగా సెబీ నిర్దేశిత ఫార్మాట్‌లో సమర్పించాల్సి ఉంటుంది. అయితే, దరఖాస్తు సమర్పించేనాటికి ఆ సర్టిఫికెట్ల విలువ రూ.5 లక్షలకు మించని పక్షంలో ఎఫ్ఐఆర్ సమర్పించడం, పత్రికలో ప్రకటన జారీ చేయాల్సిన అవసరం లేదు.

## పదోన్నతి పరిక్షను పర్యవేక్షణ చేసిన ఎస్పీ స్నేహ మెహ్రా ఐపిఎస్



**వికారాబాద్, నవంబర్ 27 (నినాదం):** పోలీస్ శాఖలో ఉద్యోగుల పదోన్నతికి సంబంధించిన ప్రత్యక్ష కాలిపై పరీక్షను గురువారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పి ఎస్ పర్యవేక్షణ చేశారు. ఈ పరీక్షలో మల్టి జోన్ 2 నుండి 33 మంది, యాదాద్రి జోన్ నుండి 10 మంది, చార్మి నార్ జోన్ నుండి 16 మంది ఎస్ ఏఆర్, సి పి ఎల్ నుండి 5 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి రాములునాయక్, డిఎస్పీ వీరేష్, ఆర్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు పరిశీలించిన బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్రా, నవంబర్ 27 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ లోకమాత కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా కాలనీ వాసులతో మాట్లాడి పనుల పురోగతిపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోడ్డు పనులు నాణ్యతతో సమయానికే పూర్తయ్యేలా అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. అభివృద్ధి పనులు వేగంగా కొనసాగించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజల సహకారంతో కాలనీని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని కార్పొరేటర్ తెలిపారు. రోడ్డును మంజూరు చేయించినందుకు కాలనీ ప్రజలు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం



**వికారాబాద్, నవంబర్27(నినాదం):** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జనరల్ అబ్సర్వర్ షేక్ ఆష్మిన్ బాషా గార్ల తో కలసి ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ సెంటర్ ను పరిశీలించారు. జనరల్ అబ్సర్వర్ మాట్లాడుతూ టివి లో వివిధ ఛానల్స్ తో పాటు లోకల్ ఛానల్స్ నుపర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్పెండిచర్ అబ్సర్వర్ మనోహర రాజు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ,డీపీఆర్ ఓ చెన్నమ్మ,, ఉద్యాన వన శాఖ అధికారి సత్తర్, ఇ డి ఎస్సి కార్పొరేషన్ బాబు మోసెస్ , జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, నవంబర్ 27 (నినాదం) :** దక్షిణ తిరుపతిగా ప్రసిద్ధి కాంచిన అల్వాల్ పట్టణ పరిధిలోని టెంపుల్ అల్వాల్ లో వెలసిన చరిత్ర కలిగిన అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా గురువారం ప్రత్యేక హోమాలు నిర్వహించి, శ్రీవారిని సూర్యప్రభ వాహనంపై పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సై చర్, కార్యనిర్వాహణాధి మఠం వీరేశం, ఆచారి విజయసారథి రఘు పంతులు ,వంశీ పంతులు ,శ్రీనివాస్ పంతులు ,రమణ పంతులు ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, రామచందర్ , శ్రీనివాస్ గౌడ్, నిమ్మ సుమతి ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, రాజు, ,శివరామకృష్ణ, సురేందర్ రెడ్డి, రాజు, నాగేష్, భక్తులు పాల్గొన్నారు.

## మనస్థపానికి గురైన మహిళ ఆత్మహత్య



**వికారాబాద్, నవంబర్ 27(నినాదం):** భర్త మాటలకు మనస్థపానికి గురైన మహిళ ఆత్మ హత్య చేసుకుని మృతి చెందిన సంఘటన జిల్లా పరిధిలోని దారూర్ మండలం గడ్డమీద గంగారం గ్రామంలో గురువారం జరిగింది. మృతురాలి కుటుంబసభ్యుల కథనం ప్రకారం. దారూర్ మండలం గడ్డమీది గంగారం గ్రామానికి చెందిన శిరీష ను గత కొన్ని నెలల క్రితం జిల్లా పరిధిలోని పరిగి మండలం మల్లె మోనిగూడెం గ్రామానికి చెందిన శివలింగం అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. పెళ్ళైన కొన్నాళ్ళనుండి శిరీష ను భర్త వేదించడం ప్రారంభించారు. వంట రుచికరంగా చేయడం రాదని, తనకంటే తక్కువ చదువుకున్నావని నిత్యం వేదించడం తరుచూ పుట్టింటికి పంపించడం చేశారు. గురువారం నువ్వు నాకు అక్కర్లేదు అక్కడే చావు అంటూ దూషించడంతో, మనస్థపానికి గురైన శిరీష(21) గురువారం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తమ కూతురి మృతికి అల్లుడే కారణమని, కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు తల్లితండ్రులు ఫిర్యాదు చేశారు.

## పార్కులు స్థానికుల ఆరోగ్య సంరక్షణకు దోహదపడతాయి

**ఉన్ని కృష్ణ పార్క్ ప్రారంభమించిన కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 27 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ 22 వ డివిజన్ లో ఉన్ని కృష్ణ పార్క్ పూర్తిగా పాడువటంతో నిరుపయోగంగా మారింది. స్థానికుల ద్వారా పార్కు విషయం తెలుసుకున్న కొలను హనుమంత రెడ్డి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తో మార్గో అభివృద్ధిపై చేపట్టవలసిన చర్యలను చర్చించారు. ఉన్నికృష్ణన్ పార్క్ అభివృద్ధి కోసం కొలను హనుమంత రెడ్డి సూచన మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించి పార్క్ సుందరికరుణకు కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరు చేయించి ఆ నిధుల ద్వారా పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. గురువారం హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ స్థానిక నేతలతో కలిసి పార్కులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్కులు స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు స్వచ్ఛమైన ప్రాణవాయువు పొందుటకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంల కొలన్ రాజశేఖర్ రెడ్డి, కడియాల ఇందిర, ఆలేటి శ్రీనివాస్, 22 వ డివిజన్ అధ్యక్షులు వరుగని వాసు, 23 వ డివిజన్ అధ్యక్షులు రమేష్,మేడ శ్రీనివాసరావు , వీరయ్య, మధు,సత్య,రాము,మల్లేష్,భవాని, ప్రసాద్, రమేష్, (స్టీల్ )ప్రశాంత్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఎన్‌సీసీ ప్రధాన లక్ష్యం

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఎన్.సి.సి ప్రధాన లక్ష్యం పాఠశాల, కళాశాల విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ఎన్.సి.సి ప్రధాన లక్ష్యమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ లోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఎన్.సి.సి దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి మండల విద్యాధికారి (ఎంఈఓ) వెంకటయ్య, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మియాపూర్ ఉన్నత పాఠశాలలో ఎన్.సి.సి దినోత్సవం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు ప్రాథమిక సైనిక శిక్షణ, డ్రిల్, ఆయుధాల వినియోగం వంటి వాటిపై శిక్షణ ఇస్తారని తెలియచేశారు. ప్రతీ పాఠశాలలో విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పెపొందించే యోగ, కరాటే లాంటివి విదిగా నిర్వహించాలని సూచిస్తూ, ప్రభుత్వ పాఠశాలలకు ఎల్లపుడు తనవంతు కృషి చేస్తానని తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థుల సర్వతోముకాభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాల ప్రదనోపాధ్యాయురాలు వసుందరని కొనియాడారు. అనంతరం ఎన్.సి.సి లో ఉత్తమ ప్రదర్శన చేసినవారికి ఆయన సర్టిఫికెట్స్ ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు వసుంధర, ఎంపీపీ ప్రధానోపాధ్యాయులు యూసఫ్, ఉపాధ్యాయులు మదన్ మోహన్, బాల్ రెడ్డి, వీణ, శ్రీలక్ష్మి, ఎన్సిసి ఇంచార్జ్ హిమబిందు, స్థానిక నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, గంగాధర్, మహేందర్ ముదిరాజ్, మహమ్మద్ ఖాజా, జాఖీర్, వెంకటేశ్వరరావు సుప్రజ చంద్రకళ, జ్యోతి, నరేష్ నాయక్, వెంకటేష్ గౌడ్, సాంబయ్య, రాజేశ్వరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడ గ్రామానికి 200 కుర్చీలు వితరణ

**డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల నవంబర్ 27 (నినాదం):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని రామన్నగూడ వార్డు లో మల్గారి లక్ష్మీ భాగ్యమ్మ మల్లా రెడ్డి ఫంక్షన్ హాల్‌కు మాజీ ఎంపీపీ విజయ లక్ష్మి రమణ రెడ్డి, కుమారుడు, బీజేపీ యువ నాయకులు. డాక్టర్ వైభవ్ రెడ్డి 200 కుర్చీలను (మొత్తం విలువ ?70, 000) అందజేశారు. అనంతరం గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ యువ నాయకుడు డాక్టర్ వైభవరెడ్డిని శాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షులు అతెల్లి అనంత్ రెడ్డి , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దోళ్ళ ప్రభాకర్,మాజీ సర్పంచ్ నడిమొల్ల శంకర్,రామన్నగూడ బీజేపీ అధ్యక్షులు పెద్దోళ్ల క్రిష్ణ , శ్రీకాంత్ రెడ్డి, అశోక్, గణేష్ , అల్లాడా అభిషేకర్ రెడ్డి, సుధాకర్,రవి, నాగరాజ్, శ్రీశైలం, లక్కీ,శ్రీకాంత్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. రామన్నగూడ గ్రామ యువకులుపాల్గొన్నారు.

## దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తా

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, నవంబర్ 27 (నినాదం) :** డివిజన్ పరిధిలో నెల కొన్న తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను తప్పక పరిష్కరిస్తానని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇంజనీరింగ్ అధికారులతో సమావేశము నిర్వహించారు. డివిజన్ లోని పెండింగ్ పనులను. కొత్త పనుల గురించి ప్రపోజస్ తయారు చేయాలని అధికారు లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంతి డి ఈ, వరుణ్ ఏఈ, నాయకులు యాదగిరి, సాజిత్, పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఉచిత వైద్య సేవ అందించడమే ధ్యేయం

**బికెఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంగునూరు కిషోర్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 27 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిలాపూర్ గ్రామంలో మెడికవర్ ఆసుపత్రి సౌజన్యంతో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం ను కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగనూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలు నివసించే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ప్రతి ప్రాంతంలో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వలన పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని స్థానిక ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని బొమ్మనూరి కిషోర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కావలసిన మందులను పంపిణీ చేశారు. లావాపేక్షకు ప్రాధాన్యం ఇచ్చే నేటి సమాజంలో మెడికవర్ హాస్పిటల్ లాంటి సంస్థలు సామాజిక సేవలు నిర్వహిస్తూ ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఉచిత వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని,తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చని గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేవిధంగా తన వంతు కృషి చేస్తున్నానని తెలియజేశారు. అనంతరం ఉచిత వైద్య సేవలు అందించిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులకు బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్ రెడ్డి, కావాలి గణేష్, ప్రేమ్ కుమార్, షఫీ, రాము యాదవ్, గజా, లింగం గౌడ్, ఎరువా ప్రదీప్ రెడ్డి, సతీష్ రెడ్డి, వినోద్ రెడ్డి, సుధీర్ రెడ్డి, నవీన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, పులి రాజా కోటి, జోసెఫ్ రెడ్డి, బాలరాజ్ రెడ్డి, అశోక్ రెడ్డి, జైపాల్ రెడ్డి,కాలనీ వాసులు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**అల్వాల్, నవంబర్ 27( నినాదం):** మల్కాజ్గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం నేరుగా ప్రజలకు చేరేలా ఎమ్మెల్యే ప్రత్యేకంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు:బాలాజీ యాదవ్ అల్వాల్ డివిజన్ రూ. 37,500.నవీన్ రాజు అల్వాల్ డివిజన్ రూ 13,500. మచ్చ బొల్లారం డివిజన్ కు చెందిన షేక్ జిలాని 21,000/ వినాయక్ నగర్ డివిజన్ చెందిన వాణి రూ. 11,500/ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మరీస్ రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అవసరమైన వారికి ప్రభుత్వం అందిస్తున్న సాయం ఎంతో మందికి ఆశగా నిలుస్తోందని తెలిపారు. మరింత మంది లబ్ధిదారులకు కూడా ఈ సహాయం అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీమతి చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, బద్దం పరశురాం రెడ్డి, నాయకులు డోలి రమేష్, హేమంత్ పటేల్, శరణగిరి, యాదగిరి, అరుణ్, సాజిద్, ప్రశాంత్, రాజేందర్, తులసి, సురేష్, చందు, బాలకృష్ణ, ఎం.ఆర్. శీను, సాయికిరణ్, పవన్, రేవంత్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్డు పనులు సకాలంలో పూర్తి చేయాలి

**సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 27 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ 23 వ డివిజన్ లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కాలనీ వాసులు గత నెల నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి రోడ్డు పరిస్థితిని వివరించారు. సమ్యసపై స్పందించి సదరు కమీషనర్ తో మాట్లాడి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేయించారు. గురువారం స్థానిక పార్టీ ముఖ్య నేతలతో కలిసి కొలను హనుమంతరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి స్థానికులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండలపు రమేష్, గోలి శ్రీనివాస్ , గోలి విజయ లక్ష్మి, నవ్య, రాణి, అనుపమ, జ్యోతి, సతీష్, మహిళ కార్యకర్తలు , నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక అవసరాలకు సీఎం సహాయనిధి వరంలా మారింది

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక అవసరాలకు సీఎం సహాయనిధి వరంలా మారిందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.3,00,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, జిల్లా గణేష్, నరేష్, చిరుమర్తి రాజు, మంజుల, పద్మ, రాధాబాయి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ స్థలాన్ని ఉపయోగంలోకి తీసుకురావాలి

**ఉపేంద్ర నాథ్ రెడ్డి రాజేంద్రనగర్**



**రాజేంద్రనగర్ నవంబర్ 27 (నినాదం):** గత మూడు సంవత్సరాలుగా మణికొండ వ్యవసాయ మార్కెట్ కమిటీకి కేటాయించిన ఎకరం భూమి సర్వేనెంబర్ 65 లో నిరుపయోగంగా ఉన్నదని బిఆర్ఎస్ అధికార ప్రతినిధి ఉపేంద్ర నాథ్ రెడ్డి గురువారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రితం అప్పటి మణికొండ పాలకవర్గం సర్వేనెంబర్ 65 మణికొండ జాగీర్ లో ఒక ఎకరాకు పైగా ఉన్న ప్రభుత్వ స్థలంలో సమీకృత వ్యవసాయ మార్కెట్ నిర్మించాలని తీర్మానం చేయడం జరిగింది. మూడు సంవత్సరాలుగా పురపాలక సంఘ ప్రయత్న లోపం కారణంగా ఆ ప్రదేశంలో సమీకృత వ్యవసాయ మార్కెట్ మణికొండ వాసులు నోచుకో లేకపోయారన్నారు. . అనుకున్న ప్రకారం వ్యవసాయ మార్కెట్ గనుక ఆ ప్రదేశంలో నిర్మించి ఉంటే ప్రస్తుతం మణికొండ పురపాలక సంఘ పరిధిలో పలు రోడ్లపై వెలసిన వీధి వ్యాపారాలకు చక్కటి ఉపాధి పథకం కలిగేది ఆయన తెలిపారు. వాహనదారులకు రోడ్లపై ట్రాఫిక్ సమస్య లేకుండా ఉండేది. మణికొండ పురపాలక సంఘం ఎంత చేతకాని వ్యవస్థగా మిగిలిందంటే ఒకటిన్నర సంవత్సరం గా ప్రభుత్వ ఆస్తులు సంరక్షించడం కొరకు ప్రత్యేకంగా ఏర్పడ్డ హైడ్రా దృష్టికి కూడా ఈ విషయం తీసుకు వెళ్ళలేదు. ప్రస్తుతం ఇదే సర్వే నెంబర్ 65 లో బుల్కాపూర్ నాలా ఆధునికరణకు నియమించిన ఒక ప్రైవేట్ కాంట్రాక్టర్ తమ లేబర్ క్యాంప్ కొరకు మొత్తం భూమిని చదును చేసి బోర్వెల్ వీరం జరిగిందని ఆయన తెలిపారు. ఒక ప్రైవేట్ కాంట్రాక్టర్ చేసిన పని మణికొండ పురపాలక సంఘం చేయకపోవడం ఎంతో సిగ్గుచేటు ఖరీదైన భూమిని ఎవరికైనా ధారా దత్తం చేద్దామని ఏమైనా కుట్ర కోణం దాగి ఉందా అని స్థానిక ప్రజలు అనుకుంటున్నారని ఆయన అన్నారు. ఖరీదైన స్థలాన్ని కాపాడవలసిన బాధ్యత అటు రెవెన్యూ డిపార్ట్మెంట్ పైన ఇటు హైడ్రా పైన ఉన్నది. కావున అధికారులు తక్షణమే స్పందించి ఖాళీ స్థలాన్ని కాపాడవలసిందిగా మణికొండ బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తున్నది అన్నారు.

## అసంక్రమిత వ్యాధుల నివారణకు కృషి చేయాలి

**జిల్లా వైద్యాధికారి స్వర్ణకుమారి**



**వికారాబాద్, నవంబర్ 27(నినాదం):** అసంక్రమిత వ్యాధుల నివార ణకు అందరు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి స్వర్ణకుమారి అన్నారు. గురువారం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రా లలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి పర్యవేక్షక సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైనా అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం లో భాగంగా 30 సంవత్సరాల వయసు పైబడిన వారందరికీ స్క్రీనింగ్ నిర్వహించి వారికి ఉండే జీవనశైలి వ్యాధులను గుర్తించి ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర స్థాయిలో వైద్యాధికారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించినప్పుడు మలేరియా, క్షయ, కుష్టు వంటి వ్యాధులను గుర్తించడం గురించి ఆశాలకు అవగాహన కల్పించాలని, గర్భవతులలో రక్తహీనత నివారణకు తప్పనిసరిగా ఐరన్ ఫోలిక్ మాత్రలు వాడే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రసవానంతరం ప్రతి బాలింత మహిళకు ఫాల్లోప్ సేవలు అందించాలని అన్నారు. నవజాత శిశు సంరక్షణ గురించి అవగాహన కల్పించాలని, సిజేరియన్ ప్రసవాలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ డి ఎం డి హెచ్ వో లు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ ప్రోగ్రామ్ అధికారిని డాక్టర్ పవిత్ర, డాక్టర్ నిరోషా డిప్యూటీ డెమో శ్రీనివాసులు , మహేష్ కుమార్,డి డి ఎం శ్రీనివాసులు, అమీర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల క్షేత్రస్థాయి పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# గెలుపు గుర్రాలకే కాంగ్రెస్ టికెట్లు

**అభివృద్ధిని చూసి ఓటు వేయండి**

**ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు 20 లక్షల నిధులు**

**హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్**



**జమ్మికుంట, నవంబర్ 27 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేకమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదల ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేరు తెచ్చుకుందని నాటి ఇందిరాగాంధీ పాలన నుండి నేటి రేవంత్ రెడ్డి పాలన వరకు అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తామని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే నాయకులను ఎన్నుకొని ప్రజల విలువైన ఓటు వేయాలని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవం చేసిన గ్రామ పంచాయతీలకు 20 లక్షల రూపాయల ఎస్డిఎఫ్ నిధులను కేటాయిస్తామని పేర్కొన్నారు. పండగ పూట గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్టు ఎన్నికల సమయంలో వచ్చే నాయకులను చూసి మోసపోవద్దని నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసే నాయకులను గుర్తించాలని సూచించారు.రాష్ట్రంలో ప్రభుత్వం మరొక మూడు సంవత్సరాలు ఉంటుందని అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువత ఎన్నికలను కీలకంగా తీసుకొని రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని తెలియజేయడంతో పాటు, ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తులకు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. స్వార్థం కోసం ప్రజలను మోసం చేస్తే నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలని కార్యకర్తలకు సూచించారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నిలబెట్టి గెలిపిస్తామని ఎందుకు ప్రతి నాయకుడు పార్టీ ఆదేశాలను సారం నడుచుకొని అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని ఆదేశించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందడంతో పాటు వారి అభ్యున్నతి కోసం పాటుపడుతూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని స్థానిక సంస్థల్లో ఎక్కువ శాతం కాంగ్రెస్ పార్టీ సర్పంచులు నాయకులు గెలుపొందినట్లయితే ఆ గ్రామాభివృద్ధి ఎక్కువగా ఉంటుందని ప్రజలు ఆ దిశగా ఆలోచించి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# కమలాపూర్‌లో కాంగ్రెస్ హవా

**కాంగ్రెస్ పార్టీ లో చేరిన పలువురు నాయకులు**

**స్థానిక పోరులో కాంగ్రెస్ దే పై "చేయి"ప్రణవ్**

**జమ్మికుంట, నవంబర్ 27 (నినాదం):** రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని,కాంగ్రెస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలు,బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేని పనులు 2ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందించామో ప్రజలకు వివరించి కమలాపూర్ నుండి అధిక సర్పంచ్ స్థానాలు ఇవ్వాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. గురువారం రోజున కమలాపూర్ మండల పరిధిలోని గోపాలపూర్,శనిగరం,శంభునిపల్లి గ్రామాల నుండి అధిక సంఖ్యలో బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతంగా ప్రణవ్ ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో గ్రామాల్లో ఏకగ్రీవానికి కృషి చేయాలని,ఏకగ్రీవం చేస్తే ఆ గ్రామ అభివృద్ధికి ఎస్డిఎఫ్ నిధుల నుండి 20లక్షల అభివృద్ధి నిధులు కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల నాయకులు,ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 'ఆరోగ్య మహిళ' వైద్య పరీక్షలు తప్పనిసరి

**టీఎన్జీవో భవన్‌లో మహిళా ఉద్యోగులకు ఉచిత వైద్య పరీక్షలు**

**కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, నవంబర్ 27(నినాదం)**
జిల్లాలోని మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షలను మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ టీఎన్జీవో సంఘ భవనంలో ఎన్జీవోల సంఘం, జిల్లా వైద్యారోగ్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా ఉచిత వైద్య పరీక్షల కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై ఆరోగ్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. సుమారు 50 వేల రూపాయలు విలువచేసే 45 రకాల పరీక్షలు ఈ కార్యక్రమం ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఈ పరీక్షలు చేస్తారని తెలిపారు. ప్రత్యేక క్యాంపుల ద్వారా కూడా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే టీఎన్జీవో భవన్లో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, తద్వారా సమాజం అభివృద్ధి చెందుతాయని ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇందులో భాగంగా టీఎన్జీవో భవన్లో 300 మంది అంగన్వాడీ సిబ్బంది సహా వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే మహిళా ఉద్యోగులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారని తెలిపారు. అవసరమైన వారికి ఉచిత మందులు అందజేసినట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారులు, సిబ్బందితోపాటు అపోలో రీచ్, వాసన్ ఐ కేర్ ఆస్పత్రి వైద్యులు ఈ సేవలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సనా, ఉమా శ్రీ, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి సంగెం లక్షణ్ రావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళా జేఏసీ నాయకులు ఇరుమల్ల శారద, సునీత, సరిత, విజయలక్ష్మి, లలితమేరీ, రమణ, స్వరూపా, లక్ష్మి బాగ్యలక్ష్మి ఉర్మిళ అస్గర్ అలీ గోవిందాపతి శ్రీనివాస్ వాస్తవి గౌడ్ కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి లవ కుమార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సుందరీకరణకు మరిన్ని నిధులు కేటాయిస్తాం

**వాకింగ్ ట్రాక్,చిల్డ్రన్ పార్క్ పనుల పరిశీలిన**

**నాణ్యతతో నిర్మించాలని సూచన..**

**మోడల్ చెరువును పరిశీలించిన ప్రణవ్**



**జమ్మికుంట, నవంబర్ 27 (నినాదం):** హుజురాబాద్ పట్టణానికి ఆనుకొని ఉన్న మోడల్ చెరువు సుందరీకరణలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్నటువంటి చిల్డ్రన్ పార్క్,వాకింగ్ ట్రాక్ పనుల్లో నాణ్యత పాటించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధికారులు సూచించారు. గురువారం రోజున హుజురాబాద్ పట్టణంలోని మోడల్ చెరువును స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాల విస్తీర్ణం కలిగిన చెరువు ఇన్ని రోజులు అభివృద్ధికి నోచుకోలేదనీ,గొప్పగా పరిపాలించామని చెప్పిన నాయకులు ఎందుకు నిర్లక్ష్యం వహించారో వారికే తెలవాలి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హుజురాబాద్ పట్టణానికి సంబంధించి అభివృద్ధి కొరకు 15 కోట్ల నిధులు మంజూరు చేశామని,దాంట్లో భాగంగా పిల్లలకు ఆడుకోవడానికి, ఆహ్లాదానికి నిధులు కేటాయించామని,చెరువుకు రావడానికి ఇబ్బందిగా ఉన్న పిచ్చి మొక్కలు సైతం గత పాలకులు తొలగించే సమయం లేదా అని ప్రశ్నించారు? మోడల్ చెరువుతో పాటు గంగోనికుంట ను కూడా అభివృద్ధి చేస్తామని,హుజురాబాద్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. గత పాలకులకు బురద చల్లే రాజకీయం తప్ప అభివృద్ధి పై ధ్యాస లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కమిషనర్ సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆగయ్య కుటుంబానికి

# టిడిపి పార్టీ అండ

**-తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు**



**కరీంనగర్, నవంబర్ 27(నినాదం)**
ఎన్టీఆర్ వీరాభిమాని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీర్తి శేషులు కళ్యాడపు ఆగయ్య దశ దిన కర్మ గురువారం రోజున కరీంనగర్ లోని మధు గార్డెన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు హాజరై ఆగయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆగయ్య చనిపోవడం ఎంతో బాధాకరమని పార్టీకి ఆయన లేని లోటు పూడ్చడం సాధ్యం కాదని అన్నారు. బాబు సూచన మేరకు ఆగయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చి 5లక్షల రూపాయలు ఆర్థిక సహాయంగా అందిస్తాం అని ప్రకటించారు, ఆగయ్య మనమరాలు చదువు బాధ్యత మొత్తం పార్టీనే భరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి గ మాట్లాడుతూ, ఆగయ్య చనిపోవడం ఎంతో బాధాకరమని ఆగయ్య దశ దినకర్మకు విచ్చేసి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం ప్రకటించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులుకి కృతజ్ఞతలు తెలిపారు, కరీంనగర్ పార్లమెంటు ఎల్లప్పుడూ ఆగయ్య కుటుంబానికి అండగా ఉంటుందని ఏ సమస్య వచ్చినా తోడుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవునూరి దయాకర్ రావు, దామెర సత్యం, రొడ్డ శ్రీనివాస్, ఎర్రవెల్లి రవీందర్, తీగుట్ల రమేష్ కుమార్, రోడ్డ శ్రీధర్, ఆకుల కాంతయ్య, లొంక భాస్కర్ శర్మ,దాసరి రామకృష్ణారెడ్డి, సంద బోయిన రాజేశం,మోరే ప్రభాకర్, ఎర్రవెల్లి వినీత్, దాసారపు సాగర్, ఎలిమిల కిషన్, బోలుమల్ల సదానందం, ఇట్టా మల్లేశం, హయగ్రీవ చారి, ఉప్పు నారాయణ, కృష్ణ కుంభకర్, మంగళారపు శ్రీనివాస్ రెడ్డి అక్క పాక తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆలయ సమీపంలో

# వైన్ షాపుకు అనుమతి ఇవ్వొద్దు

**-ఎక్సైజ్ కమిషనర్‌కు వినతి**



**జమ్మికుంట, నవం బర్ 28 (నినాదం) :**
అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లం తకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ సమీపంలో కొంత మంది వ్యక్తులు నూతనంగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడానికి సన్నా హాలు చేస్తున్నారని ఆలయ సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడా నికి కరీంనగర్ జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఇల్లంతకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ, అపరభద్రాద్రిగా పేరు పొందిన ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ సమీపంలో నూతన మద్య దుకాణం ఏర్పాటు చేయడానికి స్థానిక ఎక్సైజ్ పోలీసులు అనుమతి ఇవ్వడంతో మద్యం వ్యాపారులు షాపు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. పాఠశాలలకు దేవాలయాలకు ఆసుపత్రులకు 100 మీటర్ల దూరంలో మద్యం దుకాణాలు ఉంచాలని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని గాలికి వదిలేసి మద్యం వ్యాపారులు ఆలయ సమీపంలో దుకాణం ఏర్పాటు చేయడం దారుణమని దీనితో భక్తుల మనోభావాలు దెబ్బ తినే ఆస్కారం ఉందని అంతేకాకుండా ఆలయ ప్రతిష్టకు ఇబ్బంది కలిగే పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే దీనిని ఆపాలని కమిషనర్ కు వినతిపత్రం అందించడం జరిగిందని తెలిపారు. ఒకవేళ అధికారులు స్పందించి మద్యం దుకాణాన్ని అక్కడ ఏర్పాటు చేయకుండా చూడాలని లేనిపక్షంలో భారీ ఎత్తున నిరసనలు తెలుపుతామని రామారావు తెలిపారు.

# చెక్ డ్యామ్ పేల్చింది.. ఇసుక మాఫియానే

**చర్యలు తీసుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..**

**మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, కేడీసీసీ వైస్ చైర్మన్ పింగళి రమేష్**




**జమ్మికుంట, నవంబర్ 27 (నినాదం):**
జమ్మికుంట మండలంలోని తనుగుల శంభుని పల్లి గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామును ఇసుక మాఫియా పేల్చినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదని మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెక్ డ్యామును పేల్చివేసింది ఇసుక మాఫియా అనే ఇరిగేషన్ శాఖ అధికారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటికీ వారిపై చర్యలు తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు సాగునీటిపైన రైతుల పైన పూర్తిగా అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని డ్యాము అధికారుల తప్పిదం వల్లనే కృంగిపోయినట్టు మాట్లాడడం సరైనది కాదు అని డ్యాం ను పేల్చివేశారా లేక కృంగిపోయిందా అనే విషయమై అధికారులకు ఆదేశాలు జారీచేసి తక్షణ చర్యలు తీసుకోవాల్సింది పోయి కౌంటర్లు ఇవ్వడం సరికాదని పేర్కొన్నారు. చెక్ డాం పేల్చినట్టు ఆధారాలు తమ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పత్రికాముఖంగా వివరించడం జరిగిందని ఈ విషయమై మాజీ మంత్రి హరీష్ రావు సైతం చెక్ డాం పరిశీలన చేసి ఇసుక మాఫియా పని అని తేల్చి చెప్పడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఇసుక మాఫియా కు అండగా ఉంటూ వారిని రక్షించే ప్రయత్నం చేస్తుందని ఈ విషయంలో అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెక్ డ్యాముల నిర్మాణానికి స్వీకారం చుట్టారని నాటి నుండి నేటి వరకు ఆ డ్యాముల ద్వారా వేలాది మంది రైతులకు ఎంతో గాను ఉపయోగ పడుతుందని అలాంటి చెక్ డాం ధ్వంసానికి పాల్పడిన వారిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం సరికాదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొన్నగంటి సంపత్ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ నాయకులు దిలీప్ మాజీ కౌన్సిలర్లు జుగురు సదానందం భోగం వెంకటేష్ గాజుల భాస్కర్ దెయ్యాల శ్రీనివాస్ కొత్తపల్లి మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్ మైనార్టీ నాయకులు విద్యార్థి నాయకులు కొమ్ము నరేష్ మహమ్మద్ జానీ మద్ది సంపత్ మద్ది రవి రామడుగు రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు తొలి విడత

# నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**



**కరీంనగర్, నవంబర్ 27(నినాదం):**
గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ కరీంనగర్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్లు జారీ చేశారు. తొలి విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల్లోని 92 సర్పంచ్, 866 వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయంలో వెదిర, వెలిచాల గ్రామాల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రంలో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట రామడుగు తహసిల్దార్ రాజేశ్వరి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక అధికారులు ఉన్నారు.

## ఒలంపియాడ్ టెస్ట్ లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



**వెల్గటూర్,నవంబర్27 (నినాదం న్యూస్):** మండ లంలోని కుమ్మరిపల్లె ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంగ్లీష్ ఒలంపియాడ్ వ్యాస రచన,ఉపన్యాసం విభాగాల లో ఉత్తమ ప్రతిభ కనబరి చారు.సీనియర్ విభాగంలో 10వ తరగతి విద్యార్థులు పి వైష్ణవి,సృజన లు అలాగే జూనియర్ విభాగంలో మెరుగు సిద్ధు మొదటి స్థానం సాధించారు.మండలంలోని ఇతర పాఠశాల విద్యార్థులతో పోటీపడి మొదటి స్థానం సాధించడం పట్ల విద్యార్థులను అభినందిస్తూ.. పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదనీ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుదలకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను సంబంధిత ఉన్నత అధికారులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# జాగృతి బలోపేతమే మా లక్ష్యం

**మండలంలో జాగృతిలోకి భారీగా మహిళల చేరికలు**

**ప్రజా సమస్యల పరిష్కారం కోసం జాగృతి పోరాటం**

**జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్**



**కరీంనగర్, నవంబర్ 27(నినాదం)**
కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఘనపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల మహిళ నాయకులు సుద్దాల రజిని ఆధ్వర్యంలో పలువురు మహిళలు జాగృతిలో చేరినారు. వారికి జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ కండువాలు జాగృతిలో చేరిన గడప స్వరూప, పిట్టల సంగీత, కాసర్ల పద్మ, తాళ్ళపల్లి విజయ, కుట్ల రామ్య, బాసరాజు లావణ్య, శాంతావ్వ, అందె లక్ష్మీ, కుమారస్వామి, తిరుపతి, లత, సుద్దాల మంజుల జాగృతి కండువాలు కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల కోసం, అదేవిధంగా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం జాగృతి అధ్యక్షురాలు కవితక్క నిరంతరం కృషి చేస్తుందని మహిళల సమస్యల పరిష్కారానికి ముఖ్యంగా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సాధన కోసం ఢిల్లీ పార్లమెంట్ ముందు ధర్నా చేసి మహిళా రిజర్వేషన్ బిల్లును సాధించిందని వారు అన్నారు. రాష్ట్రంలో ఉన్న గ్రూప్ విద్యార్థుల కోసం, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యువకుల మరియు సింగరేణి ఉద్యోగులు ఇలా అనేక సమస్యల పైన కవితక్క నాయకత్వంలో జాగృతి పోరాటం చేస్తుందని, రాష్ట్రము లో జాగృతి కార్యాలయం ఒక జనతా గ్యారేజ్ లాగా పనిచేస్తుందని. ప్రజలు కవితక్కకు చెప్పుకుంటేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే అభిప్రాయం ఉందని అన్నారు. రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రానికి కవితక్క నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటు న్నారని జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ మండల జాగృతి ఇంచార్జ్ హుస్నాబాద్ రాజ్ కుమార్, మహిళా విభాగం నాయకురాలు జంగా అపర్ణ, ఆదివాసి జాగృతి జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, జాగృతి సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీషు ఒలంపియాడ్ ఎడ్యుకేస్ట్ టాక్‌లో


# ప్రతిభ చాటిన విద్యార్థులు




జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం):
పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో మండల స్థాయి తెలంగాణ ఎడ్యుకేస్ట్ టాక్ మండల స్థాయి పోటీలలో గురువారం పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సమక్షంలో మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ ఇల్లంద కుంట మోడల్ స్కూల్ టేకుర్తి పాఠశాల విద్యార్థులు పెన్ పేపర్ కాంపిటీషన్ రాత పరీక్ష ఎలోకేషన్ ఉపన్యాస పోటీ నిర్వహించారు. ఇల్లంతకుంట పాఠశాల నుండి ఉపన్యాస పోటీలో ఎం. రచన 9వ తరగతి విద్యార్థిని ప్రథమ స్థానం సాధించి జిల్లాకి ఎంపికయ్యారు. అలాగే పెన్ పేపర్ రాత పరీక్ష పోటీలో బి రాజేష్ 9 వ తరగతి విద్యార్థి ప్రథమ స్థానం సాధించి జిల్లాకి ఎంపిక కావడం జరిగినది. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మీన్ నజ్మీమ్ ఉపాధ్యాయులు అభినందించడం జరిగినది. ఆంగ్ల ఉపాధ్యాయులు ఆర్. వేణుగోపాల చారి, సిహెచ్. వేణు, కే. సత్యం, జి. కిషన్, టి. ఉమాదేవి, పాల్గొన్నారు.


# అవినీతిపరుల ఆరోపణలు పట్టించుకోవద్దు

**కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్‌కుమార్**



**కరీంనగర్, నవంబర్ 27(నినాదం)**
బిఆర్ఎస్ నేతలు చల్లా హరిశంకర్ పత్రికా విలేకరుల సమావేశం ద్వారా కాంగ్రెస్ పార్టీ పై కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని,, మాజీ మేయర్ బిజెపి నేత వై సునీల్ రావు ప్రజా పాలన పట్ల ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ చేపడుతున్న సంతకాల సేకరణను ప్రజలు విశ్వసించరని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ గారు పేర్కొన్నారు. నగరంలోని వారి నివాసంలో మీడియాను ఉద్దేశించి వీడియో సందేశం ద్వారా అంజన్ కుమార్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు మున్సిపల్ కార్పొరేషన్ ను ఏలిన బిఆర్ఎస్ పాలకవర్గం చేసిన అప్పు మున్సిపల్ చెత్తకు మించిన దానిలా ఉంది, బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం మున్సిపల్ కార్పొరేషన్ లో మేయర్ స్థానం కైవసం చేసుకున్న తర్వాత 2015 నుండి 2017 వ సంవత్సర కాలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్ కార్పొరేషన్ కు సంవత్సరానికి 100 కోట్ల చొప్పున 300 కోట్లు ఇస్తున్నామని జీవో విడుదల చేసిన తర్వాత టెండర్ల ద్వారా చేపట్టిన పనుల్లో కొన్నిటికి మాత్రమే బిల్లులు ఎందుకు ఇచ్చినారు మిగతా వాటిని ఎందుకు పెండింగ్లో పెట్టినారు ఎందుకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అప్పుల్లో కూరుకుపోయిందో గత బిఆర్ఎస్ పాలకవర్గంలో సభ్యులైన చల్లా హరిశంకర్ ఆ పార్టీ నేతలకు పూర్తి అవగాహన ఉంది.మా ప్రభుత్వం పై, మా మంత్రులపై అవాకులు చివాకులు పేలే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులను తీర్చడానికి, ఆ భారం ప్రజలపై పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పురోగతి సాధిస్తుంటే బిఆర్ఎస్ నేతలు ఏ విధంగా విమర్శలు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నాం. మంచినీటి సరఫరా పై బిఆర్ఎస్ నేతలు చేసిన విమర్శల్లో వాస్తవం లేదు, వీటిపై చర్చించేందుకు మేము సిద్ధం. బిఆర్ఎస్ పాలనలో మంచిగా ఉన్న రోడ్లను ధ్వంసం చేసి కొత్త రోడ్లు వేసే పేరుతో ప్రజాధనాన్ని వృధా చేస్తూ కమిషన్లు దండుకున్నారు తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదు, పెద్ద ఎత్తున అవినీతి కుంభకోణాలు చేసినారు లేని గుట్టలను సృష్టించి వాటిని తొలగించినట్లుగా లక్షల రూపాయలు కాజేసినారు. ఈ విధమైన అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నాం.

# హుస్నాబాద్ లో డిసెంబర్ 3న ముఖ్యమంత్రి పర్యటన..!



**హుస్నాబాద్ నవంబర్ 27 నినాదం :**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వచ్చేనెల మూడున పర్యటించిన నేపథ్యంలో గురువారం జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు సభాస్థలిని పరిశీలించారు హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని స్తూపం స్థలం వద్ద వస్తున్న సందర్భంగా ఇక్కడ ఏర్పాట్లను గ్రౌండ్ పరిశీలన మరియు హెలీ ప్యాడ్ ల్యాండింగ్ సంబంధించిన సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తితో పాటు కాంగ్రెస్ నాయకులు వల్లపు రాజు,బొలిశెట్టి సమ్మయ్య, గంపల శ్రీనివాస్ లావుడియా బిక్య నాయక్ లు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రగూడెం ప్రభుత్వ పాఠశాలలో చిన్నారుల చేత మట్టి పనులు

### అమానుష ప్రవర్తనతో గ్రామం ఉలిక్కిపాటు



**నల్లబెల్లి,నవంబర్ 27 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోచదువు నేర్పాల్సిన గురువు చిన్నారుల చేతుల్లో పార, కొడవలి తగిలించాడని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రుద్రగూడెం ప్రభుత్వ పాఠశాలలో చోటుచేసుకున్న ఈ అమానుష ఘటన స్థానిక ప్రజలను కుదిపేసింది. తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్య అనే వెలుగు ఇవ్వాలనే ఆశతో పాఠశాలకు పంపిస్తే అక్కడే పిల్లల చేతుల్లో పనిముట్లు పట్టించి మట్టిపనులు చేయించడం చూసి గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల అంటే పిల్లల భవిష్యత్తును మలిచే స్థలం. అక్కడ వారునేర్చుకోవాల్సింది అక్షరాలు, శీలం, సంస్కృతి, కలలు. కానీ ప్రధానోపాధ్యాయురాలే తమ బాధ్యతలను పక్కనబెట్టి పిల్లల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. టెక్నాలజీ ప్రపంచం వైపు పరుగులు పెడుతున్న ఈ యుగంలో చిన్నారుల చేతుల్లో పనిముట్లు ఇవ్వడం పట్ల ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో పేద కుటుంబాలు తమ పిల్లలు వెలుగు, పార పట్టి పని చేయకూడదనే ఆశతో ప్రభుత్వ స్కూళ్లకు పంపుతుంటారు. అయితే అక్కడే ఇలాంటి సంఘటనలు జరగడం వల్ల పేద తల్లిదండ్రుల హృదయాలు క్షోభకు గురవుతున్నాయి. మా పిల్లలు చదివి మా జీవితాన్ని మార్చుతారని ఆశిస్తూ స్కూల్ గుమ్మంలోకి పంపిస్తాం. కానీ ... ఆశ చల్లారిపోతుంది అని ఒక స్థానిక తల్లి వేదన వ్యక్తం చేసింది. ఈ సంఘటనతో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న దురభిప్రాయాలు మరింత పెరుగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై ఎంఈఓ, డీఈఓ స్థాయిలో తక్షణ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

## కాంగ్రెస్ మాజీ సర్పంచులు సహా పలువురు బిఆర్ఎస్‌లో చేరిక



**నల్లబెల్లి, నవంబర్ 27(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. నందిగామ గ్రామ మాజీ సర్పంచ్ తేజావత్ శత్రునాయక్, అర్షనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాలోతు రామ్‌లాల్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో కండువా కప్పుకొని బిఆర్ఎస్‌లో చేరిక కార్యక్రమం జరిగింది. బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం. తండాలు, గ్రామాలను అభివృద్ధి చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదే. ప్రజలకు చేరువైన పనిచేసే పార్టీ నాయకత్వం కావడంతో మేము బిఆర్ఎస్‌లో చేరుతున్నాం తెలిపారు.ఇద్దరు మాజీ సర్పంచులతో పాటు శనిగరం, నందిగామ, బిలియా నాయక్ తండాకు చెందిన పలువురు యువకులు కూడా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిలో వైనాల రమేష్, నీలం సమత్ రాజు, ఇస్లావత్ సంగులాల్, ఇస్లావత్ శ్రీకాంత్, ఇస్లావత్ నాగరాజు, ఇస్లావత్ రాజేందర్, ఇస్లావత్ మున్న తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, పాక్స్ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ ఎంపిటీసీలు, సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

### ఆదర్శ్ సురభి విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం):** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, కాబట్టి బాల్య వివాహాలను ఎవరు ప్రోత్సహించకూడదని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాల్య వివాహ ముక్త భారత్' అనే కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నవంబర్ 27 నుంచి మార్చి 8 వరకు ఆర్డీఎస్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ యాక్సెస్ టు జస్టిస్ ప్రోగ్రాంలో భాగంగా 100 రోజుల పాటు ఈ క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించ డం ప్రతి పౌరుడి బాధ్యత అని, బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లి చేయడం నేరమని చెప్పారు. బాల్య వివాహాల చట్టం ప్రకారం బాల్యవివాహాలు చేస్తే తల్లిదండ్రుల పైనే కాకుండా వివాహానికి హాజరైన వారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు గాని, చిన్నారుల పైన వేధింపులు గాని సమాచారం తెలిస్తే 1098 టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని విద్యార్థినిలకు సూచించారు. అమ్మాయిలను బాగా చదువు కోనిస్తే జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడ డానికి అవకాశం ఉంటుందని చెప్పారు. అలా కాదని బాల్యవివాహాలను ప్రోత్సహించి పెళ్లి చేయడం ద్వారా అమ్మాయిలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడే దిశగా అమ్మాయిలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. బాల్యవివా హాలకు సంబంధించి గత ఏడాది 36 మం దిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ బాల్య వివాహ రహిత భారతదేశం అనే లక్ష్యాన్ని సాధించడానికి అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో వందరోజుల ఇన్సెంటివ్ థీమాటిక్ ప్రచారాన్ని 2025 నవంబర్ మార్చి 8, 2026 వరకు చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ ప్రచారం మొదటి దశ 2025 నవంబర్ 27 నుండి ప్రారంభమై 2025 డిసెంబర్ 31 వరకు కొనసాగుతుందని చెప్పారు. రెండవ దశలో 2026 జనవరి 1 నుండి 31 వరకు, మూడవ దశ ఫిబ్రవరి 1 నుండి మార్చి 8 వరకు గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులపై ప్రత్యేక దృష్టి సారించి కమ్యూనిటీ స్థాయి యాజమాన్యాన్ని బలోపేతం చేస్తుందని చిన్నమ్మ థామస్ అన్నారు. వనపర్తి జిల్లాను కూడా బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి మనందరం కృషి చేయాలని చెప్పారు. పాఠశాలలు, కళాశాల లు, విద్యాలయాల ద్వారా అవగాహన కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెడుతుందని, చర్చలు, వ్యాస రచన పోటీలు, ప్రతిభ వేడుకలు, నోటీసు బోర్డులు, తరగతి గదులపై పోస్టర్లు తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. బాల్యవివాహాలు, బాల కార్మికుల నిర్మూలన కోసం దేవాలయాలు, మజీదులు, చర్చిలు, గురుద్వారా లు, వివాహ మందిరాలు వంటి మతపరమైన ప్రదేశాల్లో వివాహ సంబంధిత సేవ ప్రదాతలపై దృష్టి కేంద్రీకరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా "స్టాప్ చైల్డ్ మ్యారేజ్" పేరుతో బాల్యవివాహాలపై చిన్నారులు రూపొందించిన పెయింట్ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అనాథ బాలికకు ఆర్డీఎస్ తరఫున లక్ష రూపాయల స్కాలర్షిప్ సహాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి స్వరూపి హ్యాండ్ ప్రింట్ స్టాప్ చైల్డ్ మ్యారేజ్ బ్యానర్, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోస్టర్లు ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు బాల్య వివాహాలపై స్కిట్ డాన్సులు చేశారు. డిఆర్డిఓ ఉమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాంబాబు, జిసిడిఓ పాల్గొన్నారు.

# రైతుల గోస ఎవరికీ పట్టడం లేదు

**నెల రోజులకు పైగా కొనుగోలు కేంద్రాలలోనే మక్కుతున్న వరి ధాన్యం**

**పట్టించుకోని సివిల్ సప్లయ్ అధికారులు...ఇబ్బందుల్లో రైతాంగం**

**జిల్లా కలెక్టర్ కలుగజేసుకుని సమస్యను పరిష్కరించాలి**

**డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం) :** ఆరుగాలం శ్రమించి పండించిన పంట నెలరోజులకు పైగా కొనుగోలు కేంద్రాలలో మగ్గుతున్నా... రైతులు పడుతున్న గోస ఎవరికి పట్టడం లేదని బీసి పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం వనపర్తి మండలం అంకూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి ధాన్యం రాశులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధికారులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు పడుతున్న ఇబ్బందులను కళ్ళు తెరిచి చూడాలన్నారు.నెల రోజులకు పైగా కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు పడిగాపులు కాస్తూ తీవ్ర సమస్యలతో అక్కడే ఉండాల్సి వస్తుందన్నారు.ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ లావు రకం వడ్లను దించుకోకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సివిల్ సప్లయ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇది మళ్ళీ పునరావృతం అయితే రోజుకో ఎపిసోడ్ మాదిరిగా అధికారుల లీలలు బయట పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.రైతుల దీనస్థితి ఏ పార్టీ నాయకుడికి పట్టడం లేదని, రైతులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారని చెప్పారు.

## జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

### -జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ గౌడ్



**భూపాలపల్లి, నవంబర్ 27 (నినాదం):** జిల్లాలో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీస్ యాక్ట్ 1861 నిబంధనలు ( నవంబర్ 1 నుండి 30 వరకు) అమలులో ఉంటాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ గౌడ్ తెలిపారు. గురువారం ఎస్పీ సంకీర్త్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని చెప్పారు.నిబంధనలకు విరుద్ధంగా డీజే సౌండ్ సిస్టమ్ వినియోగించకూడదని, శాంతిభద్ర తలకు భంగం కలిగించే, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక చర్యలు చేపట్టరాదని సూచించారు. జిల్లాలో శాంతి భద్ర తల పరిరక్షణ కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తున్న నేపథ్యంలో ప్రజలు పోలీసులకు సంపూర్ణ సహకారం అందించాలని ఎస్పీ సంకీర్త్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## హత్యాయత్నం కేసులో వ్యక్తికి జైలు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మద్యం మత్తులో భార్యను, కొడుకును చంపాలనే ఉద్దేశ్యంతో గొడ్డలితో దాడి చేసి గాయపర్చిన వ్యక్తిపై నేరం రుజువు కావడంతో గురువారం భూపాలపల్లి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ఏ. నాగరాజు నిందితునికి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష రూ.5వేల జరిమానా విదిస్తూ తీర్పు వెలువరించారు. భూపాలపల్లి రాజీవ్ నగర్ కాలనీలో నివాసం ఉండే మార్త రాజేష్ మద్యానికి బానిసై తరచూ తన భార్య పిల్లలను కొడుతూ వేదిస్తుండేవాడు. అదే విధంగా 13 మార్చి 2023న మద్యం మత్తులో ఇంటికి వచ్చి తనను తాగవద్దని మందలిస్తున్న తన భార్య మార్త రమ, కొడుకు మార్త ఉదయ్ కుమార్‌లను చంపాలనే ఉద్దేశ్యంతో ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పథకం ప్రకారం ముందే తెచ్చుకొని ఇంట్లో దాచిన గొడ్డలితో దాడి చేసి గాయపర్చాడు. ఈ సంఘటనపై నిందితుని బావమరిది వేల్పుల శ్రావణ్ ఇచ్చిన పిర్యాదు మేరకు అప్పటి భూపాలపల్లి, ఎస్ఐ రామక్రిష్ణ నిందితునిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, నిందితున్ని అరెస్ట్ చేసి కోర్టులో సరియైన సాక్ష్యాదారాలతో చార్జ్ షీట్ ఫైల్ చేశారు. కోర్టు విచారణ సమయంలో అడిషనల్ పీపీ ఎండీ రఫీ వాదనలు వినిపించగా, ఏఎస్ఐ జి. వెంకన్న లైజన్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కోర్టు పీసీ లావణ్య కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టారు, విచారణలో నిందితుపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్షను ఖరారు చేశారు. ఈకేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్ధవంతంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారిని ప్రస్తుత భూపాలపల్లి ఎస్‌హెచ్ఓ నరేష్ కుమార్ , లైజన్ ఆఫీసర్ ఏఎస్ఐ వెంకన్న, సీడీఓ లావణ్యలను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అభినందించారు.

## బీజేపీ జిల్లా లీగల్ సెల్ ఏర్పాటు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ మద్దతు పొందిన సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్, ఎన్నికల ప్రక్రియలో చట్టపరమైన సహాయం అందించేందుకు జిల్లా లీగల్ సెల్ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని జిల్లా బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ అశోక్ రెడ్డి తెలిపారు. అభ్యర్థులకు నామినేషన్ ఫారం పూరించడం, పత్రాల పరిశీలన, అఫిడవిట్లు సిద్ధం, స్క్రూటినీ సమయంలో చట్టపరమైన సూచనలు వంటి సహాయాలను లీగల్ సెల్ అందిస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఏవైనా చట్టపరమైన సమస్యలు తలెత్తినప్పుడు తక్షణ స్పందన, అవసరమైన లీగల్ మార్గదర్శకం జిల్లాలో 24 గంటలు అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## సజావుగా ఎన్నికల నామినేషన్ ప్రక్రియ

### -ఎంపీడీవో యుగంధర్ రెడ్డి

**మునుగోడు నవంబర్ 27 (నినాదం):** మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఎన్నికల ప్రక్రియలో భాగంగా గ్రామాలలో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఎన్నికల వేడి మొదలైంది. ఆయా గ్రామపంచాయతీ ఆశావాహులుగా ఉన్న సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల నామినేషన్లు వేయడం జరిగిందని ఇప్పటి వరకు మును గోడు మండలంలో సర్పంచులకు 33, వార్డ్ మెంబర్లకు 244 నామినేషన్లు రావడం జరిగిందని క్లస్టర్లో నామినేషన్ వేయడానికి క్యూలో ఉన్నారని, ఎంపీడీవో యుగంధర్ రెడ్డి తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

**చింతపల్లి, నవంబర్ 27(నినాదం)** మండలంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కౌన్సిల్ సమావేశం మండల కార్యదర్శి పోలే వెంకటయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా సీపీఐ పార్టీ తరపున ప్రతి గ్రామ గ్రామాన సర్పంచి, వార్డ్ మెంబర్లలో నామినేషన్లు వేసి పోటీ చేయాలని అన్నారు.

### పోస్టర్లు కరపత్రాల ముద్రణలో

# కమిషన్ నిబంధనలు పాటించాలి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం)** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రచార పోస్టర్లు, కరపత్రాల ముద్రణలో ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రింటింగ్ ప్రెస్ యజమానులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో ఎన్నికల ప్రవర్తన నియమావళిపై సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా కరపత్రాలు, పోస్టర్ల ముద్రణలో ప్రింటింగ్ ప్రెస్ యజమానులు పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు.ప్రచార సామాగ్రి అయిన పోస్టర్లు, కరపత్రాల్లో కులం, మతపరమైన అంశాలను ప్రస్తావించరాదని, అదేవిధంగా వ్యక్తిగత విమర్శలు లేకుండా చూసుకోవాలని సూచించారు. పబ్లిషర్ నుండి ఫారం- ఎ లో డిక్లరేషన్ తీసుకోవాలని, ఫారం ఎ,బి తో పాటు ముద్రించిన 2 కరపత్రాలను జతపరచి కలెక్టరేట్ కు పంపించాలని సూచించారు. ముద్రించిన కరపత్రం లేదా గోడ పత్రిక పై ప్రింటింగ్ ప్రెస్ పేరు, చిరునామా ఖచ్చితంగా పేర్కొనాలని, అంతేకాకుండా పబ్లిషర్ పేరు ఫోన్ నెంబర్ ముద్రించాలన్నారు. ఎన్ని పేజీలు ముద్రించారు, అందుకు తీసుకున్న పైకం ఎంత అనే వివరాలు ఫారం - బి లో చూపెట్టాలని సూచించారు. ప్రింటింగ్ ప్రెస్ యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతా రాం, సెక్షన్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, ప్రింటింగ్ ప్రెస్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ ఉద్యోగులు



**చింతపల్లి, నవంబర్ 27 ( నినాదం):** దేవరకొండ ఆర్టీసీ డిపో ఉద్యోగులు తమ విధుల పట్ల నిజాయితీ చాటుకున్న సంఘటన గురువారం జరిగింది.దేవరకొండ నుంచి బయలుదేరిన హైదరాబాద్ బస్సులో ఓ మహిళా ప్రయాణికురాలు రూ. 1,10,000 విలువైన ఐఫోన్ ను బస్సులో మర్చిపోయి కర్మన్ ఘాట్ లో దిగిపోయింది. బస్ లో ఫోన్ ఉన్నట్లు గమనించిన కండక్టర్ వనం యాదగిరి, డ్రైవర్ మహమూద్ అలీ లు ఫోన్ ను భద్రపరిచి డిపో అధికారులకు తెలియజేశారు. విచారణ జరిపి హైదరాబాద్ ఎంజీబీఎస్ బస్ స్టేషన్ లో బాధిత మహిళకు ఫోన్ ను అందజేశారు. నిజాయితీగా వ్యవహరించిన కండక్టర్ ,డ్రైవర్లను డిపో ఇంచార్జ్ మేనేజర్ పడాల సైదులు అభినందించారు.

## మాజీ మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 27(నినాదం)** ఖిల్లా ఘనపురం మండలం మానాజీపేట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జెట్టి యాదయ్య, బండారి శ్రీశైలం, సొంతం ఆంజనేయులు గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి నివాసంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నాగయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కుమ్మరి శివకుమార్, నాయకులు చుక్కన్న, రాజ్ కుమార్, బుచన్న తదితరులు ఉన్నారు

## ఎన్నికల నామినేషన్ కేంద్రాలు

**కోదాడ/అనంతగిరి (నినాదం):** రెండో విడత జరిగే స్థానిక ఎన్నికలకు గాను కోదాడ, అనంతగిరి మండలాలలోని 36 గ్రామాలకు గాను 10 పెద్ద గ్రామాలను క్లస్టర్ కేంద్రాలలో నామినేషన్ స్వీకరిస్తున్నట్లు కోదాడ ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, అనంతగిరి ఎంపీడీవో హరి సింగ్ నాయక్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

**కోదాడ మండలంలో నామినేషన్ కేంద్రాలు**

కోదాడ మండల కేంద్రంలోని క్లస్టర్ లో నల్లబండగూడెం, కాపుగల్లు, గుడిబండ, గణపవరం క్లస్టర్ లో పోటీలో నిలబడే అభ్యర్థులు నామినేషన్లను దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నల్లబండగూడెం క్లస్టర్ లో... నల్లబండగూడెం, దొరకుంట, చిమిర్యాల, మంగళి తండా, కాపుగల్లు క్లస్టర్లో.... కాపుగల్లు కూచిపూడి, కూచిపూడి తండా రెడ్లకుంట, గుడిబండ క్లస్టర్లో... అల్వాల పురం, అడ్లూరు, గుడిబండ, తొగర్రాయి, గణపవరం క్లస్టర్లో.... గణపవరం,, బిక్యా తండా, రామలక్ష్మిపురం, ఎర్రవరం గ్రామాల పోటీలలో నిలబడే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

**అనంతగిరి మండలంలో నామినేషన్ కేంద్రాలు**

అనంతగిరి మండలంలోని క్లస్టర్ లో... త్రిపురవరం, అనంతగిరి ,వెంకట్రాంపురం, శాంతినగర్ ,గొండ్రియల, పాలవరం ,క్లస్టర్ లో పోటీలో నిలబడే అభ్యర్థులు నామినేషన్లు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. త్రిపురవరం క్లస్టర్లో.... త్రిపురవరం, వాయల సింగారం, వసంతపురం , అనంతగిరి క్లస్టర్లో... అనంతగిరి, కిష్టాపురం ,అమీనాబాద్, వెంకట్రాపురం క్లస్టర్లో.... వెంకటాపురం, పాత గోల్ తండా, ఖానాపురం, అజ్మీర తండా, కొత్త గోల్ తండా, శాంతినగర్ క్లస్టర్లో.... శాంతినగర్, బొజ్జగూడెం తండా, మొగలాయి కోట, లక్కవరం, గొండ్రియల క్లస్టర్లో.... గొండ్రియాల, కొత్తగూడెం, చనుపల్లి, పాలవరం క్లస్టర్ లో... పాలవరం పాలవరం తండా, గ్రామాలలో పోటీలలో నిలబడే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

## దీక్షా దివస్‌తో ఎన్నికలకు సమరభేరి మోగించాలి

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం)** దీక్షా దీవస్ తో స్థానిక సంస్థల ఎన్నికలకు సమం ᐟభేరి మోగించాలని, కెసిఆర్ దీక్ష దివస్ వల్లే రాష్ట్రం సిద్ధించిందని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి నివాస గృహంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్ గౌడ్ అధ్యక్షతన పట్టణ బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలుస రమేష్ గౌడ్ మాట్లాడుతూ అత్యంత ప్రతిష్టాత్మకంగా దీక్షా దివాస్ నిర్వహించాలని, నాయకులు, కార్యకర్తలు దీక్షా దివాస్ ప్రాముఖ్యతను వివరించి సమావేశానికి ప్రజలను హాజరు అయ్యేవిధంగా కృషి చేయాలని సూచించారు. 14ఏండ్ల ఉద్యమం,10ఏండ్ల కెసిఆర్ సుపరిపాలన నేటి యువతకు అవగాహన కలిగే విధంగా కార్యక్రమాలు పార్టీ నిర్వహిస్తుందని, ఈ సమావేశంలో పట్టణ కార్యవర్గం కీలక పాత్ర పోషించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, ఆవుల రమేష్, విజయ్ కుమార్, ఉంగ్లంతిరుమల్, బండారు కృష్ణ, కంచ రవి, సమద్, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్‌రహీమ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు



**చింతపల్లి, నవంబర్ 27 (నినాదం)** మండలంలోని చాకలి శేరి పల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బి ఆర్ ఎస్.పార్టీ ని వీడి తిరిగి కాంగ్రెస్ పార్టీ సొంత గూటికి చేరుకున్నట్లు తెలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సమక్షంలో గురువారం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్ బొల్లగోని మల్లమ్మ జంగయ్య గౌడ్, బి. బుచ్చయ్య ,కేశగోని వెంకటేష్ గౌడ్ ,గడిగ లింగం గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల రామ కృష్ణ , లతో పాటు పార్టీ లో చేరిన వారిలో కేశగోని యాదయ్య , పగడాల జంగయ్య, పగడాల సైదులు, కేశగోని మల్లేష్ , కె. రవి ,బూడిద నర్సింహ ,బూడిద యాదయ్య, బూడిద శివ, కేశగోని జంగయ్య, బి. చిన్న మల్లయ్య, గ్యార భాస్కర్ ,పోలె ప్రవీణ్ , పగడాల శివానంద్, తదితరులు ఉన్నారు.

## దీక్షా దివస్‌ను జయప్రదం చేయాలి

### కోదాడ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



**కోదాడ (నినాదం):** ఈనెల 29న నిర్వహించే దీక్షా దివస్‌ను విజయవంతం చేయా లని పార్టీ శ్రేణులను కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కోరారు. గురువారం ఆయన మాట్లాడు తూ... తెలం గాణ ఉద్యమ చరిత్రలో కెసిఆర్ పాత్ర ఒక సువర్ణ అధ్యాయ మన్నారు. గోల్కొండ కోట నుం డి ట్యాంకుబండ్ వరకు పల్లె ప్రాంగణం నుండి పార్లమెంట్ గదుల వరకు ఆత్మగౌరవ తెలంగాణ కలలు కార్యరూపం దాల్చింది మాత్రం కెసిఆర్ నడిపిన ఉద్యమమే అన్నారు.కేసీఆర్ మొక్కవోని దీక్షతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైందని అన్నారు. నీళు నిధులు, నియామకాలలో తెలం గాణ ప్రాంతానికి జరుగుతున్న వివక్షతను తొలగించాలంటే స్వరాష్ట్ర ఏర్పాటే మార్గమని గుర్తించి కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన 29 నవంబర్ 2009 రోజు దీక్షా దివస్ అని గుర్తుచేశారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న దీక్షా దివస్‌ను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరుల త్యాగం, కేసీఆర్ దీక్ష వలనే స్వరాష్ట్ర కల సాకారమైందన్నారు.

## హెూరాహెూరీగా జాతీయస్థాయి క్రీడా పోటీలు



**కోదాడ (నినాదం):** కోదాడ పట్టణంలోని సెయింట్ జోసఫ్స్ సీసీఆర్ విద్యా నిలయంలో నిర్వహించిన 19వ సీఎస్ఏ జాతీయ స్థాయి క్రీడా పోటీలు రెండవ రోజు గురువారం ఉత్సాహంగా, పోటాపోటీగా కొనసాగాయి. ప్రిన్సిపాల్ ఆన్ జ్యోతి పర్యవేక్షణలో క్రీడాల కన్వీనర్ సిస్టర్ ఉడుముల ఉడుముల శౌరీలు, కరస్పాండెంట్ సిస్టర్ నక్షత్రం రెండో రోజు క్రీడలను ప్రారంభించారు.సీనియర్, జూనియర్ విభాగాలలో వాలీబాల్, బాస్కెట్‌బాల్, కోకో, కబడ్డీ, త్రోబాల్, అథ్లెటిక్స్‌లోనూ క్రీడాకారులు సత్తా చాటారు. జాతీయ స్థాయిలో ఇటువంటి క్రీడలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఐక్యత, స్నేహభావం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని కన్వీనర్ ప్రొవెన్షియల్ మంగళగిరి ఉడుముల శౌరీలు తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ,కర్ణాటక, తమిళనాడు నుంచి వచ్చిన విద్యార్థులు ఒకే వేదికపై తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. క్రీడలను చూసేందుకు ప్రేక్షకులు భారీగా పాఠశాలకు తరలిరావడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొన్నది.

### కొనసాగుతున్న

## నిత్య అన్నదానం



**కోదాడ/అనంతగిరి(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు పేరుపేరునా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 52 వ రోజు బుధవారం 160 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు.దాతలుగా కొండపల్లి రామచుడమ్మ - లక్ష్మీ నారాయణ రావు జ్ఞాపకార్థం వారి మనవడు కొండపల్లి రాధాకృష్ణ యూఎస్ఏ వారు దాతలుగా వ్యవహరించారు.కొండపల్లి వాసు గురుస్వామి, ఉదయ్,సంగబోయిన అంతయ్య, పాలిక నరసింహారావు కొమెర వెంకన్న, గాదం శ్రీను,పోలిశెట్టి నరసింహారావు,సురుగు కృష్ణ, పాలూరి లింగయ్య పాల్గొ న్నారు...

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి




**కోదాడ (నినాదం):** నేటి యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని , మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి అన్నా రు. పట్టణంలో డి.ఎస్.పి కార్యాలయంలో బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో అనే పోస్టర్‌ను డీఎస్పీ చేతు ల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మత్తుతో ఎన్నో కుటుంబాలు చిత్తు అయిపోతున్నాయి అని అన్నారు. ఆ మత్తు వలన విచక్షణకు కోల్పోయి ఎన్నో నేరాలకు పాల్పడుతున్నారని ఈ నేపథ్యంలో వారి జీవితాన్ని సైతం కోల్పోతున్నారని వారన్నారు. ఈ మత్తు పదా ర్థాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఇంచార్జి నల్ల. అఖిల్ పటేల్ పాల్గొన్నారు.

# బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డిని కలిసిన న్యాయవాదులు

**ఎమ్మెల్యే తీరు సరైంది కాదు**
**జిల్లాకేంద్రంలోనే కోర్టు ఏర్పాటు చేయాలి**
**న్యాయవాదులకు అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే గుజ్జుల**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం):** న్యాయవాదుల పై ఎమ్మెల్యే తీరు సరైంది కాదని బి.జె.పి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామ కృష్ణారెడ్డి అన్నారు.ఎన్నికలకు ముందు ఒకమాట..ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరోమాట మాట్లాడటం విడ్డూరంగా ఉందని పెద్దపల్లి బి.జె.పి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల ఆగ్రహం వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రం లోనే జిల్లా న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ సభ్యులు గుజ్జులను కలిసి మద్దతు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికల్లో గెలవడానికి ప్రజలకు లేనిపోని ఆశలను చూపించి, గెలిచిన అనంతరం తప్పించుకుని తిరిగడం మంచిది కాదన్నారు. ప్రజాజీవితంలో ఉన్నవారు ఇతరుల పట్ల మర్యాదను కలిగి ఉండాలని, పదవులు శాశ్వతం కాదని హితవు పలికారు.న్యాయవాదుల పట్ల ఎమ్మెల్యే విజయరమణారావు వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు.జిల్లా కేంద్రంలోనే న్యాయ స్థానాన్ని ఏర్పాటు చేయాలని విజయరమణారావుకు సూచించారు. న్యాయవాదులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, ఆందోళనలు తీవ్రతరం కాకముందే అందరికీ అందుబాటులో ఉండేలా కోర్టు ప్రాంగణాన్ని నిమ్మించాలని డిమాండ్ చేశారు. గుజ్జులను కలిసిన వారిలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్, సభ్యులు మామిడిపల్లి శరత్,ఠాకూర్ క్రిష్ణ క్రాంతి సింగ్,రమేష్ గౌడ్, సొన్నాయిటంకం అశోక్,ఆసరి రమేష్, మౌటం శ్రీనివాస్,పుట్ట శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# పోలీసులకు పట్టుబడ్డ కాపర్ వైర్ దొంగలు



**ధర్మారం నవంబర్ 27 (నినాదం) :**మండి మేడారం గ్రామంలో ఉన్న 400 కే.వి సబ్‌స్టేషన్ ఫీడర్ కాపర్ వైరు 820 మీటర్లు గల వైరును సబ్ స్టేషన్లు వెనుకవైపున ఉన్న ఎమర్జెన్సీ గేట్లు తెరిచి ఎత్తుకపోయారు దానిని పోలీసులు ఈరోజు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేస్తుండగా వీరి పైన అనుమానం రాగా వారిని ప్రశ్నించగా దొంగతనాన్ని కమ్మలి వెంకటేష్ రేవెల్లి కొమురయ్య బొమ్మ గాని రాజశేఖర్ భామండ్ల శ్రీకాంత్ లు ఒప్పుకున్నారు. అనంతరం వీరి పైన కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఎన్నికల పరిశీలకులు అయేషా మస్రత్ ఖాన్‌ను
# మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 27.(నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాకు పరిశీలకులుగా నియమించబడి, జిల్లా కేంద్రానికి చేరుకున్న ఆయేషా మస్రత్ ఖాన్ ను, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఉదయం అటవీ శాఖ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్, అబ్జర్వర్ కు పూల మొక్కను అందించారు. అనంతరం ఎన్నికలకు సంబంధించి పలు అంశాలపై ఇరువురు చర్చించారు. పరిశీలకులను కలిసిన వారిలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# ది స్కౌట్స్ అండ్ గైడ్స్ నిర్మల్ డిస్టిక్ ఆర్గనైజింగ్ కమిషనర్‌గా రాచకొండ ప్రశాంత్



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 27.(నినాదం):** జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన రాచకొండ ప్రశాంత్ ను నిర్మల్ జిల్లా ది స్కౌట్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ గా రాచకొండ ప్రశాంత్ ని నియమిస్తూ తెలంగాణ స్టేట్ ది స్కౌట్ అండ్ గైడ్స్ ఆర్గనైజింగ్ కమిషనర్ అశోక్ రాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపినారు. జన్నారం మండల వాసి నిర్మల్ జిల్లాకి ఎస్ జీ ఓ కమిషనర్ గా నియమించబడినందుకు రాచకొండ ప్రశాంత్ కు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావు సవాల్‌కు
# సీఎం, ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, నవంబరు 27 (నినాదం):** మాజీ మంత్రి హరీష్ రావు చేసిన సవాల్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మక్కన్ సింగ్ సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. హరీష్ రావు మాటలను వక్రీకరించి, స్థాయి దాటి అనుచిత పదజాలంతో మాట్లాడిన కాంగ్రెస్ నేతలను ఆయన తీవ్రంగా విమర్శించారు.రామగుండానికి 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ కు 10 వేల 880 కోట్ల రూపాయలతో క్యాబినెట్ లో ఆమోదం లభించడం విదితమేనని, ఎన్టీపీసీ 7 రూపాయలు ఒక యూనిట్ చొప్పున ప్లాంట్ నిర్మిసామంటే బయట మాకు 5 రూపాయలకే దొరుకుతుందని ప్లాంట్ నిర్మాణానికి 6 ఎళ్ల సమయం పడుతుందని అసెంబ్లీ లో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం జరిగిందని అన్నారు. ఈ 10 వేల 880 కోట్ల రూపాయలు తో ప్లాంటు నిర్మాణం అంటే ఒక్క యూనిట్ 8 రూపాయలు పడే అవకాశం ఉందని ఈ విషయం పై మాట్లాడినా మాజీ మంత్రి హరిష్ రావు దిష్టి బోమ్మను స్ధానిక కాంగ్రెస్ నాయకులు దహనం చేయడం సరైంది కాదన్నారు. హరిష్ రావు దిష్టి బోమ్మ దహనం చేసిన వారిపై కేసు నమ్మెదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, పాముకుంట్ల భాస్కర్, కల్వచర్ల కృష్ణ వేణీ, బాదే అంజలి, గాధం విజయ, నాయకులు అచ్చె వేణు, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, బోడ్డుపల్లి శ్రీనివాస్, నారాయణదాసు మారుతి, జక్కుల తిరుపతి, మేడి సదానందం, ముద్దసాని సంధ్యా రెడ్డి, తోకల రమేష్, సట్టు శ్రీనివాస్, బుర్ర శంకర్, బుర్రి వెంకటేష్, నీరటీ శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావన్, చింటూ, బాలరాజు, పద్మ ,రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్రోద్యమంలో జాతినిజాగృతం చేసిన గీతం వందేమాతరం

**దేశభక్తి భావాలకు పునాది జాతీయగీతం**
**బీజేపీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్**



**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం):** వందే మాతరం ఆలపించి 150యేళ్ళు పూర్తయిన సందర్భంగా 150మంది విద్యార్థులతో గీతాన్ని ఆలపించారు. వందేమాతర కార్యక్రమ అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బి.జె.పి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి హాజరై మాట్లాడుతూ, 1875 లో బంకించంద్ర ఛటర్జీ వందేమాతర గీతాన్ని రచించారని తెలిపారు.భారత స్వాతంత్ర్య పోరాటానికి హృదయ స్పందనగా, ప్రజలను ఐక్యంగా నిలబెట్టిన శక్తివంతమైన జాతీయ నినాదంగా ఈ గీతం నిలిచిందని గుర్తు చేశారు. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన నిరసనల్లో వందేమాతరం నినాదం గర్జించిందన్న వారు,ఈ నినాదం స్ఫూర్తితో విద్యార్థులు,యువకులు,మహిళలు, రైతులు అందరూ వీధుల్లో ఆందోళనలు చేశారన్నారు. జాతీయవాదం,జాతి సమైక్యత, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఈ నినాదం ప్రజలను విశేషంగా ఉత్తేజితులను చేసిందని వివరించారు.స్వదేశీ ఉద్యమంలో వందేమాతరం ప్రముఖ నినాదంగా మారిందన్నారు.బాలగంగాధర తిలక్, లాలా లజపతిరాయ్,భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి యోధులకు ఈ నినాదం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధుల యుద్ధ నినాదమై పోయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లా మనోహరరెడ్డి,శిలారపు పర్వతాలు, సోమారపు లావణ్య,కోమల్ల మహేష్ తంగేడ రాజేశ్వరరావు,పోల్సాని సంపత్ రావు,కాసిపేట శివాజీ, మహేందర్ యాదవ్, పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్,కారంగుల శ్రీనివాస్, చిలువేరు సంపత్, వొల్లే తిరుపతి,ఈర్ల శంకర్,మేకల శ్రీనివాస్, కావేటి రాజగోపాల్,ఎర్రోళ్ల శ్రీకాంత్,ఉప్పు కిరణ్,గుడ్ల సతీష్,సురేందర్,ముంజ రాజేందర్,గాదాసి సతీష్, సాయికుమార్,బండి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రెగ్యులర్ మెడికల్ బోర్డు నిర్వహించాలి

**తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి**



**గోదావరిఖని నవంబరు 27 ( నినాదం):** మాయమాటలతో సింగరేణి కార్మికులను మభ్యపెట్టకుండా రెగ్యులర్ మెడికల్ బోర్డు ను తక్షణమే నిర్వహించాలని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై మాసంలో జరిగిన మెడికల్ బోర్డుతో పాటు ఇటీవల జరిగిన మెడికల్ బోర్డుతో కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరలేదని ఆరోపించారు. 129 మంది కార్మికుల కోసం ఇటీవల నిర్వహించిన మెడికల్ బోర్డుకు 128 మంది హాజరుకాగా, వీరిలో 125 మంది అడ్వైస్డ్ మెడికల్ బోర్డు కు చెందిన వారని, మిగతా నలుగురు రెఫరల్ మెడికల్ బోర్డుకి చెందిన వారని తెలిపారు. యాజమాన్యం రెఫర్ చేసిన వారికి కూడా ఎలాంటి న్యాయం జరగకుండా బోర్డు నిర్వహణ తీరు కనిపిస్తోందని విమర్శించారు. బోర్డుకు హాజరైన వారందరి పరిస్థితిని యాజమాన్యం పరిశీలించి, సరైన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అలాగే, డిపెండెంట్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారిని ఇంకా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే రెగ్యులర్ మెడికల్ బోర్డును నిర్వహించాలని డిమాండ్ చేశారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి మాట్లాడుతూ ఏఐటీయూసీ కుదుర్చుకున్న ఒప్పందం వల్ల మైనింగ్ స్టాఫ్ కు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. సుటేబుల్ జాబ్ ఇవ్వకుండా మైనింగ్ స్టాఫ్ కు అన్యాయం చేయడం అమానుషమని ఖండించారు.ఈ విలేకరుల సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, పోలాడి శ్రీనివాసరావు, చిలకలపల్లి శ్రీనివాస్, వడ్డపల్లి శంకర్, చెల్పూరి సతీష్, సురేష్, రమేష్, జోసఫ్, శంకర్, అన్వేష్ రెడ్డి, మక్సుద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు రుణ లక్ష్యసాధనలో పురోగతి సాధించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 27(నినాదం) :** బ్యాంకర్లు 2025-26 వార్షిక సంవత్సరం ఋణ లక్ష్య సాధనలో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భావన సమావేశ మందిరంలో నిర్వహించిన వార్షిక సంవత్సరం 2వ త్రైమాసిక సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్ జోషి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్ డి ఓ శ్రీనివాస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ రితీష్ కుమార్ గుప్తా, నాబార్డ్ డి డి ఎం వీరభద్రుడు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు లతో కలిసి హాజరై బ్యాంకులవారీగా రుణాలు, బ్యాంకు లింకేజీ, వ్యవసాయ ఆధారిత రుణాలు, పంట రుణాలు, గృహ నిర్మాణ రుణాలు, విద్యా రుణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు నిర్దేశిత రుణ లక్ష్యాలను సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన, జన్ ధన్ యోజన, ముద్ర రుణాలు, ఆధార్ అనుసంధానం, బ్యాంకు లింకేజీ, ఎస్ సి రుణాలు, ట్రైకార్ రుణాల లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. వ్యవసాయ ఆధారిత యంత్రాలు, సోలార్ ఫెన్సింగ్ అలాంటి వాటిపై రైతులకు రుణాలు అందించి ప్రోత్సహించాలని, గృహ నిర్మాణాల రుణాల పురోగతిని సాధించాలని, స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి రుణ మంజూరు చేసి ఆర్థిక బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. డి పి ఎం లు, ఏ పి ఎం లు, బ్యాంకు అధికారులను సంప్రదించి రుణ లక్ష్యాలు పూర్తి స్థాయిలో సాధించేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అశోక్, మెప్మా పి. డి. మోతిరామ్, సెర్ప్ డి పి ఎం, ఎ పి ఎం, బ్యాంకు మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాకు చెక్ జిల్లా వ్యాప్తంగా
# 12 చెక్ పోస్టుల ఏర్పాటు

**"నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు"**
**ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హెచ్చరిక**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 27.(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు నిర్మల్ జిల్లా పోలీసులు విస్తృత భద్రతా చర్యలను చేపట్టారు. ఈ క్రమంలో, జిల్లా వ్యాప్తంగా 8 ఇంటర్‌స్టేట్ చెక్ పోస్టులు, 4 ఇంటర్-డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు మొత్తంగా 12 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల సమయంలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మద్యం సరఫరా, డబ్బుల పంపిణీ, మరియు ఇతర ఎన్నికల నిబంధనలకు విరుద్ధమైన చర్యలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

12 చెక్ పోస్టుల వివరాలు:
ఇంటర్‌స్టేట్ చెక్ పోస్టులు
సారంగాపూర్ -రామ్‌సింగ్ తాండా చెక్ పోస్ట్
కుబీర్ మండలం మూడు చెక్ పోస్టులు:
- సిర్పెల్లి హెచ్ చెక్ పోస్ట్
- సేవాలాల్ తాండా చెక్ పోస్ట్
- డోడర్న తాండా చెక్ పోస్ట్
కుంటాల- దౌనెల్లి తాండా చెక్ పోస్ట్
తానూరు- రెండు చెక్ పోస్టులు:
బెల్ తరోడ చెక్ పోస్ట్
జవుల -బి చెక్ పోస్ట్
బాసర- రెండు చెక్ పోస్టులు:
బిద్రెల్లి చెక్ పోస్ట్
ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు
బాసర - గోదావరి బ్రిడ్జి చెక్ పోస్ట్
ఖానాపూర్ - బాదనకుర్తి చెక్ పోస్ట్
కడెం - పాండవపూర్ చెక్ పోస్ట్
సోన్ - గంజాల్ టోల్ ప్లాజా చెక్ పోస్ట్

ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టుల వద్ద అదనపు పోలీసు సిబ్బందిని నియమించినట్టు ఎస్పీ తెలిపారు. 24 గంటలు, షిఫ్ట్‌ల వారీగా వాహనాలు, వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, అక్రమంగా తరలించే నగదు, మద్యం, ఆయుధాలు మరియు ఇతర ప్రలోభకర వస్తువులను అడ్డుకునేందుకు ప్రత్యేక బృందాలు మోహరించారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అనుచిత చర్యలకు తావివ్వకుండా పర్యవేక్షణను బలోపేతం చేసినట్టు, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక పర్యటనలు, రాత్రి గస్తీలు పెంచినట్టు ఎస్పీ వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద కదలికలు కనిపించిన వెంటనే సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.




## అంతర్గాం మండలంలో
# ఎంసీసీ అమలు

**అధికారులతో తహసిల్దార్ సమీక్ష సమావేశం**



**గోదావరిఖని నవంబరు27(నినాదం):** అంతర్గాం మండలంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో భాగంగా చేపట్టాల్సిన చర్యలపై పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ రవీందర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ప్రతి ఉద్యోగి క్రమశిక్షణ, నిష్పాక్షపాత ధోరణిని పాటించాలని సూచించారు. మీటింగ్‌లు, ర్యాలీలు నిర్వహించాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి అని తెలియజేశారు.ప్రభుత్వ భవనాలు, కార్యాలయాలు, గుడులు, చర్చిలు, మసీదులు వంటి కమ్యూనిటీ ఆస్తులను వ్యక్తిగత లేదా రాజకీయ ప్రయోజనాలకు వాడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని శాఖల అధికారులకు ఆదేశించారు. ఎంసీసీ ఉల్లంఘనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో సిడిపిఓ అలేఖ్య పటేల్, నాయబ్ తహసిల్దార్ మల్యాల తిరుపతి, ఎంపీఓ వేణుమాధవ్, గిరిధావర్లు శ్రీమాన్, రమేష్, హెచ్‌సీ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ పాలన అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలపై ఏమైనా
# ఫిర్యాదులు ఉంటే సంప్రదించవచ్చు

**గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖాన్**

**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 27.(నినాదం):**జిల్లాలో మూడు దశల్లో నిర్వహించబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే ప్రజలు తమను సంప్రదించవచ్చునని జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని అటవీ శాఖ వసతి గృహం నందు తాము అందుబాటులో ఉంటామని, ఎన్నికలపై ఫిర్యాదులను ఇవ్వాలనుకున్నవారు నేరుగా సంప్రదించి, ఫిర్యాదులు ఇవ్వవచ్చన్నారు. లేదా 9959284786 ఫోన్ నెంబర్ ద్వారానైనా ఫిర్యాదులపై సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. observergpnirmal@gmail.com మెయిల్ ఐడి ద్వారానైనా ఫిర్యాదులను వ్యక్తపరచవచ్చునని వివరించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఫిర్యాదులను నిర్భయంగా ఇవ్వవచ్చు నని జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలకులు ఆ ప్రకటనలో తెలిపారు.

# అన్నదాన ప్రభువే.. శరణం అయ్యప్ప

**చైర్మన్లు..అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు**
**ప్రతిరోజు 150 నుండి 200 మందికి బిక్ష**
**మాలాదారులకు నిత్య సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆలయ కమిటీ**





**సుల్తానాబాద్, నవంబర్ 27(నినాదం):** అయ్యప్ప స్వాములకు నిత్య సేవలందిస్తున్న ఆ లయ కమిటీ చైర్మన్బుచ్చిరెడ్డిని జిల్లాగ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాలప్రకాష్ రావు లు కొనియాడారు.గురు వారం సుల్తానాబాద్మున్సిపల్ కేంద్రం లోని నీరుకు ల్ల రోడ్డు లో గల అయ్యప్ప స్వామి ఆలయంలో ని త్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మాజీ స ర్పంచ్ ఐల రమేష్, పిఏసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ తో కలిసి వారు ప్రారంభించారు. అయ్య ప్ప ఆ లయంలో ఈ నెల 27 నుంచి 45 రోజులపాటు అ న్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగుతుందని ఆయన అన్నారు.అంతకు ముం దు పూజారి సద్దనపురవీంద్ర చారి అయ్యప్ప స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సం దర్భంగా పాత్రికేయులకు శాలువాతో ఘనంగా స న్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ శనిగరపు శంకరయ్య, జిల్లా రైస్ మిల్లుల అసోసి యేషన్ సంక్షేమ సంఘం అధ్యక్షులు నగునూరి అశోక్ కుమార్, మాదురి ప్రసాద్ , శ్రీవేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ పల్ల మురళీధర్, శివాల యం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ,పన్నాల రాములు ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ డై రెక్టర్ సామల యమున హరికృష్ణ, అంతటి లక్ష్మణ్ గౌడ్, అంతటి అభినవ్ గౌడ్, రాజు,అయ్యప్ప మాలధారణ స్వాములు, భక్తులు తదిత రులు పాల్గొన్నారు.ం

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

**అభినందించిన జిల్లా అధ్యక్షుడు కోడెం అజయ్**



**సుల్తానాబాద్, నవంబర్ 27(నినాదం) :** రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్పోటీలకు ఎంపికైన ఐ పీఎస్ విద్యార్థులను పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్ని స్ అధ్యక్షుడు కోడం అజయ్ అభినందించారు. జి ల్లా స్థాయిల పోటీలలో మంచిప్రతిభ కనబరిచి రా ష్ట్ర స్థాయి పోటీలకుఇండియన్ పబ్లిక్ పాఠశాల వి ద్యార్థులు ఎంపికయ్యారు.సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఐపిఎస్ లో ఈనెల 15న పెద్దపల్లి జి ల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ని ర్వహించిన పోటీలలోఇండియన్ పబ్లిక్ పాఠశాల 20 మంది విద్యార్థులు 13,15,19 సంవత్సరాల బాల బాలికల విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపిక య్యారు.రాష్ట్రస్థాయి ఎంపికైన క్రీడాకారులను ఐ పీఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ,సంజీవ్ కు మార్ అభినందించారు.ఎంపికైన విద్యార్థులు ఈ నెల 28 తేదీ నుండి 30 వ తేదీ వరకు హైదరాబా ద్ లోజరిగే రాష్ట్రస్థాయిపోటీలలో పాల్గొననున్నా రు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపా ధ్యాయులు సత్యం, శివ, సతీష్, మమత, విద్యా ర్థులు పాల్గొన్నారు.

## నిమ్స్ ఆస్పత్రిలో రవీందర్‌ను పరామర్శించిన
# టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ

**యూనియన్ తరపున పూర్తి అండగా ఉంటామని భరోసా**
**త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్ష**



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 27.(నినాదం):** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూ డబ్ల్యూజే) నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్ మోకాలి చిప్ప శస్త్రచికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలుసుకున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే. విరాహత్ అలీ, గురువారం సాయంత్రం ఆసుపత్రిని సందర్శించి రవీందర్‌ను పరామర్శించారు. రవీందర్ ఆరోగ్య పరిస్థితి, శస్త్రచికిత్స వివరాల గురించి ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని విరాహత్ అలీ అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా రవీందర్ పాత్ర, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా విరాహత్ అలీ కొనియాడారు. ఆపరేషన్ అనంతర చికిత్స, తదుపరి రికవరీకి ఎలాంటి అవసరమున్నా, ఆర్థిక సహాయం లేదా ఇతర ఆసుపత్రి సంబంధిత అవసరాలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని రవీందర్‌కు ఆయన సూచించారు. యూనియన్ తరపున అన్ని విధాలా అండగా ఉంటూ, సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, టీయూడబ్ల్యూజే తమ సభ్యులకు ఆరోగ్య పరమైన ఆపద సమయాల్లో తోడుగా నిలబడాలనే లక్ష్యంతో పనిచేస్తుందని, జర్నలిస్టుల ఆరోగ్య సంక్షేమానికి యూనియన్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రవీందర్ త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు, హైదరాబాద్ స్థానిక జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో 'పురుషోత్తముడు'



కుటుంబ నేపథ్యం ఇలా...

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబర్ 27 (నినాదం):** ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశ్యంతో నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు ఏ చిన్న ఆపద వచ్చినా లేదా ఏ చిన్నపాటి సమస్య ఎదురైనా క్షణం ఆలోచించకుండా వెనువెంటనే సమస్య పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న బూర్గుపల్లి పురుషోత్తం గౌడ్ అంటే ఆ ప్రజలకు సుపరిచితమే. ముఖ్యంగా మహబూబ్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఏనుగొండ 5వ వార్డు ప్రజలకు ఆయనంటే ఎంతో అభిమానం. తన సొంత ఖర్చులతో వార్డు అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తున్న పురుషోత్తం గౌడ్ ను ఏనుగొండ ప్రజలు ఆదర్శంగా తీసుకుంటూ ముందుకు వెళ్తున్నారు.

మహబూబ్ నగర్ పట్టణంలోని ఏనుగొండ 5వ వార్డుకు చెందిన పోలీస్ చిన్న రంగయ్య పోలీస్ శాఖలో 36 ఏళ్ల పాటు పని చేసి పదవి విరమణ పొందారు. ఉద్యోగ రీత్యా మంచి పేరు తెచ్చుకున్న ఆయన పదవి విరమణ అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి చురుకైన పాత్ర పోషించి పార్టీ ఎదుగుదలకు, ప్రజా సేవకు అంకితమయ్యారు. ఆయన మనుమడే బూర్గుపల్లి పురుషోత్తం గౌడ్. తన తాత ఆశయాలకు అనుగుణంగా పురుషోత్తం గౌడ్ ప్రజాసేవలో నిమగ్నమయ్యారు. తన తండ్రి యాదయ్య కూడా పోలీస్ శాఖలో పని చేసి పదవి విరమణ పొందారు. పురుషోత్తం గౌడ్ వ్యాపార రీత్యా రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన కూడా నిత్యం ఎంతో బిజిగా ఉన్నా ప్రజలకు ఎక్కువ సమయాన్ని కేటాయించి ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ వారి మధ్య ఉండడం ఆయనకు ఎంతో ఇష్టం. ఆయన కూడా మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో చూరుకైనా పాత్ర పోషిస్తు వస్తున్నారు. అందులో భాగంగా ఈయన సేవలను గుర్తించిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం



2009 ఏడాదిలో మణ్యంకొండ దేవస్థానం కమిటీ మెంబర్ గా అవకాశాన్ని కల్పించింది. ఇలా ఎన్నికై రెండున్నర ఏళ్ల దేవాలయ అభివృద్ధికి నిరంతరం పాటు పడ్డారు. అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీలో పట్టణ ప్రధాన కార్యదర్శి వంటి కీలకమైన పదవులను ఆయన చేపట్టారు. వ్యాపార రీత్యా రియల్ ఎస్టేట్ వ్యాపారి కావడంతో ఆయన 2021 ఏడాది నుంచి 2024 ఏడాది మధ్య కాలంలో మహబూబ్ నగర్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులుగా పని చేశారు. అనంతరం ఈ ఏడాది ఎన్నికైన కొత్త కమిటీకి గౌరవ అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు.

**సొంత నిధులతో వార్డులో అభివృద్ధి పనులు**

తాను పుట్టిన గడ్డకు ఉపకారం చేయాలనే సంకల్పంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు బూర్గుపల్లి పురుషోత్తం గౌడ్ ముందుకు వెళ్తున్నారు. తాను పుట్టి పెరిగిన ఏనుగొండ వార్డును అన్నీ రకాలుగా అభివృద్ధి రంగంలో దూసుకుపోవాలనే ఉద్దేశ్యంతో తాను కష్టపడి సంపాదించిన సొంత నిధులను సహితం వార్డు అభివృద్ధి కి ఖర్చు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతూ పలువురికి ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారు. ఏనుగొండలోని వాసవి కాలనీ పార్కును తన సొంత నిధులను ఖర్చు చేసి పార్కును నిర్మించారు. అలాగే వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా తన సొంత ఖర్చులతో కాలనీలో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు, డ్రైనేజీ నిర్మాణం, ముళ్ల పొదల తొలగింపు, పైపులైన్ల ఏర్పాటు, మొక్కలు నాటడం, ఓపెన్ డ్రైనేజీ వంటి పనులను పూర్తి చేయడంతో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది.

**స్థానిక ఎమ్మెల్యే అండతో వార్డు అభివృద్ధి**

బూర్గుపల్లి పురుషోత్తం గౌడ్ కుటుంబానికి మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ నేపథ్యం ఉండడంతో కలిసి వచ్చింది. కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అండ తో ఏనుగొండ వార్డుకు కావాల్సిన నిధులను తీసుకురావడంలో ఆయన కీలకంగా వ్యవహరిస్తూరనే చెప్పవచ్చు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాల అమలులో



## 5వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు

ఎమ్మెల్యే సహకారంతో మారిన
ఏనుగొండ వార్డు రూపురేఖలు
నిత్యం ప్రజల మధ్య ఉండే
నాయకుడిగా మంచి గుర్తింపు
ఇప్పటికే పలు పదవులకు వన్నె తెచ్చిన వైనం
ఆయనే కాంగ్రెస్ నాయకులు
బూర్గుపల్లి పురుషోత్తం గౌడ్



కూడా తనదైన పాత్ర పోషిస్తూ స్థానిక ప్రజలకు మరింత దగ్గరయ్యారని చెప్పవచ్చు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ. 1.86కోట్ల నిధులను, పార్కుల అభివృద్ధికి రూ. 10లక్షల నిధులను తీసుకురావడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. అలాగే ఇందిరమ్మ కమిటీ మెంబర్ గా ఉంటూ అర్హులనైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యే చేసి వాటి నిర్మాణంలో తన వంతు సహాయాన్ని అందిస్తూ వస్తున్నారు. కాలనీలో విద్యుత్ సమస్యలు రాకుండా విద్యుత్ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ఇబ్బందులు లేకుండా తన వంతు కృషి చేస్తున్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి, రేషన్ కార్డుల మంజూరి వంటి వాటిని సకాలంలో ప్రజలకు అందేలా చేశారు. అంతేకాకుండా వినాయక చవితి ఉత్సవాలు, అయ్యప్ప పూజలు, స్థానిక దేవాలయాల అభివృద్ధిలో తన వంతు సహకారాన్ని అందిస్తూ వస్తున్నారు.

## కేంద్ర నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు

**పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి**



**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం) :** ఆరు గ్యారంటీల అమలు రేవంత్ రెడ్డితో చేతకావడం లేదని,కేంద్ర నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి అన్నారు. బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపి అరవింద్ మాట్లాడుతూ ఆర్వోబీలకు పెండింగ్ లో ఉన్న 13.5 కోట్లు విడుదల చేసినందుకు మంత్రి భట్టికి పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ధన్యవాదాలు తెలిపారు. ఆర్ ఓబి పనులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేయమని చెప్పామని, అర్సపల్లి ఆర్వోబి పనులకు రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ తొందరగా చేయించాలన్నారు.బోధన్ నియోజకవర్గంలో ఆర్వోబీ పెండింగ్ ఉందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వీటిపై దృష్టి పెట్టాలన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ ఆడుతున్న పొలిటికల్ డ్రామా అని, చదువుకునేటోళ్లకు ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వని కాంగ్రెస్, బీసీలకు సర్పంచ్ పదవులకు రిజర్వేషన్లు ఇస్తదా అని పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి 17 శాతమే రిజిస్ట్రేషన్లు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ దొంగనాటకం బయటపడిందన్నారు. ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని,పార్టీ గుర్తుతో పోలింగ్ జరిగితే కాంగ్రెస్ ను ప్రజలు చీత్కరిస్తరని ఎన్నికలు పెట్టడం లేదని విమర్శించారు. ఓట్ల కోసమే మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల ప్రకటన చేస్తున్నారని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి తదితరులున్నారు.

## జిల్లాస్థాయి దివ్యాంగుల ఆటల పోటీలు

**జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా**



**కొత్తగూడెం, నవంబర్27 (నినాదం):** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని శ్రీయుత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో దివ్యాంగుల ఆటల పోటీలు నవంబర్ 29 శనివారం ప్రగతి మైదానం, బూడిద గడ్డ కొత్తగూడెం నందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జూనియర్ కేటగిరి 18 సంవత్సరాల లోపు, సీనియర్ కేటగిరి 18 నుంచి 54 సంవత్సరాల లోపు వారు అర్హులని, కేటగిరి(బాలలు/బాలికలు, పురుషులు /మహిళలు) వారిగా అంధులకు - షార్ట్ పుట్, రన్నింగ్, చెస్, బధిరులకు - షాట్ పుట్, జావెలిన్ త్రో, రన్నింగ్, శారీరక దివ్యాంగులకు - షాట్ పుట్, జావెలిన్ త్రో, క్యారం, ఇంటలెక్చువల్ డిసేబులిటీ - షార్ట్ పుట్, రన్నింగ్ క్రీడలు నిర్వహించబడునని పేర్కొన్నారు. ఈ క్రీడలలో మొదటి స్థానంలో నిలిచిన వారికి దివ్యాంగుల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు ప్రత్యేక స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణనిచ్చి, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,. కావున జిల్లాలోని ఆసక్తి కలిగిన దివ్యాంగ క్రీడా కారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లెనినా తెలియజేశారు.. ఇతర వివరాలకు 6301981960, 8331006010 సంప్రదించాలని తెలిపారు.

## జర్మనీలో పర్యటించాలంటూ మంత్రి శ్రీధర్‌బాబుకు ఆహ్వానం



**హైదరాబాద్,నవంబర్ 27(నినాదం):** జర్మనీలో పర్యటించాలంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఆహ్వానం అందింది. టెక్నాలజీ, ఇండస్ట్రీ, ఇన్నోవేషన్, ఇంటర్నేషనల్ బిజినెస్‌లో 'తెలంగాణ - జర్మనీ' మధ్య ద్వైపాక్షిక సహకారం మరింత బలోపేతమయ్యేలా తమ దేశంలో పర్యటించాలని జర్మన్ బుండెస్?టాగ్ (పార్లమెంట్) సభ్యుడు, ఏఎఫ్‌డీ పార్లమెంటరీ గ్రూప్ ఫారిన్ పాలసీ అధికార ప్రతినిధి, ఇండో-జర్మన్ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ ఛైర్మన్ మార్కస్ ఫ్రోహ్నమైయర్ ఆయనను ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు జనవరిలో జర్మనీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన జర్మనీ ప్రభుత్వ పెద్దలు, కీలక అధికారులు, అక్కడి ప్రముఖ పారిశ్రామికవేత్తలు, ఇండస్ట్రి నిపుణులతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ హై లెవెల్ మీటింగ్స్ లో ఇండస్ట్రియల్ పార్టనర్షిప్స్, తెలంగాణలో ఇన్వెస్ట్ మెంట్ ఆపర్చునిటీస్, జర్మనీలో తెలంగాణ కంపెనీలకు మార్కెట్ యాక్సెస్ కల్పించడం, జర్మనీ - తెలంగాణ మధ్య టెక్నాలజీ ట్రాన్స్ ఫర్, ద్వైపాక్షిక సహకార బలోపేతానికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించనున్నారు.

NINADAM CINEMA

## ట్రోలర్స్‌కు ఇచ్చిపడేసింది



సెలబ్రెటీల లైఫ్ లో సోషల్ మీడియా పెద్ద పాత్ర పోషిస్తుంది. సినిమా సెలబ్రెటీలకు సోషల్ మీడియాలో ఎంత క్రేజ్ ఉంటుందో.. దాని వల్ల నష్టం కూడా అంతే ఉంటుంది. సోషల్ మీడియా ద్వారా చాలా మంది సెలబ్రెటీలు, ముఖ్యంగా హీరోయిన్స్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతే కాదు హీరోయిన్స్ చాలా మంది లేనిపోని వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటారు. దాంతో సోషల్ మీడియాలో నెటిజన్స్ ఓ రేంజ్‌లో ట్రోల్స్ చేస్తూ ఉంటారు. వివాదాస్పద కామెంట్స్ చేసో లేక, వింత డ్రస్సుల వల్లో ఎదో ఒకరకంగా ట్రోల్స్ కు గురవుతూ ఉంటారు. కొంతమంది హీరోయిన్స్ తమ డ్రస్సింగ్ కారణంగా ట్రోల్స్ బారిన పడుతూ ఉంటారు. మరికొంతమంది సర్జరీల విషయంలో ట్రోల్ చేస్తుంటారు తాజాగా ఓ హీరోయిన్ ను సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేశారు. సర్జరీల విషయంలో హీరోయిన్ పై ట్రోల్స్.. దానికి ఆ స్టార్ హీరోయిన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. అందాల భామ శ్రుతీహాసన్ ఆచితూచి సినిమాలు చేస్తుంది. రీసెంట్ డేస్ లో వరుసగా పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ హిట్స్ అందుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. కెరీర్ బిగినింగ్‌లో సక్సెస్ కోసం ఎంతగానో ఎదురుచూసిన శ్రుతిహాసన్ ఆ తర్వాత వరుసగా విజయాలను అందుకుంది. తక్కువ సమయంలోనే ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌కు అందుకుంటూ దూసుకుపోతుంది. తెలుగు తమిళ్ సినిమాల్లో హీరోయిన్‌గా రాణిస్తుంది శ్రుతిహాసన్.శ్రుతిహాసన్ అందం పై ట్రోల్స్ వినిపిస్తూ ఉంటాయి. ఆమె అందం కోసం సర్జరీ చేయించుకుందని.. అందుకే ఆమె ఇంత అందంగా ఉందని పలువురు ఆమె పై ట్రోల్స్ చేస్తున్నారు. తాజాగా ఆ ట్రోల్స్ పై స్పందించింది శ్రుతి.. రైనో ప్లాస్టి అనే సర్జరీ గురించి, అలాగే లిప్ ఫిల్లర్స్ గురించి మాట్లాడింది. ఇది నా శరీరం, నా ఇష్టం అలానే నాకు నచ్చిన నిర్ణయం నేను తీసుకుంటాను అని చెప్పుకొచ్చింది శ్రుతిహాసన్.అలాగే రైనో ప్లాస్టి అనేది ముక్కుకు చేసే సర్జరీ.. అది అందం కోసమే కాదు అంతకు ముందు నా ముక్కుకు గాయం అయ్యింది అనికోసమే సర్జరీ చేయించుకున్నా అని తెలిపింది శ్రుతి.


## వివాదాలు ఎదురవుతాయని ఏ రోజూ ఊహించలేదు

**కుటుంబ వివాదంపై స్పందించిన మంచు లక్ష్మి**



తన కుటుంబంలో ఇలాంటి వివాదాలు ఎదురవుతాయని ఏ రోజూ ఊహించలేదని నటి మంచు లక్ష్మి స్పష్టం చేశారు. సినిమా ప్రచారాల కోసం ఇచ్చే ఇంటర్వ్యూలకు తప్ప, ప్రత్యేకంగా వ్యక్తిగత చర్చల కోసం మాట్లాడటానికి పెద్దగా ఆసక్తి చూపబోనని తెలిపారు. ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె, తల్లి-సోదరి-కుమార్తెగా తన పాత్రల గురించి మాట్లాడుతూ, తల్లిగా మాత్రం తనను తాను 10కి 10 మార్కులు వేసుకుంటానని చెప్పింది. మంచు కుటుంబంలో జరిగిన విభేదాలపై కూడా ఆమె స్పందించారు. 'దేవుడు ప్రత్యక్షమై ఒక వరం కోరుకోమం టే... మా కుటుంబం మళ్లీ మునుపటిలాగే ఒక్కటిగా మారాలని మాత్రమే అడుగుతానని అన్నారు. ప్రతి కుటుంబంలోనూ గొడవలు ఉండటం సహజమే అయినా, ఎంత విభేదాలు వచ్చినా చివరకు అందరూ కలిసే ఉండాలనే భావన మనసులో నిలిచి ఉండాలని ఆమె పేర్కొన్నారు. భారతీయ కుటుంబాల్లో మాత్రం కొన్ని సందర్భాల్లో కలహాలు జీవితాంతం విరిగిపోనివ్వాలని భావించే ధోరణి కనిపిస్తుందని, అది సరికాదని వ్యాఖ్యానించారు. 'చివరికి మనకుం డేది రక్తసంబంధీకులే. కుటుంబాన్ని కలిసి ఉంచేందుకు అవసరమైన పోరాటం చేయాలిబీ దూరం పెంచుకోవడం మాత్రం ఎప్పుడూ సరైంది కాదని తెలిపారు. 'నేను ముంబయిలో ఉన్నాను. ఇక్కడి పరిస్థితులు తెలిసినా బాధపడలేదని కొందరు వార్తల్లో రాశారు. కానీ నేను పొందిన బాధను నాకు మాత్రమే తెలుసనని మంచు లక్ష్మి చెప్పారు. వివాదాలపై తాను మాట్లాడకపోవడంతో, కొందరు తమకు నచ్చినట్లుగా ఊహాగానాలు సృష్టించారని చెప్పారు. అది నా వ్యక్తిగత విషయం. ఇలాంటి సమస్యలు వస్తాయని నేను ఊహించలేదు. వాటిని చూసి షాక్ అయ్యాను. నా కుటుంబం గురించి నేను అనుకున్నది, ఆ పరిస్థితుల్లో నాకు కలిగిన బాధ బయటివాళ్లకు చెప్పాల్సిన అవసరం లేదని భావించానని ఆమె వ్యాఖ్యానించారు.

## 'ఛాంపియన్' భారీ అంచనాలు




హీరో శ్రీకాంత్ కుమారుడు రోషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఛాంపియన్' నుంచి ఫస్ట్ సింగిల్ 'గిరా గిరా' విడుదలైంది. మిక్కీ జే మేయర్ స్వరాలు, రామ్ మిరి యాల గానం, కాసర్ల శ్యామ్ సాహిత్యం ఈ గ్రామీణ సాంగ్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిత్రంలో రోషన్ ఫుట్‌బాల్ ప్లేయర్‌గా కనిపిస్తుండగా, హీరోయిన్ అనస్వర రాజన్ 'తాళ్లపూడి చంద్రకళ'గా పరిచయమవుతోంది. గ్రామీణ నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదల కానుంది. సీనియర్ నటుడు శ్రీకాంత్ తన యుడిగా టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి హీరోగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తు న్నాడు మేక రోషన్ . 'పెళ్లిసందడి'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న అతడు నటనలో మెరుగులు దిద్దుకుంటూ క్రమంగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇప్పుడు ఆయన కెరీర్‌లో కీలక అడుగుగా భావిస్తున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా ' ఛాంపియన్ ' భారీ అంచనాల నడుమ తెరకెక్కుతోంది. ఈ సినిమాలో ఫుట్‌బాల్ ప్లేయర్‌గా రోషన్ నటించడం ఆసక్తిగా మారింది. ప్రదీప్ అద్వైత్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'ఛాంపియన్' చిత్రాన్ని స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనందీ ఆర్ట్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉంది. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ఈ సినిమాను విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే విడు దలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని రేపింది. పీరియాడిక్ వాతా వరణం, గ్రామీణ నేపథ్యం, స్పోర్ట్స్ ఎమోషన్స్ అన్నీ కలిసి ఈ సినిమా యూత్ మరియు ఫ్యామిలీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకునేలా కనిపిస్తోంది. తాజాగా మూవీ టీమ్ ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసింది. 'గిర గిర గిరగింగిరా గిరే' అనే ఈ గ్రామీణ మట్టివాసనతో నిండిన పాట మట్టిలో పెరిగిన మనుషుల నైజం, వారి రోజువారీ జీవితాలను సహజంగా చూపిస్తోంది. ప్రముఖ సంగీత దర్శ కుడు మిక్కీ జే మేయర్ ఈ సాంగ్‌కు స్వరాలు సమకూర్చగా, రామ్ మిరియాల తనదైన భిన్నమైన ఫోక్ స్టైల్‌తో పాటకు ప్రాణం పోశాడు. కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం గ్రామీణ వాతావరణాన్ని అచ్చుగుద్దినట్టు ప్రతిబింబించింది.

## ఎల్లమ్మ సినిమా చేయడం లేదు



సౌత్ ఇండియన్ స్టార్ నటి కీర్తి సురేష్ చాలాకాలం తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆమె చివరిగా నటించిన పెద్ద తెలుగు సినిమా మెగాస్టార్ చిరంజీవితో చేసిన 'భోళా శంకర్'. ఆ తర్వాత 2025లో సుహాస్‌తో చేసిన ఉప్పు కప్పురంబు విడుదలైనప్పటికీ, ఆ చిత్రం వచ్చిన సంగతే చాలా మందికి తెలియకుండా పోయింది. అవకాశాలు తగ్గాయా? లేక ఆమెకే ఆసక్తి తగ్గిందా? అనేది స్పష్టంగా తెలియకపోయినా, కీర్తి సురేష్ కొంతకాలంగా తెలుగు సినిమాల్లో కనిపించలేదు. దాదాపు విరామం తర్వాత కీర్తి సురేష్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. దర్శకుడు చంద్రు రూపొందించిన ఈ లేడీ ఓరియెంటెడ్ మూవీ తెలుగులో కూడా విడుదల కానుంది. డైరెక్ట్ తెలుగు సినిమాతో కాకుండా, డబ్బింగ్ వెర్షన్‌తో తెలుగువారిని ఆకట్టుకోవడానికి కీర్తి సిద్ధమవుతోంది. తాజాగా రివాల్వర్ రీటా ప్రమోషన్ కోసం తెలుగులో ప్రెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఈ సందర్భంలో సినిమా వివరాలతో పాటు రాబోయే ప్రాజెక్టుల గురించి కూడా కీర్తి సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒక రిపోర్టర్ చాలా కాలంగా ప్రచారంలో ఉన్న 'ఎల్లమ్మ' సినిమా గురించి ప్రశ్నించాడు. 'ఎల్లమ్మ సినిమాలో హీరోయిన్‌గా మీరు నటిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయం నిజమేనా? అని అడిగాడు. దీనికి కీర్తి స్పష్టంగా స్పందిస్తూ లేదు... నేను 'ఎల్లమ్మ' సినిమా చేయడం లేదని స్పష్టం చేసింది. 'ఎల్లమ్మ' చిత్రానికి కేవలం హీరోయిన్ ఎంపికలోనే కాదు, హీరో విషయంలో కూడా ఇప్పటివరకు స్పష్టత రాలేదు. నాని, శర్వానంద్, నితిన్, బెల్లంకొండ శ్రీనివాస్ వంటి పలువురు నటుల పేర్లు వినిపించగా, తాజాగా సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ పేరు కూడా చర్చలోకి వచ్చింది. అయినప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌లో నిజంగా ఎవరు హీరోగా నటిస్తారు, ఎవరు హీరోయిన్‌గా ఉంటారు అన్నది ఇంకా తెలియరాలేదు. హీరోయిన్‌గా కీర్తి సురేష్ లేదన్న సంగతి మాత్రం స్పష్టమైంది. ఇక ఈ సినిమా ఎప్పుడు మొదలవుతుంది? నటీనటుల అధికారిక జాబితా ఎప్పుడెప్పుడు బయటకు వస్తుంది? అనేదానిపై మేకర్స్ నుంచి ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.


## విజయ్ దేవరకొండ సినిమాపై ఆసక్తి పెరుగుతోంది



విజయ్ దేవరకొండ సినిమాలో సౌత్ ఆఫ్రికన్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది.

విజయ్ దేవరకొండ, రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో వస్తున్న 'వీడీ 14' సినిమాపై ఆసక్తి పెరుగుతోంది. బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో, 19వ శతాబ్దపు యదార్ధ సంఘటనల ఆధారంగా ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాని తెరకెక్కిస్తున్నారు. ఇందులో రష్మిక మందన హీరోయిన్ గా నటిస్తున్నట్లు సమాచారం. హాలీవుడ్ స్టార్ ఆర్నాల్డ్ వోస్లూ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ విషయాన్ని ధృవీకరించే ఓ ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి 'వీడీ 14' అనే వర్కింగ్ టైటిల్ తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో తీస్తున్నారు. ఇందులో స్టార్ కాస్టింగ్, టెక్నిషియన్స్ భాగం అవుతున్నారు. రెండున్నరేళ్లపాటు ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ మీద వర్క్ చేసిన రాహుల్.. సైలెంట్ గా షూటింగ్ కానిచ్చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఓ కీలక సమాచారం బయటకు వచ్చింది. 'వీడీ 14' అనేది బ్రిటీష్ ఇండియా నేపథ్యంలో రూపొందే పీరియాడిక్ యాక్షన్ డ్రామా అని తెలుస్తోంది. 19వ శతాబ్దంలో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో విజయ్ దేవరకొండ క్యారెక్టరైజేషన్, ఆయన గెటప్ చాలా కొత్తగా ఉంటాయని టాక్. ఇక ఈ సినిమాలో 'మమ్మీ' విలన్ ఆర్నాల్డ్ వోస్లూ నటిస్తున్నట్లు చాలా రోజులుగా వార్తలు వస్తున్నాయి. కనే మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు. అయితే ఇప్పుడు ఈ విషయాన్ని ధృవీకరించే ఓ ఫోటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆయన ఇప్పటికే 'వీడీ 14' షూటింగ్ లో జాయిన్ అయినట్లు తెలుస్తోంది. సెట్స్ లో తమిళ యాక్టర్ వినోద్ సాగర్, ఆర్నాల్డ్ కలిసి దిగిన ఓ ఫోటో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. దీంతో హాలీవుడ్ స్టార్ ఈ సినిమాలో నటిస్తున్నారనే విషయం కన్ఫార్మ్ అయింది. ఆయన ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారో అనే ఆసక్తి ప్రేక్షకుల్లో పెరిగిపోయింది.

## ఎట్టకేలకు హిట్ కొట్టిన రామ్ పోతినేని



రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆంధ్రకింగ్ తాలూకా.. ఈ సినిమా భారీ అంచనాల మధ్య నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న డైరెక్టర్ పి. మహేశ్ బాబు ఈ సినిమాను తెరకెక్కించాడు. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటించాడు. అలాగే రావు రమేష్, మురళీ శర్మ, రాజీవ్ కనకాలు, తులసి, సింధు తులానీ, రాహుల్ రామకృష్ణ, సత్య, వీటీవీ గణేష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. ఇక ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు రావడంతో ప్రీమియర్స్ చూసిన ప్రేక్షకులు సినిమా పై తమ అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఇక సినిమా బాగుందని.. చాలా కాలం తర్వాత రామ్ మంచి కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అంటున్నారు. రామ్ నటన సినిమాకే హైలైట్ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ఎట్టకేలకు రామ్ హిట్ కొట్టాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు కొందరు ప్రేక్షకులు. మొత్తానికి ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్ లోకి వచ్చాడు రామ్ పోతినేని.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787